సంపుటము IV
నెం. 3

22 మార్చి, 1990
గురువారము
(శక సం. 1912,
చైత్రం).

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయ సూచిక

| | | పేజి. నెం. |
|---|---|---|
| 1. | ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు. | .. 193 |
| 2. | నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – సమాధానములు. | .. 224 |
| 3. | సభా కార్యక్రమము. | .. 235 |
| 4. | పంచాయతీరాజ్ శాఖామంత్రి చేసిన ప్రకటన – జిల్లా ప్రణాళిక మరియు అభివృద్ధి సమీక్ష మండలుల అధ్యక్షులుగా మంత్రుల నిర్దేశము గురించి. | .. 244 |
| 5. | రూల్ 304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయము : గుంటూర్ జిల్లా, దుర్గి మండలం, ఆత్మకూరు గ్రామస్థులపై దాడి గురించి. | .. 245 |
| 6. | సభాకార్యక్రమము. | .. 262 |
| 7. | రూలింగు : రూల్ 279 ప్రకారం సభలో ప్రసంగించు విధముపై. | .. 266 |
| 8. | సభా సమక్షములో వుంచిన పత్రములు. | .. 272 |
| 9. | వివరణ నిమిత్తం కోరిన అంశం ఆర్థిక శాఖామాత్యులు చేసిన వ్యాఖ్యల గురించి. | .. 273 |

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

74

1991.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ పి. రామచంద్రారెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ ఎ. ధర్మారావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ కె. ప్రభాకరరావు |
| | : | శ్రీమతి ఎస్. ఉమాదేవి వెంకట్రామిరెడ్డి |
| | : | శ్రీ డి. శ్రీపాదరావు |
| | : | శ్రీ కె. కళా వెంకటరావు |
| | : | శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | : | శ్రీ జి. యాదగిరిరెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి |
| | : | శ్రీ పి.వి.కె.ఎల్.ఎన్.వి. రాఘవ శర్మ |
| | : | శ్రీ వి.వి. భాస్కరరావు |
| | : | శ్రీ ఎస్. సూర్యనారాయణ మూర్తి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి ఎస్.జి. సుమిత్రాబాయి |
| | : | శ్రీ ఎ. పద్మనాభన్ |
| | : | శ్రీ జి. సూర్యనారాయణ రెడ్డి |
| | : | శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి |
| | : | శ్రీ టి.వి. రామారావు |
| | : | శ్రీ జి. రంగారెడ్డి |
| | : | శ్రీ కె. శౌరిరెడ్డి |
| | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | | శ్రీ ఎం.హెచ్. కేశవరావు |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(రెండవ సమావేశము ఏడవ రోజు)

---

గురువారము, మార్చి 22, 1990

---

(సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

### <u>ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు</u>

### లాకప్ మరణాలు

74-

*163- సర్వశ్రీ సిహెచ్. జయరాంబాబు (గుంటూరు-II), కె. లక్ష్మీనారాయణ (పెదకూరపాడు), జి. ఆంజనేయులు (మంగళగిరి) - ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా.

(అ) 1983 నుండి 1989 మధ్యకాలంలో సంభవించిన లాకప్ మరణాలెన్ని,

(ఆ) అందుకు బాధ్యులైన వ్యక్తులపై ప్రభుత్వం తీసుకున్న చర్యలేమి?

ముఖ్యమంత్రిగారి తరఫున, రెవిన్యూశాఖ మంత్రి (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి) -

(అ) 1983 నుండి 1989 వరకు పోలీసు లాకప్ లేదా కస్టడీలో 93 మరణాలు సంభవించాయి.

(ఆ) ఈ 93 కేసులలో 29 కేసులకు సంబంధించి న్యాయ విచారణను, 60 కేసులకు సంబంధించి మెజిస్ట్రీరియల్ విచారణను, 4 కేసులకు సంబంధించి సి.ఐ.డి. ల ద్వారా విచారణను జరపాలని ఉత్తర్వు చేయడమయింది. 20 న్యాయ విచారణ నివేదికలను సభా సమక్షంలో ఉంచడమయింది. 50 మెజిస్ట్రీరియల్ విచారణ నివేదికలను, ఒక సి.ఐ.డి. నివేదికను ప్రభుత్వం పరిశీలించింది. విచారణ నివేదికలో కనుగొన్న అంశాలననుసరించి 53 మంది పోలీసు అధికారులు/వ్యక్తులను, ఇద్దరు వైద్య అధికారులను, ఒక ఎం.ఆర్.ఓ.ను ప్రాసిక్యూటు చేయాలని ఉత్తర్వు చేయడమయినది. 35 మంది పోలీసు అధికారులు/వ్యక్తులను, ముగ్గురు వైద్య అధికారులను, ఒక ఎం.ఆర్.ఓ. లపై శాఖాపరమైన చర్యలను తీసుకోవలసిందిగా ఉత్తర్వు చేయడమైనది.

---

*An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ సిహెచ్. జయరాంబాబు:– అధ్యక్షా, గత తెలుగు దేశము ప్రభుత్వములో పోలీసు స్టేషన్సు మరణ గృహాలు అయినవి. పోలీసు స్టేషనులోకి వెళ్ళిన వారు వెనక్కు రావడం గగనం అయిపోయింది. ఏడు సంవత్సరాలలో దాదాపు వంద మంది మృత్యువాత పడ్డారు. నివేదికలు పెట్టారు. శాసనసభలో – డిపార్టుమెంటల్ చర్య తీసుకోవాలని రికమండేషన్సు ఉన్నవి. ఆ రికమండేషన్సు ప్రకారము పోలీసు అధికారుల మీద చర్య తీసుకున్నారా? లేకపోతే సస్పెన్షన్స్ రివోక్ చేసి మంచి పోస్టింగ్స్ యిచ్చారా? ఎంత మంది పోలీసు ఆఫీసర్లు బాధ్యులు? వీలైతే వారి పేర్లు సభ ముందు వుంచడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, పేర్లు వుంచాలంటే చాలా పెద్ద లిస్టు అవుతుంది. ఫిగర్సు చెబుతాను. 53 మంది పోలీసు అధికారులలో – 32 మంది కానిస్టేబుళ్ళు, ఆరుగురు హెడ్ కానిస్టేబుళ్ళు, ముగ్గురు అసిస్టెంటు సబిన్స్పెక్టర్సు, తొమ్మిదిమంది సబిన్స్పెక్టర్సు, ముగ్గురు సర్కిల్ ఇన్స్పెక్టర్సు. ఇంతమంది మీద ప్రాసిక్యూషన్ లాంచ్‌వేయడం జరిగింది. ఇకపోతే యిద్దరు మెడికల్ ఆఫీసర్సు, ఒక యం.ఆర్.ఓ. విషయములో కూడా అదే పద్ధతిలో ప్రాసిక్యూషన్ లాంచ్ చేయాలని వుత్తర్వులు యివ్వడం జరిగింది. పోతే గౌరవసభ్యులు అడిగిన విషయానికి సంబంధించి – పోలీసు ఆఫీసర్సును సస్పెండు చేసిన తరువాత ప్రాసిక్యూషన్ లాంగ్ చేయడానికి ముందు కొందరు అధికారులు అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌కు, కోర్టులకు వెళ్ళి రీయిన్‌స్టేట్‌మెంట్ కొరకు వుత్తర్వులు తెచ్చుకున్నారు. ఆ వుత్తర్వులను గౌరవించి అమలు పరుస్తూ, రీయిన్‌స్టేటుమెంటు చేసినా కూడా, తరువాత ఛార్జిషీటు వేసిన పిదప ఆ వుత్తర్వుల ప్రకారము సస్పెండు చేయడం జరిగింది. ఆ సస్పెన్షన్ వుత్తర్వులు యిప్పటికీ కొనసాగుతున్నాయి. వారు వుద్యోగములో లేరు. సస్పెన్షన్‌లో వున్నారని గౌరవ సభ్యుల దృష్టికి తెస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):– అధ్యక్షా, 20 న్యాయ విచారణ నివేదికలను సభా సమక్షములో పెట్టారని చెప్పారు. అవి సభా సమక్షములో లేవు. మిగతా వారికి సంబంధించి, వారిపై చర్య తీసుకునేందుకు వెంటనే నివేదికలను అందించడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అవి అన్నీ ఇదివరకే పెట్టడం జరిగింది. గౌరవ సభ్యులు స్పెసిఫిక్‌గా ఏదైనా వుంటే అడిగితే చెప్పడానికి సిద్ధంగా వున్నాము. ఆ విషయములో గౌరవ సభ్యులు అనుమానం పెట్టుకోవలసిన అవసరం లేదు.

శ్రీ కె. లక్ష్మీనారాయణ:– అధ్యక్షా, 1987లో విజయవాడ ఫైవ్ టౌన్ పోలీసు స్టేషనులో మురళీధరన్ అనే అతను చనిపోయాడు. ఆ టైములో శాసనసభలో గొడవ జరగడం, ఎంక్వయిరీ కమీషనును వేయడం జరిగింది. ఆ సమయములో అక్కడ ప్రసాదు అనే సబిన్స్పెక్టరు వున్నాడు. అసెంబ్లీలో గొడవ జరిగి, కమీషను వేసిన తరువాత చర్య తీసుకోవాలని చెప్పినా కూడ, మళ్ళీ పోస్టింగు యివ్వడం జరిగింది. అది వాస్తవమా? ఇకపోతే 1985–86, ఆ ఒక్క సంవత్సరములో 26 లాకప్ డెత్స్ జరిగినవి. జస్టిస్ రామాంజనేయులు గారు రిపోర్టు ఇచ్చారు. దానిలో, లాకప్ డెత్‌కు గురి అయిన వారికి సుప్రీం కోర్టు

చెప్పిన ప్రకారము లక్షన్నర రూపాయలు యివ్వాలని చెప్పారు· దాని ప్రకారము, ఎంత మందికి లక్షన్నర రూపాయల చొప్పున ప్రభుత్వం యిచ్చిందో తెలియ జేయవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- మురళీధరన్ కేసులో - This death is said to have occured on 17-9-86, This was also a case where judicial enquiry was ordered. And it was found that Police were responsible for the death. One S.I., one A.S.I., two Headconstables, and one constable were placed under suspension, pending prosecution. Charge sheet was filed on 7-10-89, and the case is pending trial.

The Circle Inspector of Police concerned is directed to be proceeded against departmentally for having shielded the culprits. Departmental action is also in progress. Government have not spared anybody.

In this case also necessary action has been taken and the case is in progress. This is the information for the hon'ble members. అని గౌరవ సభ్యులకు సవినయముగా మనవి చేస్తున్నాను· ఒకటిన్నర లక్షల రూపాయలు అనేది ఎవరికీ యివ్వడం జరుగలేదు·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాదు):- అధ్యక్షా, 1983 నుండి 89 వరకు ప్రభుత్వ దృష్టికి వచ్చిన లాకప్ డెత్స్ గురించి చెప్పినవే గాకుండా యింకా ఎన్నో జరిగినవి· సంజీవరెడ్డినగర్ పోలీసు స్టేషనులో లాకప్ డెత్ జరిగింది - నర్సింహా అనే వడ్డెర నోదరుడు 10·7·1986 నాడు అక్కడ చనిపోయాడు· దాని విషయములో జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయడం జరిగింది· జ్యుడీషియల్ ఎంక్వయిరీలో అప్పుడున్న మెడికల్ ఆఫీసరు తప్పు చేసారని చెప్పినా కూడా కేసు పెట్టలేదు· ఎందుకు పెట్టలేదు? సంబంధం వున్న సర్కిల్ ఇన్‌స్పెక్టరు ఎవరు? సబిన్‌స్పెక్టరు ఎవరు? వారు యిప్పుడు డ్యూటీ చేస్తున్నారని తెలిసి దాని మీద ఏమి చర్య తీసుకున్నారు? ఆ సర్కిల్ యిన్‌స్పెక్టరు, సబిన్‌స్పెక్టరు ఎవరు? వారి మీద ఛార్జిషీటు వేశారా? వేయకపోతే ఎప్పుడు వేస్తారు?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- అధ్యక్షా, 1983 నుండి 1989 వరకు ఎన్ని జరిగా యనే విషయానికి నేను మొదటే జవాబు చెప్పాను· ఒకవేళ గౌరవ సభ్యులు ఇయర్‌వైజ బ్రేకప్ ఫిగర్సు అడిగినా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను· సంజీవరెడ్డినగర్‌లో శ్రీ నరసింహ మరణానికి దారితీసిన పరిస్థితులను గురించి జస్టిస్ ఎ·డి·వి· రెడ్డి గారిచే జరిపించబడిన కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీలో - The Commission found that Narasimlu, who was kept in lockup was harassed and beaten up in order to extract confession. జయరాజ్‌కు సంబంధించినటువంటి వస్తువులను దొంగిలించడంలో చేసారని, పోలీసు స్టేషనులో పెట్టి కొట్టారని, ఆ దెబ్బల వల్ల జ్వరం వచ్చి

...న్ని ముఖ్య... ఫొటోలు ఇచ్చారు. ఈ కేసులో Prosecution has been ordered against C.I. Ratnagiri, one S.I., two H.Cs., and one P.C.

Departmental action has also been ordered against two P.Cs. for certain lapses and charge sheet has been laid against two head constables and S.I. on 7-4-89. The case is pending. Departmental enquiry is also in progress. The C.I. is still under suspension and he has not been re-instated అని ...సభ్యులకు నేను మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి - అధ్యక్షా, మెడికల్ ఆఫీసరు తప్పుడు రిపోర్టు ఇచ్చారు. ఆయన మీద ఏమి యాక్షను తీసుకున్నారు?

(జవాబు లేదు)

Sri P. Ashok Gajapathi Raju (Vijayanagaram):- Unfortunately, this barbarous act (of lockup deaths) still continues.

My question to the Minister will be, 'what is the action the Government is taking to put an end to this barbarous practice?'

Sri D.K. Samarasimha Reddy:- I do agree with the Hon'ble Member that the lockup deaths are nothing but barbarous act. There are no two opinions about it.

As regards action, the Police has been warned against resorting to third degree method or harassment in order to extract any information from the accused persons. Some more instructions have been given to see that such things do not recur.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి - పోస్టుమార్టం చేసిన డాక్టరు తప్పుడు రిపోర్టు ఇచ్చారు. పోలీసు దెబ్బలతో చావలేదని రిపోర్టు ఇచ్చారు. అది మంత్రిగారికికూడా తెలుసు. ఆ మెడికల్ ఆఫీసరు ఎవరు? ఆయన మీద ఏమి చర్య తీసుకొంటున్నారు?

Sri D.K. Samarasimha Reddy:- According to information that is before me, nothing has been said against the Doctor in the Commission's findings. If the hon'ble member is prepared to bring any information before me, I assure that appropriate action will be taken, if found necessary.

శ్రీ డి· రాజగోపాల్ (ఆచంట):- అధ్యక్షా, 1983 నుంచి 1989 వరకు ఈ లాకప్ డెత్‌లన్నీ పోలీసువారు ఫిజికల్‌గా కొట్టడంవల్ల జరిగాయని అందరికీ తెలుసు· అటువంటి లాకప్ డెత్‌లు జరుగకుండా ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకొంటుందా? ఈ లాకప్ డెత్‌లు జరిగిన కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా?

Sri D.K. Samarasimha Reddy:- In all appropriate cases. ex-gratia has already been ordered. There are certain norms and guidelines and accordingly the Government have taken action in this regard.

So far as preventive measures, I have already stated what we have done.

Sri P. Janardhan Reddy:- Sir, full reply....

Mr. Speaker:- I cannot allow so many members putting the question. This Question has already taken 15 minutes.

శ్రీ టి· జీవన్‌రెడ్డి (జగిత్యాల):- అధ్యక్షా, హుస్నాబాద్‌లో 1990 మార్చిలో లాకప్ డెత్ జరిగింది· మేము 304 క్రింద నోటీసు ఇచ్చాము· కాని అది ఇంతవరకు ఎడ్మిట్ కాలేదు· ప్రభుత్వం మారిన సంగతి పోలీసువారికి తెలిసినట్లు లేదు· ఇప్పుడు కూడా లాకప్ డెత్స్ జరుగుతున్నాయి· ఈ లాకప్ డెత్ గురించి ఇప్పుడైనా మంత్రిగారు ఏమైనా చెబుతారా?

Mr. Speaker:- If the Minister wants he may answer.

Sri T. Jeevan Reddy:- Yes, Sir, let the Minister give a reply, it pertains to subject matter. The Speaker must protect us, otherwise we are helpless.

Mr. Speaker:- The helpless Speaker wants your protection. Please co-operate.

Sri D.K. Samarasimha Reddy:- Sir, with your permission, I submit a report of lockup death of one Chandrayya of Husnabad was reported on 9-3-90. Magesterial enquiry was ordered, which is in progress. Necessary action will be taken after the findings are received

## ఎం.సి.హెచ్. స్టోర్స్ విభాగంలో నిధుల దుర్వినియోగం

75—

*652– సర్వశ్రీ సి విఠల్‌రెడ్డి, పి. నాగేశ్వరరావు (ఖమ్మం), మహమ్మద్ రజబ్ అలీ (సుజాతనగర్), ఎస్ వేణుగోపాలాచారి (నిర్మల్), డి చినమల్లయ్య (ఇందుర్తి), వి నారాయణరావు (మునుగోలు), బి జనార్ధన్ (చెన్నూరు), సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి).– పంచాయతీరాజ్య శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) హైదరాబాదు నగర పాలక సంస్థలోని స్టోర్స్ విభాగంలో సుమారు 1 5 టి రూపాయల విలువగల సిమెంటు, ఇతర సామగ్రి 1982 నుండి 1989 వరకు గల మధ్య కాలంలో దుర్వినియోగము చేయబడినట్లు విచారణలో కనుగొనబడిన విషయం వాస్తవమేనా,

(ఆ) అయినచో, అందుకు బాధ్యులైన అధికారులపై తీసుకున్న చర్య యేమి?

మునిసిపలు పరిపాలనా శాఖ మంత్రి (శ్రీ ఆర్. చెంగారెడ్డి):–

(అ), (ఆ) లేదండీ అయితే, హైదరాబాదు నగర పాలక సంస్థ స్టోర్సును వివరంగా తనిఖీ చేయగా 1986–89 సంవత్సరాల మధ్యకాలంలో దాదాపుగా రెండు కోట్లు విలువచేసే సిమెంటు, బి టి సామగ్రిని కాంట్రాక్టర్లకు అదనంగా జారీ చేసినట్లు వెల్లడయింది. ఆ సామాగ్రిని కాంట్రాక్టర్లు ఉపయోగించలేదని, హైదరాబాదు నగర పాలక సంస్థకు తిరిగి వాపసు చేయలేదని హైదరాబాదు నగర పాలక సంస్థ కమీషనరు తెలియజేశారు. అందువల్ల ఈ విషయంలో విచారణకు ఉత్తరువు చేయవలసిందిగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయాన్ని కూలంకషంగా విచారణ జరపటానికి ప్రజారోగ్య శాఖ చీఫ్ ఇంజనీరును విచారణాధికారిగా ప్రభుత్వం నియమించింది విచారణాధికారి నివేదిక అందవలసి వుంది ఈ విషయానికి సంబంధించిన నివేదిక అందిన మీదట బాధ్యులైన అధికార్లపై తగిన చర్య తీసుకోవటం జరుగుతుంది.

శ్రీ సి విఠల్‌రెడ్డి – అధ్యక్షా, ఇది పెద్ద కుంభకోణం 13,83,443 రూపాయలు విలువ చేసే సిమెంటు బస్తాలు, 82,45,245 రూపాయలు విలువచేసే బి టి డ్రమ్ములు, 18,30,399 రూపాయలు విలువ చేసే ఇతర సామగ్రి – ఈ విధంగా 2 కోట్లు, 3 కోట్లు విలువ చేసే సామగ్రి పోయింది. 2, 3 సంవత్సరాల నుంచి విచారణ జరుగుతున్నది. ప్రభుత్వానికి ఇంకా నివేదిక రాలేదు. ఇంత డబ్బు దుర్వినియోగం జరుగుతూ ఉంటే ప్రభుత్వం ఎట్లాగ కూర్చున్నది, ఎట్లాగ మౌనంగా ఉంది? ఎవరిమీద చర్యలు తీసుకున్నారు? ఇప్పటికైనా వెంటనే సభా కమిటీని వేసి విచారణ చేయించి ఆ మొత్తం డబ్బు రికవరీ చేసే చర్యలు తీసకొనడానికి ప్రభుత్వం అంగీకరిస్తుందా? ఈ విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– గౌరవసభ్యులు చెప్పిన మోతాదు కాకుండా సిమెంటు 15,460 టన్నులు ఇష్యూ చేయబడితే 8,843 టన్నులు రికవరీ చేయబడింది, ఇంకా

6,617 టన్నులు రికవరీ చేయవలసి ఉంది. అదేవిధంగా వారు 5,972 టన్నులు ఇష్యూ చేయబడితే 3,586 టన్నులు రికవరీ చేయబడింది, ఇంకా 2,386 టన్నులు రికవరీ చేయవలసి ఉంది. మొత్తం మీద 2 కోట్ల 55 లక్షల రూపాయలు 1982–83 నుంచి 1986–89 వరకు – ఇది పెండింగు సెటిల్‌మెంటు అంటే లెక్కలు తేల్చకుండా ఉన్న విషయం వాస్తవం దీనిమీద ఒక ఎంక్వయిరీ ఆఫీసరును వేయడం జరిగింది. వారు 20–2–1990వ తేదీ లోపల రిపోర్టు ఇస్తామని చెప్పారు. రిపోర్టు వచ్చిన తరువాత వారి మీద తగిన చర్య తీసుకోబడుతుంది.

శ్రీ జి. బాల్‌రెడ్డి (కార్వాన్):– కార్పొరేషన్ స్టోర్సులో జరిగిన కుంభకోణం ఐ.పి. ఎల్వియా ఖాయా, పీయా, పెట్టియా అని పత్రికలు అంటున్నారు. ఈ స్టోర్సులో జరుగుతున్న అక్రమాలను అరికట్టలేని పరిస్థితికి ఈ ప్రభుత్వం దిగజారిపోయింది. కోట్ల రూపాయల నష్టం జరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఒక ఉదాహరణ దీనికి – ఒక కంట్రాక్టరుకు ఇచ్చిన సిమెంటు సంచులు రెండు వందలు ఉంటే రెండు వేలని దిద్దడం జరిగింది. 1800 సిమెంటు సంచులు అతను తీసుకోవడం జరిగింది. 50 డ్రమ్ములు ఉంటే 500 డ్రమ్ములు అని కరక్టు చేయడం జరిగింది – 450 డ్రమ్ములు అతను తీసుకున్నాడు. అటువంటి కంట్రాక్టరును బ్లాక్‌లిస్టు చేయలేదు, అధికారులను సస్పెండ్ చేయలేదు. స్టోర్సుకు ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును పెట్టారు – అతనే క్వాలిటీ కంట్రోలు, విజిలెన్సు ఆఫీసరు కూడాను. స్టోర్సులో అవకతవకలు జరుగుతుంటే ఇతన్నే ఎందుకు అక్కడ పెట్టడం జరిగింది? అధికారుల పైన చర్య తీసుకోవాలి లేదా సభా సంఘం వేయాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– ఇప్పటివరకు తెలిసింది రెండు కోట్ల యాభయ్ అయిదు లక్షల రూపాయలు. ఇది కుంభకోణం కాదు, లెక్కల తనిఖీలో తేలవలసింది అని చెప్పాను – pending settlement of accounts.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– వారె జనరల్ బాడీలో ఒప్పుకున్నారు – కుంభకోణమని, మీరెవరు కాదనడానికి? సభా సంఘం వేయండి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– మునిసిపల్ కార్పొరేషన్ వారు ఒక సపరేట్ సెల్ కూడా వేసి ఒక సూపరింటెండెంట్, ఇద్దరు ఏ.ఇ.లు, ఒక సీనియర్ అసిస్టెంట్, ఇద్దరు ఆడిటర్స్‌ను కూడా వేసి ఎక్కడెక్కడ ఏమి జరుగుతున్నది, సిమెంటు సంచులు పోవడం విషయం, గోడౌనులో ఏవిధంగా జరిగింది లెక్కలు తనిఖీ చేయడానికి ఒక సెల్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి (నల్గొండ):– మంత్రి ఇది కుంభకోణం కాదు అన్నారు– నాకు చాలా బాధ కలిగింది. కుంభకోణానికి పరిధి ఏమిటి? రెండు కోట్ల యాభయ్ అయిదు లక్షల రూపాయలు దుర్వినియోగం జరిగింది. అక్కడ ఉన్న ఇ.ఇ., స్టోర్సు క్లర్కు కంట్రాక్టరు, ఇంకా కొంతమంది దాంట్లో ఇన్‌వాల్వ్ అయివున్నారు. మునిసిపల్ కార్పొరేషన్ సమావేశంలో ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది. ఒక పత్రిక హైదరాబాదులో

రోడ్లు దుస్థితిలో ఉంటే – కొందరు సిమెంటును కుంభకోణం చెయ్యడాన్ని మంత్రిగారు కుంభకోణమని వప్పుకోకపోవడానికి నేను బాధపడుతున్నాను. ఆఫీసరు ఎంక్వయిరీలో ఏమీ బయటికి రాదు. కాబట్టి హౌస్ కమిటీ లేకపోతే న్యాయ విచారణ వేస్తే బాగుంటుంది..... అధ్యక్షా, మంత్రి దివాకర్‌రెడ్డిగారు నవ్వుతున్నారు – ఇంత కుంభకోణం జరిగిందని బాధ పడుతున్నప్పుడు మంత్రి నవ్వడం బాగాలేదు, వారు కుంభకోణాన్ని సమర్థిస్తుండవచ్చు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– మేము కుంభకోణాన్ని సమర్థించము – కానీ వారు చేసిన పాపాన్ని మా నెత్తి మీద రుద్దితే ఎలా?

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- Don't take notice of all those things. I request the Hon'ble Ministers to draw the attention here. I want the Minister for Co-operation, not to interfere while another Minister is replying.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:– నేను ఇంటర్‌ఫియర్ కాలేదు – వారు నా పేరు ప్రస్తావన చేస్తే చెప్పాను.

Mr. Speaker:- I am asking you to hear me. Please oblige the Chair. Don't interrupt when another Minister's business is going on. If you want to say something, you say it outside please.

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:– నేను న్యాయ విచారణ లేక హౌస్ కమిటీ వేయమని అడిగాను – అది వేయాలి. ఇప్పుడు దివాకర్‌రెడ్డిగారు అన్న విషయాన్ని ఎక్స్‌పంజ్ చేయాలని కోరుతున్నాను.

Mr. Speaker:- I will not expunge anything. Let people know. The question hour is very precious. We have not even covered the second question yet. Please let the Minister reply.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– దుర్వినియోగం గాని కుంభకోణం గాని, ఇప్పుడే చెప్పలేము. ఎందుకంటే ఎంక్వయిరీ ఆఫీసర్‌ను వేశాము – అందులో ధృవీకరణ జరిగితే గానీ ఏమీ చెప్ప లేము.

శ్రీ ఎన్.టి. రామారావు (హిందూపూర్):– నేను నా బాధ వ్యక్తం చేస్తున్నాను. మీ పాపం మా నెత్తిన వేసుకున్నామని అంటున్నారు – ఆ పాపం ఏదో బయట పెట్టడానికి ఆలోచన ఎందుకు? కాబట్టి వెంటనే హౌస్ కమిటీ వేయించండి.

శ్రీ ఆర్· చెంగారెడ్డి:- నాకు ఏమీ అభ్యంతరం లేదు· ఏ ఎంక్వయిరీ అయినా సిద్ధంగా ఉంటాం· హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ వారు సి·బి·ఐ· ఎంక్వయిరీ కూడా వేయిస్తున్నారు· అది కూడా సభ దృష్టికి తెస్తున్నాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:- ఇది సిమెంటు కుంభకోణమో, దుర్వినియోగమో చెప్పలేము అంటున్నారు· ఈ సిమెంటు అంటే కాంగ్రెసు వారికి చాలా గౌరవము, చాలా ప్రేమ· రికవర్ కూడా చేస్తున్నారు కాబట్టి ఎంక్వయిరీ రిపోర్టు అవసరం లేదు· బాధ్యు లైన వారిని సస్పెండ్ చేస్తున్నారా? సస్పెండు చేయకపోతే ఈ కాంప్రమైజింగ్ పద్ధతి ఏమిటి? అధికారం మీ చేతిలో ఉంది - మీరు జవాబు యివ్వాలి - మీరు చర్యలు తీసు కోవాలి - మీరు ఎలాంటి ఆలస్యం చేసినా ఆ కుంభకోణంతో మీకు సంబంధం ఉందని అనుకోవాల్సి వస్తుంది· సభాముఖంగా సంబంధిత అధికారులను సస్పెండ్ చేస్తామని, క్రిమి నల్ కేసులు ఇనిషియేట్ చేస్తామని చెప్పండి· లేకపోతే మీకు సంబంధం ఉందని చెప్ప వలసిన దుస్థితి ఉంది·

శ్రీ ఆర్· చెంగారెడ్డి:- ఎవరు తప్పు చేసినా, దుర్వినియోగం అయినా, కుంభ కోణం ఉన్నా ఎంక్వయిరీ చేసి దాని మీద చర్య తీసుకోవడం జరుగుతుంది· ఎవరినీ వదిలి పెట్టడం జరగదు· సి·బి·ఐ· ఎంక్వయిరీ మునిసిపల్ కమీషనర్ వేశారు· ఆ ఎంక్వయిరీ రిపోర్టు రానివ్వండి···

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:- దొంగతనం జరిగితే ఎంక్వయిరీ వేస్తారా?···

మిస్టర్ స్పీకర్:- మీరు ప్రశ్న అడిగారు - వారు జవాబు చెపుతున్నారు - Let him complete. Please, let the Minister complete and he is on his legs. You have asked the Question. The Minister has replied.

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:- వారు సరిగ్గా జవాబు ఇవ్వకపోతే మీరు ఇప్పించాలి ఆ బాధ్యత మీకు ఉంది - మీరు డైరక్షను ఇవ్వండి· దొంగతనం అయితే ఎంక్వయిరీ ఉండదు, విచారణ కమీషన్ ఉండదు· లా ప్రకారం ప్రొసీడ్ కావాలి - Law has to take its own course as to what action deserves to be taken against them.

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారూ, సస్పెండ్ చేస్తారా అని అడుగుతున్నారు·

శ్రీ ఆర్· చెంగారెడ్డి:- ఇంతవరకు ఏమీ తేలలేదు· ఎంక్వయిరీ ఆఫీసర్‌ను వేశాము సి·ఇ· పబ్లిక్ హెల్త్‌ను ఎంక్వయిరీ ఆఫీసర్‌గా వేశాము· వారు ఏప్రిల్ వరకు గడువు అడి గారు - ఎందుకంటే రికార్డులు కావాలని చెప్పి· కార్పొరేషన్ కమీషనర్ సి·బి·ఐ· ఎంక్వ యిరీ వేశారు· ఆ రిపోర్టులు వచ్చినప్పుడు వారిని సస్పెన్షనే కాదు డిస్మిసల్ కూడా చేస్తాము· We will not spare anybody. Why should we spare Sir?

శ్రీ పి· నాగేశ్వరరావు:- అధ్యక్షా, స్టోర్స్‌లో ఉండవలసిన వస్తువులు అక్కడ లేవు· రెండున్నర కోట్ల రూపాయలు విలువ అయినవి లేవు అని మంత్రిగారే ఒప్పుకుంటున్నారు·

అవి ఉండవలసిన చోట లేవు అంటే అవి యేమి అయినట్లు? అది దుర్వినియోగం కాదా? కుంభకోణం కాదా? దుర్వినియోగం జరిగిన తర్వాత వెంటనే చర్య తీసుకోవాలి కదా? ఇంత వరకు తీసుకోలేదంటే ప్రభుత్వం మీద యిన్ ఎఫెక్టివ్ కనపడుతోంది. దయచేసి యిప్పుడయినా వారిని సస్పెండు చేసి సభా సంఘాన్ని కాని న్యాయ విచారణకు కాని ఆదేశించండి, when you have no instinct on it. మీకు యేమి అయినా సంబంధం ఉంటే చెప్పండి. సంబంధం లేనప్పుడు గత ప్రభుత్వం అంటున్నారు కదా, గత ప్రభుత్వం హయాంను వారు ఛాలెంజ్ చేశారు. ప్రతిపక్ష నాయకులు అడిగారు - ఎంక్వయిరీ చేయించమని. మీరు ఒప్పుకోండి. స్పోర్ట్స్‌మన్ స్పిరిట్‌తో యాక్సెప్ట్ చేయండి. Why are you evading the question? Let there be a direct answer.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ఎవేడ్ చేసే ప్రశ్న కాదు. ఎందుచేతనంటే దుర్వినియోగం జరపలేదని సమాధానంలో చెప్పినాను. కాని ఎంక్వయిరీకి వేసినాము. పబ్లిక్ హెల్త్ చీఫ్ ఇంజనీరుగారిని ఎంక్వయిరీ ఆఫీసరుగా వేసినాము. ఇక్కడ సిమెంటు కాని తారు కాని ఒక పనికి యిస్తారు. వారు ఆ పని పూర్తి చేసినారా? లేదా? ఎక్కౌంట్సు సెటిల్ అయినాయా? లేవా అది తెలిసేందుకు ఎంక్వయిరీ వేయడం జరిగింది. అది తేలేవరకు యెవరు తిన్నారు? లేదు? కుంభకోణం ఉందా? లేదా? యెట్లా తెలుస్తుంది? అది వచ్చిన తర్వాత అధికారుల మీద యే చర్య అయినా తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాము.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- When I am giving chance to everybody, there should be no interruptions please.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, తమరు సేటిస్‌ఫై అయితే మేము కూర్చుంటాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఈ బల్దియా ప్రజలకు చాలా యిబ్బందిగా ఉంది. బల్దియా ఖాయా, పియా, ఛల్దియా అన్నట్లు అయిపోతుంది. కనుక మనవిచేసేది యేమి అంటే యీ కుంభకోణం యెప్పుడు జరిగింది? ఏ సంవత్సరంలో జరిగింది? ఆ అధికారుల పేర్లు యేమిటి? ప్రిలిమినరీ ఎంక్వయిరీలో కుంభకోణం జరిగినట్లు తెలిస్తే వారిని సస్పెండు చేయాలి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- మన గౌరవ సభ్యులు హిందీలో చెప్పినారు కాని నాకు అర్థం కాలేదు.

మిస్టర్ స్పీకర్:- కరప్షను ఉన్నది, డబ్బులు యిస్తేనే పనులు అవుతాయని దాని తాత్పర్యం.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ఈ ప్రభుత్వంలో యెక్కడయినా అవినీతి నిర్ధారణ అయి పట్టుబడితే తప్పకుండా చర్య తీసుకునే దానికి వెనుకాడేది లేదు.

(ఇంటరప్షన్)

శ్రీ ఎమ్· రఘుమారెడ్డి:– మీరు యిచ్చిన జవాబులోనే నిర్ధారణ అయినట్లు ఉంది·

(ఇంటరప్షన్స్)

శ్రీ సి· నర్సిరెడ్డి:– ఇది 1982 నుండి 1989 వరకు ఉంది· అంటే కాంగ్రెసు హయాంతో మొదలు పెట్టి తెలుగుదేశం హయాం వరకు జరిగిన పని అదీ· దానికి పబ్లిక్ హెల్త్ చీఫ్ ఇంజనీరుగారిని ఎంక్వయిరీ ఆఫీసరుగా వేసినాము అన్నారు· జరిగిన యీ కుంభ కోణంలో విచారణ జరపడానికి వారిని ఎంక్వయిరీకి వేసినారంటే వారు కూడా జాప్యం జరిపి నారా? జాప్యం చేస్తున్నారని మీరు కనుగొనే ప్రయత్నం చేసినారా? వారు కూడా జాప్యం చేస్తున్నారంటే వారికి కూడా సంబంధం ఉంది అనేది అనుమానం వస్తుంది· ఈ ఎంక్వయిరీ ఆఫీసరును నియమించేటప్పుడు ఫలానా టైము లోపల ఎంక్వయిరీ రిపోర్టు సబ్మిట్ చేయా లని నిర్ణయించినారా? రెండున్నర కోట్లు దుర్వినియోగం మీద తగిన సమయంలో శ్రద్ధ వహించి చర్య తీసుకొనకపోతే యింక యెప్పుడు తీసుకుంటారు? చెప్పాలి·

శ్రీ ఆర్· చెంగారెడ్డి:– హైదరాబాదు మున్సిపల్ కమీషనరు 22–9–1989న ప్రభుత్వానికి తెలియపరచినారు – ఎంక్వయిరీకి వేయాలని· అదేవిధంగా పబ్లిక్ హెల్త్ చీఫ్ ఇంజనీరును 15–12–1989న ఎంక్వయిరీ ఆఫీసరుగా వేయడం జరిగింది· కాని వారు 20–2–1990 వరకు టైము అడిగినారు· ఎందుచేతనంటే కొన్ని రికార్డ్సు రావలసి ఉంటుంది, వర్కుకు సంబంధించి కొన్ని లెక్కలు సేకరించవలసి ఉంటుంది, అని· దీనికి 20–2–1990 వరకు టైము కావాలని అడిగినారు·

(ఇంటరప్షన్స్)

వారు 19–3–1990 వరకు టైము యిస్తే ఎంక్వయిరీ చేస్తామని అన్నారు· ఎందుచేతనంటే రికార్డ్సు రావాలని·

శ్రీ సి· నర్సిరెడ్డి:– వారు చెప్పిన 19–3–1990 యిప్పుడు అయిపోయింది· యిప్పుడు మనము 22వ తేదీలో ఉన్నాము·

శ్రీ ఆర్· చెంగారెడ్డి:– 19–3–1990 యిప్పుడు అయిపోయింది కాబట్టి ఏప్రిల్ నెలాఖరు వరకు గడువు కావాలని వారు అడిగినారు·

శ్రీ సి· నర్సిరెడ్డి:– ఇంతకు ముందు ఒక డేటు చెప్పినారు· ఇప్పుడు యింకొక డేటు చెప్పినారు· ఈ విధంగా టైము ఎక్స్టెండు చేసుకుంటూ పోతూ ఉంటే యెట్లా?

శ్రీ ఆర్· చెంగారెడ్డి:– ఇది వర్కుకు సంబంధించింది కాబట్టి ఆ రికార్డ్సు రావలసి ఉంది·

శ్రీ సి· నర్సిరెడ్డి:– సిమెంటు ఎన్ని బస్తాలు ఉన్నాయి ఆ లెక్కలు యివ్వడానికి యింత టైము యెందుకు? నన్ను పంపిస్తే తీసుకుని వస్తాను·

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:- అధ్యక్షా, సమస్యను డైవర్టు కాకుండా చూడాలి. మేము వేసిన ప్రశ్నలకు మంత్రిగారు దుర్వినియోగం జరగలేదని చెప్పారు. తర్వాత శిక్షించ డంలో ఒక స్పైడు కామెంట్రీ జరిగింది. ఆ కామెంట్రీ యేమిటంటే ఆ పాపం యీ పాపం ఒకటే. పాపభీతి లేనివానికి, పాపం చేస్తే శిక్ష పడాలి. మంత్రిగారు తప్పు చేసిన వానిని ఐడింటిఫై చేయకపోయినా రెండున్నర కోట్లు దుర్వినియోగం జరిగింది. డబ్బు కాని మెటీరియల్ కాని యేదైనా కాని చర్య తీసుకోకుండా యింతకాలం ఉండకూడదు. దీనికి మీరు హౌస్ కమిటీని వేయండి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- అధ్యక్షా, ఎంక్వయిరీకి వేసినాము. వారు ఏప్రిల్ మాసము వరకు టైము అడిగినారు.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:- ధైర్యం ఉంటే హౌస్ కమిటీని వేయండి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ఏప్రిల్‌లో యీ రిపోర్టు రాగానే అధికారులను సస్పెండు చేయడం జరుగుతుంది.

(ఇంటరప్షన్స్)

o శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- తమరి అనుమతితో నాదొక సబ్‌మిషను. గౌరవ నీయులైన మంత్రిగారు ఎంక్వైరీ ప్రోగ్రెస్‌లో ఉందని చెప్పారు.

Sri P. Nageswara Rao:- What enquiry?

Sri D.K. Samarasimha Reddy:- Let me complete. That enquiry report will be submitted before 15th of April. Anyhow we are sitting till the end of April. Let that report come by 15th. After that, if the Members still feel the necessity of constituting a House Committee, definitely we will consider. Why should we pre-judge the issue right now?

శ్రీ ఎన్ రాఘవరెడ్డి (నకేరికల్):- అధ్యక్షా, మంత్రిగారు యిచ్చినటువంటి సమా ధానంలో "అయితే, హైదరాబాదు నగర పాలక సంస్థ స్టోర్సును వివరంగా తనిఖీ చేయగా 1986-89 సంవత్సరాల మధ్యకాలంలో దాదాపుగా రెండు కోట్లు విలువ చేసే సిమెంటు, టి.టి. సామగ్రిని కాంట్రాక్టర్లకు అదనంగా జారీ చేసినట్లు వెల్లడి అయింది. ఆ సామా గ్రిని కాంట్రాక్టర్లు ఉపయోగించలేదని, హైదరాబాదు నగర పాలక సంస్థకు తిరిగి వాపసు చేయలేదని హైదరాబాదు నగర పాలక సంస్థ కమీషనరు తెలియజేశారు. కమీషనరు ఆ విధంగా తెలియచేసిన తరువాత యింకా ఎంక్వైరీ ఏమిటండి? కమీషనరు కన్నా చీఫ్ ఇంజ నీరు గొప్పా? ప్రాథమిక స్థాయిలో ఎంక్వైరీలో రుజువు అయిన తరువాత యింకా దాచుకో తలచిన అవసరం ఏముంది? యింకా మూడు మాసాలు టైము అడుగుతున్నారు? ఏందుకండి? దీనిమీద హౌస్ కమిటీని వేయండి. విచారణ చేయించండి. లేకపోతే క్రిమినల్

ప్రొసీజరు ప్రకారమైనా చేయండి. వెంటనే వారిని సస్పెండు చేయండి. వెంటనే అరెస్టు చేయండి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి.– చాలామంది కంట్రాక్టర్ల ద్వారా జరుగుతున్న వర్కుల ప్రోగ్రెస్ రిపోర్టుల తెప్పించుకుని.....

(చాలామంది సభ్యులు లేచారు)

శ్రీ ఎన్.టి. రామారావు (హిందూపూర్):– తమరికి తెలుసు. ప్రయిమా ఫేసియా క్లియరుగా కనపడుతున్నది. హౌస్ కమిటీ వేయడానికి యింకా అభ్యంతరం ఏమిటి? ఎందుకు కాల వ్యవధి? ఎందుకు కాల ధుర్వినియోగం? ఈ సమస్య ఏ విధంగా పరిష్కార మవుతుందీ తమరు ఆలోచించండి. కాలాన్ని ఎందుకు వృథా చేస్తారు?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– ప్రతీ దానికి సభా సంఘం అంటే.....

(ఇంటరప్షన్స్)

సభలో ప్రతి దానికి సభా సంఘాలు అని అంటే వారికి ఎంత గౌరవం ఉందో వాటి మీద వారి కన్నా తక్కువ ఏమీ లేదు నాకు. గత ప్రభుత్వంలో గౌరవనీయులైన రామారావుగారు ప్రీవి యస్‌గా ముఖ్యమంత్రిగా ఉన్నారు – యీ రోజున వారు యిక్కడ ప్రయిమా ఫేసియా మేక్ అవుట్ అయినదని చెబుతున్నారు. 22 సెప్టెంబరు, 1989న పైకి వచ్చినది. ప్రయిమా ఫేసియా కేసు అని ఆ రోజున ఎందుకు పంపించలేదు అని అడుగుతున్నాను. అట్లాగు అని నేను ఎవరి మీద నింద మోపడం లేదు.....

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:– యిది ఏమీ పొలిటికల్ గేమ్ కాదు.....

(ఇంటరప్షన్స్)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– తమరి అనుమతితో లేచి మాట్లాడుతున్నాను. నన్ను మాట్లాడనివ్వండి. లేదా తమరు కూర్చోమంటే కూర్చుంటాను, అధ్యక్షా.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:– దొంగలు దొరికారు. యింకా మీరు పొలిటికల్ గేమ్ ఆడితే ఎట్లాగు?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. మాధవరెడ్డి (భువనగిరి):– మంత్రిగారు ఒప్పుకున్నారు. హౌస్ కమిటీని వేయడానికి మీకు అభ్యంతరం ఏమిటి?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– నిన్ననే ఒక సభా సంఘాన్ని వేశాము. అంతకు ముందు రెండు సభా సంఘాలను వేశాము. సభా సంఘాలు, సభా సంఘాలు అని అంటే దానికి పరిమితి లేదా? అన్నింటికి సభా సంఘాలు అని అంటే వాటికి గౌరవం ఉండాలి కదా.

డిపార్టుమెంటులో ఇమేజ్ దెబ్బ తింటుంది; అని గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులకు సవినయంగా మనవి చేస్తున్నాను. The importance of the House Committees will be diluted.

(ఇంటరప్షన్స్)

ముందు నా స్పీచ్ కంప్లీట్ చేయనివ్వండి.

(Cries of 'sit down' from the Telugu Desam Party Hon. Members)

I take serious objection to it. The Hon. Members cannot ask me, that too a Minister for Legislative Affairs, to sit down. If they do not know the Rules, let them read the Rules and come to the House.

(Interruptions)

Mr. Speaker:- I request the Hon. Members and also the Hon. Minister to resume their seats.

శ్రీ పి. నాగేశ్వరరావు:- యిది చాలా అన్యాయమండి. హౌస్ కమిటీని వేయాలండి.

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, వాదోపవాదాలు తమరు విన్నారు. గత ప్రభుత్వములో జరిగినటువంటి తప్పుడు పని, అప్పుడు నేను ముఖ్యమంత్రిగా ఉన్నానని అంటున్నారు. అప్పుడు జరిగినటువంటి వ్యవహారం గురించి, అది బయటకు తీయడానికి సభా సంఘము వేయడానికి ప్రతిపాదించండి. ప్రజల తరఫున పని చేస్తున్నాము. అవినీతిని ఆరికట్టడానికి కృషి చేయాలి. ఎన్నో సంఘాలు వేశాము.

(అధికార పక్షం నుంచి ఓహో, ఓహో అని కేకలు)

(Many Hon. Members from the TDP rose from their seats and started talking simultaneously)

Mr. Speaker:- Order, Order. Nothing will go on record. When any Hon. Member or any floor leader says anything and if you don't agree with him, don't shout back. I request the Hon. Minister that our statement should be in tune with the mood of the House. The simple answer can be as to whether you agree for a House Committee or judicial enquiry or fixing a date for the enquiry that is going on. You can say onthese three points instead of attributions and counter-attributions. You see my difficulty also in controlling the House.

Sri M. Raghuma Reddy:- Sir, the Leader of Opposition is on his legs.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):- మా నాయకులు మాట్లాడుతూ ఉంటే మీరు ఆపుతున్నారు. రేపు లీడర్ ఆఫ్ ది హౌస్ మాట్లాడినప్పుడు మేము ఆపుతాము.

Mr. Speaker:- There is no purpose in talking unless there is order. I know the Rules and also the conventions.

Sri D.K. Samarasimha Reddy:- Is he holding brief?

Mr. Speaker:- I never neglected the Leader of Opposition and also the floor leaders. But, unless the House is in order, what is the purpose in raising.

Sri N.T. Rama Rao:- That is why, I protest this indiscipline in the House to you.

(ట్రెజరీ బెంచెస్ నుంచి "ఓహో, ఓహో" అని కేకలు)

Mr. Speaker:- No shoutings please. Let every Member have his say.

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- హౌస్ కమిటీని వేసి తేరాలి లేదా ప్రొటెస్ట్ చేయవలసి వుంటుంది. ప్రయిమా ఫేసీ...

Sri D.K. Samarasimha Reddy:- Sir, may I have the permission of the Hon. Speaker to say a few words?

Sri G.Muddukrishnama Naidu:- Sir, the concerned Minister is here. సంబంధించిన మంత్రి గారు సమాధానము ఇవ్వడానికి సిద్ధంగా వున్నప్పుడు, వారిని చెప్పనివ్వండి. లెజిస్లేచర్ మినిస్టరు గారు తరువాత చెప్పవచ్చు కదా?

Mr. Speaker:- I request the Minister for Panchayati Raj to answer the question. మంత్రిగారూ. హౌస్ కమిటీకి గాని, లేదా జుడీషియల్ ఎంక్వయిరీకి గాని ఏవిధమైన ఎంక్వయిరీకైనా సిద్ధంగా వున్నారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- నేను ముందే తెలియజేశాను. నేను చెప్పింది ఏమిటంటే ఇపుడు ఎక్కౌంట్సు సెటిల్‌మెంట్సు జరుగుచున్నాయి...

(ఇంటరప్షన్)

అది అయిన తరువాత, అప్పటికీ గౌరవ ప్రతిపక్ష సభ్యులు సంతృప్తి పడకపోతే.....

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:- ముందు మంత్రిగారిని చెప్పనివ్వండి. అందరూ ఒక్కసారి లేచి నిలబడితే ఎట్లా సాధ్యమవుతుంది చెప్పండి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ముందు ఎక్కౌంట్స్ సెటిల్‌మెంట్స్ 2.55 కోట్ల రూపాయలకు సంబంధించిన లెక్కలు తేలాలి. నేను చెప్పేది ఎంక్వయిరీ ఇపుడు వేశామని అన్నాము. ఎంక్వయిరీ రిపోర్టును ఏప్రిల్ 15వ తేదీ లోపల తెప్పించుకొని సభ ముందు పెడతాను.

శ్రీ ఎస్. వేణుగోపాలచారి:- 2 కోట్ల 55 లక్షల రూపాయలకు సంబంధించిన ఎకౌంట్స్ తేలాలని ఇపుడు మంత్రిగారు అన్నారు. ఈ కుంభకోణానికి సంబంధించిన ఎకౌంట్స్ గత ప్రభుత్వములో జరిగినటువంటిదని లెజిస్లేచర్ మినిస్టరుగారు అన్నారు. గౌరవ ప్రతిపక్ష నాయకులు ఏమి అడిగారంటే గత ప్రభుత్వములో అవినీతి చేశారని అంటున్నారు కాబట్టి హౌస్ కమిటీని వేయండని డిమాండు చేశారు. మీకు దమ్ముంటే హౌస్ కమిటీకి ఒప్పుకోండి. 3 సంవత్సరాల నుండి ఎకౌంట్స్ సెటిల్ కాలేదా? మునిసిపల్ కమీషనర్ గారు రూ. 2 కోట్ల విలువయిన సిమెంటు కుంభకోణము జరిగినట్లు ఒప్పుకున్నారు. ప్రయిమాఫేసి వుంది. అయినా అధికారులపైన చట్ట ప్రకారం చర్యలు తీసుకోలేదు. దయ చేసి హౌస్ కమిటీని వేయండి.

Mr. Speaker:- You have got a right of enquiry and they have got a duty to reply. I have to run the House. If everybody wants to concentrate on one question, it is left to you. It is hardly third question. There are many questions.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- హౌస్ కమిటీలు చాలా వున్నాయి. మరల వేస్తే బాగుండదని సమరసింహారెడ్డిగారు అన్నారు. గతములో రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఇది జరిగింది అని సమరసింహారెడ్డిగారు అన్నారు. అప్పుడు వారు అడిగివుంటే చర్యలు తీసుకొనేవారు. ఇప్పుడయినా సలహా ఏమిటంటే, ఎసెన్షియల్ కమ్మోడిటీస్ యాక్టు క్రింద ఖచ్చితంగా ఈ కేసు వస్తుంది. హౌస్ కమిటీ కాకపోతే, సమరసింహా రెడ్డి గారిని రిక్వెస్టు చేస్తున్నాను. You order an enquiry. Let them be arrested. Let the property be recovered.

(When Sri D.K. Samarasimha Reddy rose to speak Sri N. Chandrababu Naidu and Sri G. Muddu Krishnama Naidu stood up in protest)

Mr. Speaker:- Resume your seats. Don't disobey the Chair.

Sri D.K.Samarasimha Reddy:- He has asked me. They do not know the basic and fundamental rules as to how to function in this House.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- ఇది యిసవి బోర్డు ఒకటే అధ్యక్షా. హౌస్ కమిటీకి యాక్షన్ తీసుకొంటారా లేదా ఇది తెలియజేయండి.

Sri K. Subba Reddy:- In his reply Mr. Samarasimha Reddy casted aspersions that we do not know the Rules. Is it proper on his part to cast aspersions on Opposition people. Let him kindly withdraw that.

Mr. Speaker:- Please don't insist. Let it go on record so that the people will know.

* Sri D.K. Samarasimha Reddy:- I stand by it.

(Interruptions)

There is one basic question which I would like to answer in the best interest of finding out the truth. I do appreciate his suggestion. We will definitely examine it. We are interested in finding out the truth.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సివిల్ సప్లయిస్ మంత్రిగారిని అయినా చెప్పమనండి

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నేను పూర్తి చేయలేదు అధ్యక్షా.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- హౌసు కమిటీకి మీరు సిద్ధముగా ఉన్నారా లేదా చెప్పండి

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- సి.బి.సి.ఐ.డి. వారు ఏప్రిల్ 15వ తేదీ 5 కో... తెప్పించుకుని ఏక్షను తీసుకుంటాము అని చెప్పాను. మెంబర్సు తృప్తి పడకపోయి నట్లయితే అప్పుడు విద్యాసాగరరావుగారు అడిగినట్లు ఎసెన్షియల్ కమోడిటీస్ ఏక్టు ఇన్‌ఫో... చేసి ఏక్షను తీసుకుంటాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఇది చాలా నిధుల దుర్వినియోగానికి సంబంధించింది మీరు దీనిని కుంభకోణం అంటారా, దుర్వినియోగం అంటారా ఏదైనా కానివ్వండి ఎక్కువుంట్సు సెటిల్ అయిన తరువాత 2 కోట్ల 50 లక్షలు అని చెప్పారు. ఇప్పుడు మళ్ళీ ఎక్కవుంట్సు సెటిల్ కాలేదని అంటున్నారు. ఏమిటి ఈ కన్ఫ్యూజన్?

* మిస్టర్ స్పీకర్:- సప్లిమెంటరీ వేయకండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– నేను వేయడం లేదు. దీనిమీద ప్రొటెస్టు చేయబోతున్నాను.

మిస్టర్ స్పీకర్:– మీరు ఏమైనా చేయండి. నేను తరువాత ప్రశ్నకు పెడుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– నేను చెప్పేసి వెళ్ళిపోతాను. ఇది నిధుల దుర్వినియోగం జరిగింది. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. అది బయటకు తీయడానికి వారిని అరెస్టు చేయడానికి, మీరు మేము అడిగిన కోర్కెలు నెరవేర్చలేదు కాబట్టి మా పక్షం, సి.పి.ఐ. వాకౌట్ చేస్తున్నది.

(సి.పి.ఐ. పార్టీ గౌ. సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ బి. బాల్‌రెడ్డి:– అధ్యక్షా, ఇప్పుడు పదే పదే మేము చెబుతున్నాము. ఈవేళ కార్పొరేషన్‌లో ఒక రోడ్డు ...

మిస్టర్ స్పీకర్:– సప్లిమెంటరీ వద్దు. మీరు ఇంక ఏదైనా చెబితే చెప్పండి.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– సభా కమిటీ వేయాలని మేము కోరుతున్నాము.

శ్రీ ఎం. ఓంకార్:– ఇంత తీవ్రమైన కుంభకోణము జరిగిన తరువాత దానిని విచారించి నేరస్థులపైన చర్య తీసుకోడానికి చేసిన సూచనలు అన్నీ ప్రభుత్వము మొండిగా నిరాకరించింది కనుక దానికి నిరసన తెలుపుతూ నేను వాకౌట్ చేస్తున్నాను.

(గౌ. సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– పెద్ద కుంభకోణము జరిగింది. 2 కోట్ల 55 లక్షల రూపాయల దుర్వినియోగం జరిగిందని చెప్పిన తరువాత వెంటనే వాళ్ళని సస్పెండు చేసి ఏక్షను తీసుకోలేదు. మంత్రిగారు ఒప్పుకోలేదు. మేము సభా సంఘాన్ని అడిగాము. న్యాయ విచారణ అడిగాము. దానికి ఒప్పుకోలేదు. మంత్రిగారు లెక్కలు సెటిల్ కాలేదు అంటున్నారు. ఏ లెక్కలు. వేరి కమీషన్ లెక్కలా. కాబట్టి మా ప్రతిపక్షం కూడ దీనికి వ్యతిరేకంగా ప్రభుత్వానికి నిజాయతీ లేదని నిరసన తెలుపుతూ ఈ సభ నుంచి వాకౌటు చేస్తున్నాము

(తెలుగుదేశం పార్టీ గౌ. సభ్యులు సభ నుండి వాకౌట్ చేసిరి)

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):– ఇప్పుడు ఈ విషయం చాలా క్లియరుగా ఉంది, అధ్యక్షా. రెండు కోట్లకి పైబడి దొంగతనం జరిగింది అన్నట్టుగా అక్కడ కుంభకోణం ఉంది అన్నట్టుగా మంత్రిగారు సమాధానంలోనే చెప్పినారు. దీనిని గురించి మున్సిపల్ కమీషనర్‌గారు తేల్చి చెప్పినట్టుగా వారి సమాధానంలో ఉంది మనకు ఎసెన్షియల్ కమోడిటీస్ ఏక్టు ఒకటి ఉంది. దానికింద చర్య తీసుకోవచ్చు. నాకు వారు చెప్పిన దానితో తృప్తిగా లేదు. ఈ ప్రభుత్వం సక్రమంగా పని చేయాలి అంటే ఎసెన్షియల్ కమోడిటీస్ ఏక్టు క్రింద రేపే వారిని ప్రాసిక్యూట్ చేయడానికి సిద్ధపడాలి.

శ్రీ ఆర్· వెంగారెడ్డి:– నేను ముందే చెప్పాను· ఏప్రిల్ 15వ తేదీలోగా రిపోర్టు తెప్పించి వారిప్పిన చర్యతీసుకోవడం జరుగుతుందని చెప్పి·

శ్రీ సి· నర్సిరెడ్డి:– వెంటనే తీసుకుంటారా? 1982 నుంచి తీసుకుంటున్నారు మీరు· ఏమీ జరగడంలేదు· ఇప్పుడైనాగాని ఎసెన్షియల్ కమోడిటీస్ ఏక్టు కింద మీరు వెంబడే చర్య తీసుకుంటారా? లేదా? లేకపోతే లేదని చెప్పండి· తీసుకుంటాము అంటే తీసు కుంటాము అని చెప్పండి·

శ్రీ ఆర్· వెంగారెడ్డి:– నేను అరవంలో చెప్పలేదు· తెలుగువారికి తెలుసు· ఎసెన్షి యల్ కమోడిటీస్ ఏక్టు కింద చర్య తీసుకుంటాము అని చెప్పాను·

మిస్టర్ స్పీకర్:– నర్సిరెడ్డిగారు ఏమీ ప్రయోజనం లేదు· ఇంతకు ముందు 5 మంది సభ్యులు అడిగారు· వారు సమాదానం చెప్పారు· మీకు తృప్తిగా ఉండకపోవచ్చు· ఇక మిగతా బిజినెస్ జరగాలా వద్దా?

శ్రీ సి· నర్సిరెడ్డి:– బిజినెస్ కావాలనే మేము కూడ సింప్లిఫై చేస్తున్నాము·

శ్రీ కె· రోశయ్య:– పూజ్యులు, పెద్దలు, నర్సిరెడ్డిగారు కూర్చోకుండా అట్లా అడిగితే ఏమి చేయాలి· సెప్టెంబరునుంచి ప్రభుత్వానికి నివేదిక వస్తే మెదలకుండా కూర్చున్న వారిని గురించి ఏమీ లేనటువంటి పెద్దలు – ఇప్పుడు మేము ఎవరినీ షీల్డు చేద్దామని కాదు· ఇప్పుడు విద్యాసాగరరావుగారు ఒక పద్ధతి చెబితే ఆ ప్రొవిజన్సు ఇన్వోక్ చేసి చర్య తీసుకుంటామని చెప్పినా ఇప్పుడు చేస్తావా, చెప్పు చెప్పు అంటే ఎట్లా· ఇది ఎక్కడ పద్ధతి అండి? ఇది సబబు అనిపించుకోదు·

శ్రీ ఎన్·వి· కృష్ణయ్య (సిరిసిల్ల):– ఈ కుంభకోణం 1982 నుంచి వస్తోంది అయితే ఈ రోజు కాంగ్రెస్ పార్టీ వారు అధికారంలోకి వచ్చి దాదాపు 100 రోజుల పైగా అయింది· ఏడు సంవత్సరాలు తెలుగుదేశం ప్రభుత్వం వారు నిద్రపోతూ ఉన్నారు ఈ రోజు తెలుగుదేశం వారు ఎన్ని అభాండాలు వేసినా దాదాపు వారు కూడా ఈ కుంభ కోణములో భాగస్వాములుగా నిద్రపోతూ ఉన్నారు· వీరు కూడా దీర్ఘంగా నిద్రపోవ[illegible] ప్రయత్నం చేస్తున్నారు· ఇవే కుంభకోణాలు ఈ దేశములోను, ఈ రాష్ట్రములోనూ జరు గుతూ ఉన్నా గత తెలుగుదేశం ప్రభుత్వం ఏ రకంగా వీటిని వెలికి తీయకుండా ఉందో, [illegible] ప్రభుత్వం కూడా అదే విధంగా ప్రవర్తిస్తూ ఉండడం వల్ల దీనికి నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము·

(సి·పి·ఐ· (ఎమ్·ఎల్·) గా· సభ్యులు వాకౌట్ చేశారు)

Mr. Speaker:- Next question No. 76 (*717) is postponed on the request of the Minister.

## ఆకాశవాణి, దూరదర్శన్ కేంద్రాలను ప్రారంభించుట

77–

*86– సర్వశ్రీ ఎ. మాధవరెడ్డి (భువనగిరి), జి. ముద్దుకృష్ణమనాయుడు:– సహకార శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో క్రొత్త ఆకాశవాణి మరియు దూరదర్శన్ ప్రసార కేంద్రాలను ప్రారంభించుట కేదేని ప్రతిపాదన కలదా

(ఆ) అయినచో, వాటిని ఏ ఏ ప్రాంతాలలో నెలకొల్పు అవకాశము గలదు?

సహకార శాఖ మంత్రి (శ్రీ జె.సి. దివాకరరెడ్డి):–

(అ, ఆ) కేంద్ర ప్రభుత్వం, (1) కొత్తగూడెం (2) నిజామాబాద్ (3) తిరుపతి (4) కర్నూలు, (5) అనంతపురం, (6) మార్కాపురంలో కొత్త రేడియో స్టేషన్లను నెలకొల్పాలని ఉద్దేశిస్తున్నది.

మరియు అనంతపురం, తిరుపతిలలో హైపవర్ టి.వి. ట్రాన్స్‌మీటర్లను నెలకొల్పుతున్నారు. భద్రాచలంలో తక్కువ శక్తిగల టి.వి. ట్రాన్స్‌మీటరు స్టేషను నెలకొల్పుతున్నారు. అమలాపురం, నల్గొండ, కొత్తగూడెం, నంద్యాల, గుంతకల్‌లలో తక్కువ శక్తిగల టి.వి. ట్రాన్స్‌మీటర్లను నెలకొల్పే విషయం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– మంత్రిగారు సరయిన వివరాలు లేకుండా సమాధానం ఇవ్వకుండా బాగుండేది కాని తప్పుడు సమాచారం ఇచ్చి ఈ సభను తప్పుదోవ పట్టించడం నిజంగా సిగ్గుచేటు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– ఉపోద్ఘాతము లేకుండా తప్పు ఏమిటో చెప్పమనండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– నల్గొండ, భీమడోలు రిలే కేంద్రాలు ఇనాగరేషన్ అయిపోయాయి ఇంతలో మాత్రం ఇవి కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని చెప్పారు. అదే కాక. మరి రేడియో స్టేషన్స్ కొత్తగూడెం, వరంగల్‌లలో నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదని చెపుతున్నారు. కనీసం ప్రభుత్వం దగ్గర వీటికి సంబంధించిన సమాచారం లేకపోవడం సిగ్గుచేటు.....

మిస్టర్ స్పీకర్:– పదజాలం మంచిగా ఉపయోగించండి. ఉద్రేకములోకి పోకండి. సూటిగా ప్రశ్న అడగండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– హైదరాబాదు దూరదర్శన్ కేంద్రమునకు రెండవ ఛానల్ నెలకొల్పడానికి ప్రభుత్వం వద్ద ఏమైనా ప్రతిపాదన ఉందా? హిందూపురం, గద్వాల, మిర్యాలగూడలలో టి.వి. రిలే స్టేషన్స్ నెలకొల్పుటకు గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ఏమైనా వ్రాయడం జరిగిందా? అదేవిధంగా ఇక్కడనే కాకుండా విజయవాడ ఆకాశవాణి కేంద్రాన్ని విస్తరణ చేసే పథకం ఏమైనా ఉందా?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగినట్లుగా హిందూపురం, గద్వాలలో ఈ సంవత్సరం ట్రాన్స్‌మీటర్స్ నెలకొల్పుతామని కేంద్ర సమాచారశాఖ మంత్రి గారు వాగ్దానము చేశారు. అట్లాగే రెండవ ఛానల్ ఇస్తామని చెప్పేసి ఇప్పుడు ఉన్న కేంద్ర ప్రభుత్వం వారు చెపుతున్నారు. మరి వారు ఎంతవరకు ఆచరణయోగ్యం చేస్తారన్నది నిర్దిష్టముగా చెప్పలేను కాని వారు మాత్రం ఇస్తామని చెపుతున్నారు. అట్లాగే విజయవాడ రేడియో ట్రాన్స్‌మీటర్ శక్తిని పెంచడం జరుగుతుంది. వారు ఏమైనా సూచనలు ఇస్తే అక్కడ జరిగే మీటింగులో చెప్తే దానికి ఎలాంటి అభ్యంతరం లేదు.

## ఆలంపూరు నియోజకవర్గంలోని శాంతినగర్ వద్ద ప్రత్తి కొనుగోలు కేంద్రము

78–

*886– సర్వశ్రీ ఆర్. రవీంద్రనాథరెడ్డి (ఆలంపూర్), వి. జయపాల్ (పరకాల), బద్దం బాల్‌రెడ్డి, సిహెచ్. విద్యాసాగరరావు:– వ్యవసాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మహబూబ్‌నగర్ జిల్లా, ఆలంపూర్ నియోజకవర్గంలోని శాంతినగర్‌లో ప్రత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించుటకు భారత ప్రత్తి సంస్థ పరిశీలిస్తున్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయినచో; సి.సి.ఐ. ఆ కేంద్రాన్ని ఎప్పుడు ప్రారంభిస్తారు?

వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి):–

(అ, ఆ) కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ అయిన భారత ప్రత్తి సంస్థతో కమీషనరు, వ్యవసాయశాఖ సంప్రదిస్తున్నారు. ఆ సంప్రదింపుల మేరకు సి.సి.ఐ. ఛైర్మన్‌గారు ఒక స్టడీ టీమ్‌ను ఇక్కడికి పంపించడానికి అంగీకరించారు. త్వరలో ఆ టీమ్ కూడా వస్తోంది.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– గౌరవనీయులు రెవెన్యూ మంత్రిగారి కానిస్టిట్యుయన్సీలోను, ఆలంపూర్ నియోజకవర్గంలోను సుమారుగా 30 వేల ఎకరాల విస్తీర్ణములో ప్రత్తి పంట పండిస్తున్నారు. అయితే వారు పండించిన ప్రత్తి పంటను అమ్ముకోడానికి రైతులకు మార్కెట్ యార్డ్ లేదు. వారు ఆ ప్రత్తిని అంతా ఆదోనికి తీసుకుపోయి అమ్మే పరిస్థితి ఏర్పడుతున్నది. అక్కడ రైతులు డిస్‌ట్రెస్ సేల్స్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అక్కడికి పోయిన తరువాత వ్యాపారస్థులు వారిని మోసం చేసి ధర ఏదైనా రూ. 200, రూ. 300 తక్కువకు కొనడం జరుగుతోంది. ఈ విధంగా వారు ఎన్నో లక్షల రూపాయలు నష్టపడుతున్నారు. అక్కడ మార్కెట్ యార్డ్ లేదు. అక్కడి రైతులను ఆదుకోడానికి సి.సి.ఐ. వారు అయినా ఈ సంవత్సరం కాకపోయినా వచ్చే సంవత్సరం నాటికయినా ఒక మార్కెట్ యార్డ్‌ను ఓపెన్ చేయడానికి ప్రయత్నం చేసేటట్లు చూస్తారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– కాటన్ కార్పొరేషన్ వారు కేంద్రము పెట్టాలంటే కొన్ని షరతులు ఉంటాయి. సుమారుగా ఇంత ఏకరేజ్ ఉండాలని, అలాగే జిన్నింగ్ సెంటర్స్ కూడా ఉండాలి. మహబూబ్‌నగర్ జిల్లాలో గద్వాల, అలంపూర్‌లలో ఏకరేజ్ చాలా ఎక్కువగా ఉంది. దానికి అర్హత ఉంది. అందుకే కమీషనర్‌గారితో సి.సి.ఐ. ఛైర్మన్, బొంబాయి టీమ్ పంపిస్తాము అన్నారు. టీమ్ వస్తున్నది. జిన్నింగ్ కేంద్రాలు లేవు. సి.సి.ఐ. వారు జిన్నింగ్ సెంటర్ పెట్టాలని చెప్పేదానికి వారు ఎంత ఆతృత పడుతున్నారో ప్రభుత్వం కూడా అంత ఆతృతతో ఉందని మనవి చేస్తున్నాను.

## వరి ధాన్యము, బియ్యముల అంతర్ రాష్ట్ర రవాణాపై నిషేధము

79–

*201– సర్వశ్రీ ఎం. రామిరెడ్డి (తిరుపతి), ఎం.వి. మైసూరారెడ్డి (కమలాపురం), సిహెచ్. జయరాంబాబు, వి. జనార్ధన్‌రెడ్డి, పైడి శ్రీరామమూర్తి (ఆముదాలవలస):– పౌర సరఫరాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ధరల పెరుగుదలను అరికట్టుటకై వరి ధాన్యము, బియ్యముల అంతర్ రాష్ట్ర రవాణాను నిషేధించుటకు యేదైనా ప్రతిపాదన కలదా,

(ఆ) లేనిచో, అందుకు కారణాలేమి?

పౌర సరఫరాల శాఖ మంత్రి (శ్రీ ఎం. పద్మనాభం):–

(అ) రైసు మిల్లర్లు, వర్తకులు లెవీ లేని బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలించడంపై ఎలాంటి నిషేధం లేదు. ఆంధ్రప్రదేశ్ నుండి ధాన్యం ఇతర రాష్ట్రాలకు తరలించడంపై 1987, ఆంధ్రప్రదేశ్ ధాన్యం (రవాణాపై నిర్బంధం) ఉత్తరువు క్రింద ఇదివరకే నిర్బంధం ఉంది.

(ఆ) లెవీ బియ్యాన్ని అందజేసిన తరువాత, అంతకు సమానమైన బియ్యం పరిమాణాన్ని రైసు మిల్లర్లు, దేశంలోని ఏ ప్రాంతానికైనా విక్రయించడానికి హక్కు పొందుతారు. బియ్యం ధరలను అదుపు చేయడానికి తగినంత బియ్యం పరిమాణాన్ని రైసు మిల్లర్లు రాష్ట్రంలోపల విక్రయించటానికి ఏర్పాట్లు చేయడమవుతుంది.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– ఇప్పుడు ఈ లెవీ బియ్యానికి సంబంధించి మేము చేసిన ప్రశ్న లెవీ బియ్యము ఇచ్చిన తరువాత దానికి సమానముగా పర్మిట్స్ ఇస్తూ ఉన్నప్పుడు ఈ బియ్యము ఇతర రాష్ట్రాలకు తరలించడంవల్ల మార్కెట్లో బియ్యం ధరలు పెరిగిపోయాయి. దీని మీద మేము ప్రశ్నించాము. ఒక లారీ లోడ్‌కు సమానమైన పర్మిట్స్ ఇస్తే ఆ పర్మిట్స్‌ను ఉపయోగించి ఒక లారీ లోడ్ కంటే ఎక్కువ సరకును ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈవిధంగా ఒకే పర్మిట్‌మీద పర్మిట్ ఇచ్చిన దానికంటే ఎక్కువ సరకు అక్రమ రవాణాను ఇతర ప్రాంతాలకు తరలించడానికి వీలు లేకుండా నిరోధించడానికి ఈ రాష్ట్రంలోని సరకును ఈ రాష్ట్రంలోనే అమ్మడానికి ఒక చట్టం తెస్తారా?

శ్రీ ఎం. పద్మనాభం.– అధ్యక్షా, ప్రక్క రాష్ట్రాలతో పోల్చి చూస్తే మన రాష్ట్రంలో బియ్యం ధర బాలా తక్కువ. ఆంధ్రప్రదేశ్‌లో మొదటి రకం బియ్యం ధర కిలోకు రూ. 4.80 పైసలు, రెండవ రకం ధర రూ. 3.80 పైసలు వుండగా కేరళలో మొదటి రకం బియ్యం ధర రూ. 7.50 పైసలు, రెండో రకం ధర రూ. 5.25 పైసలు, మహా రాష్ట్రంలో మొదటి రకం ధర రూ. 7.13 పైసలు, రెండో రకం ధర రూ. 5.50 పైసలు, అలాగే తమిళనాడులో మొదటి రకం ధర రూ. 7.20 పైసలు, రెండవ రకం ధర 5.30 పైసలు ఉంది. ఈ సంవత్సరం ప్రొక్యూర్‌మెంట్ పాలసీ ప్రకారం 20 లక్షల టన్నులు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రొక్యూర్‌చేస్తే దానికి తగ్గట్టుగా ఇతర రాష్ట్రాలలో అమ్మడానికి అనుమతి ఇవ్వాలి. రెండవది సివిల్ సప్లయిస్‌వారు ప్రొక్యూర్‌చేస్తే 12 లక్షల టన్నులలో 8 లక్షల టన్నులు ఇతర రాష్ట్రాలలోనూ, 8 లక్షల టన్నులు మన రాష్ట్రంలోనూ అమ్ముకొనడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. దానివల్ల రాష్ట్రంలో ధరలు తగ్గింపు చేయడం కోసం సివిల్ సప్లయిస్ వారు ప్రొక్యూర్ చేసే 12 లక్షల టన్నులు ఇతర రాష్ట్రాలకు ఇవ్వకుండా 4 లక్షల టన్నులు మాత్రం ఇతర రాష్ట్రాలకు ఇచ్చి 8 లక్షల టన్నులు రాష్ట్రంలో అమ్మి తద్వారా రేట్లు కంట్రోల్ చేయాలనే ఉద్దేశం ఉంది. ఎక్స్‌పోర్ట్ అనేది పూర్తిగా బేన్‌చేసే అవకాశంలేదని మనవి చేస్తున్నాను.

### తిరుమలకు "ఉయ్యాల బాట" (రోప్‌వే)

80–

*49– సర్వశ్రీ జి.ఎస్.ఎస్. శివాజీ (సోంపేట), కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రపురం), సిహెచ్.రామచంద్రరావు (తాళ్లరేవు), జి.ముద్దుకృష్ణమనాయుడు – దేవాదాయ శాఖా మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) తిరుమల కొండపైకి ఉయ్యాల బాట (రోప్‌వే)ను నిర్మించుటకు ఏదైనా ప్రతిపాదన కలదా,

(ఆ) అయినచో, దాని వివరాలేమి?

దేవాదాయ శాఖా మంత్రి (శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరి):–

(అ) అవునండీ.

(ఆ) కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన మెస్సర్సు రైట్స్ రవాణాలోని మూడు విధానాలలో కూడా అధ్యయనాన్ని నిర్వహించింది

(1) మోనో కేబుల్ రోప్‌వే
(2) ఫ్యూనిక్యులర్ ట్రామ్‌వే
(3) మోనోరైల్

ఫ్యూనిక్యులర్ ట్రామ్‌వే చంద్రగిరివైపు నుంచి తిరుమలకు వెళ్ళుటకు బాగుంటుందని తెలియజేయడం జరిగింది. దాని నిర్మాణానికి రూ. 2,023.69 లక్షలు అవుతుందని,

రోజుకు 50 వేల మంది ప్రయాణీకులు వెడతారని వారు ప్రతిపాదన పంపించారు. రెండవది ఈ రైట్స్ కంపెనీకి రూ. 11 లక్షల 26 వేలు పేమెంట్ ఇచ్చాము.

శ్రీ జి. శ్యాంసుందర్ శివాజీ:- అధ్యక్షా, అసలు ఈ ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఎప్పటి నుంచి పరిశీలనలో ఉంది? దాని గురించి ఖచ్చితమైన నిర్ణయం ఎప్పుడు తీసుకొంటారు? అసలు పవిత్ర స్థలమైన తిరుమల కొండ మీదికి ఈ విధమైన రోప్‌వేలు నిర్మించడం శాస్త్ర సమ్మతమా కాదా అన్న విషయం పీఠాధిపతులతో సంప్రదించారా? లేదా?

శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరి:- అధ్యక్షా, ౨౮-4-1988న అప్పుడు ఉన్న ముఖ్యమంత్రిగారు ఈ ప్రతిపాదనను చేసి ఆదేశాలు జారీచేశారు. ఈ ప్రతిపాదన విషయంలో పీఠాధిపతులను అడిగారా అని సభ్యులు ప్రశ్నించారు. వారిని అడిగే ఈ ప్రతిపాదన చేస్తామని మనవి చేస్తున్నాను.

## జనతా వస్త్రాల కేటాయింపు

81-

*327- సర్వశ్రీ ఎం.వి. మైసూరారెడ్డి, కె. ప్రభాకరరావు (తంబళ్లపల్లి), ఎం. రామిరెడ్డి (తిరుపతి), ఆర్. రామయ్య (ఆదోని), పి. జనార్ధన్‌రెడ్డి:- ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1988-89, 1989-90 సం.లలో ఆం.ప్ర. రాష్ట్రానికి భారత ప్రభుత్వం కేటాయించిన జనతా వస్త్రాల పరిమాణం ఎంత;

(ఆ) దానిని అమలుపరచు సంస్థకు రాష్ట్ర సబ్సిడీతోపాటుగా భారత ప్రభుత్వం నుండి అందిన సబ్సిడీ ఎంత,

(ఇ) సదరు పథకం క్రింద భారత ప్రభుత్వం కేటాయించిన మొత్తం కోటాను వినియోగించుకొనడం జరిగిందా,

(ఈ) లేనిచో, అందుకు కారణాలెవ్వి?

ఆర్థిక, విద్యుచ్ఛక్తి, చేనేత మగ్గాల శాఖా మంత్రి (శ్రీ కె. రోశయ్య):-

(అ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిన జనతా వస్త్రాల ఉత్పాదక లక్ష్యం ఈ క్రింది విధంగా వుంది:-

| | సంవత్సరము | చ.మీ. లక్షలలో |
|---|---|---|
| 1. | 1988-89 | 554.40 |
| 2. | 1989-90 | 606.00 |

(అ) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఏజెన్సీలకు విడుదల చేసిన సబ్సిడీల మొత్తాలు ఈ క్రింది విధంగా వున్నాయి:-

| సంవత్సరం | కేంద్ర సబ్సిడీ | రాష్ట్ర సబ్సిడీ |
|---|---|---|
| | (రూ. లక్షలలో) | |
| 1. 1988-89 | 1354.47 | 400 00 |
| 2. 1989-90 | 1486.42 | 400.00 |

(ఇ) లేదండీ. కేటాయించిన దానిలో వినియోగింపు ఈ క్రింది విధంగా వుంది:-

| సంవత్సరం | చ.మీ. లక్షలలో |
|---|---|
| 1. 1988-89 | 468.20 |
| 2. 1989-90 | 466.65 (31-1-90 వరకు) |

(ఈ) ఈ క్రింది కారణాలవల్ల ఉత్పాదక లక్ష్యాన్ని సాధించలేకపోవడమయింది:

1. జనతా ధోవతుల ఉత్పత్తి కోసం కావలసిన 16 ఎస్., 32 ఎస్. కౌంట్ల నూలును తగినంత సరఫరా చేయకపోవడం.
2. మగ్గం మార్పిడివల్ల 1989, సెప్టెంబరులో 26 ఎస్., 32 ఎస్.లకు బదులుగా 40 ఎస్. కౌంటులలో కొత్త జనతా ధోవతులను ప్రవేశపెట్టడం.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- స్పీకర్ సర్, మంత్రిగారు ఇచ్చిన సమాధానం ప్రకారం కేంద్రం సబ్సిడీ, రాష్ట్ర సబ్సిడీ కంటే ఎక్కువ ఉంది. ఎన్నికల ప్రచారం సందర్భంలో బేనర్లమీద 'అన్నగారి వరం జనతా చీరెలు' అని ఉండింది. కాని ఇక్కడ చూస్తే సెంట్రల్ సబ్సిడీ ఎక్కువ ఉంది. ఇక ఆ సబ్సిడీని కూడా సద్వినియోగం చేసి ప్రజలకు అందించినట్లుగా లేదు. 1988-89, 1989-90లో వచ్చిన సబ్సిడీ కూడా దుర్వినియోగం అయినట్లు కనపడుతోంది. 1986-87వ సంవత్సరంలో కర్నూలు జిల్లాలో లక్షలాది రూపాయల సరకు తయారుకాకుండానే దానిని అమ్మినట్లు అప్పటి ఛైర్మన్ మీద అభియోగం రావడం, కేసు పెట్టడం జరిగింది. ఆ కేసు ఏమైంది? ఏమి చర్యలు తీసుకొన్నారో వివరాలు అందజేయాలి. అలాగే ఈ సబ్సిడీ ఈ రాష్ట్రంలోనే ఉందా? ఏ ఇతర రాష్ట్రంలోనైనా ఉందా? దీన్నిని మన రాష్ట్రంలో కేవలం ట్రాన్స్‌పోర్టు కోసమే ఉపయోగిస్తున్నారా? అయితే ఆ ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్లు ఎవరు? ఆ వివరాలు అందజేస్తారా?

మిస్టర్ స్పీకర్:- ఒకేసారి ఇన్ని సప్లిమెంటరీస్ అడిగితే సమాధానం రాదట్లు కోలేరు.

శ్రీ ఎం.వి. మైసూరారెడ్డి:– ఇందులో రెండు సప్లిమెంటరీస్ మాత్రం వున్నాయి. 1986–87లో కొన్ని లక్షల రూపాయలు దుర్వినియోగం కావడం జరిగింది. దానిపై అప్పటి ఛైర్మన్ రంగనాయకులు మీద ఏమి చర్య తీసుకున్నారు? ఆ కేసు ఏమైంది? ఇక రెండవది 400 లక్షల రూపాయలు రాష్ట్రంలో సబ్సిడీ ఇచ్చామన్నారు. ఈ సబ్సిడీ మన రాష్ట్రంలోనే ఉందా మరే ఇతర రాష్ట్రంలోనైనా ఉందా? ఇక సబ్సిడీని ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్స్‌కు మాత్రమే ఉపయోగిస్తున్నారా? అయితే వారి వివరాలు సభముందు ఉంచుతారా?

శ్రీ కె. రోశయ్య:– కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం మన రాష్ట్రంలో సబ్సిడీ ఇవ్వడం జరిగింది. ఇతర రాష్ట్రాలలో ఆ రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ ఇస్తున్నాయా అనే సమాచారం నా వద్ద లేదు. కాని కేంద్ర ప్రభుత్వం దేశం మొత్తం మీద అన్ని రాష్ట్రాలకు ఒక పథకం ప్రకారం 1–3–1988 వరకు కూడా స్క్వేర్‌మీటర్ మీద 2 రూపాయలు సబ్సిడీ ఇవ్వడం జరిగింది. ఇది జనతా వస్త్రాలకోసం ఇవ్వడం జరిగింది. తరువాత 1–3–1988 నుంచి స్క్వేర్‌మీటరుకు 2 రూపాయల 75 పైసల చొప్పున ఇస్తున్నారు. ఆ పథకం ప్రకారం మన రాష్ట్రానికి అందిన సబ్సిడీ ఎంతో మనవి చేశాను. ఇక సబ్సిడీ డబ్బు దుర్వినియోగం గురించి సమాచారం అడిగారు. ప్రధాన ప్రశ్నతో ఈ ఉప ప్రశ్నకు సంబంధం లేకపోయినా నా దగ్గర స్థూలంగా వున్న సమాచారం ప్రకారం అభియోగాలు వచ్చిన మాట నిజమే. డిసెంబరు 1986 నుంచి మార్చి 1987 వరకు అప్పట్లో కొందరు అధికారులు ఆప్కో ఛైర్మన్‌గా వున్నటువంటి వారు కలిసి కర్నూలు జిల్లాలో కొన్ని సొసైటీలు వస్త్రాలు తయారుచేయకుండానే కేవలం కాగితం మీద లెక్కలు చూపించి కొంత డబ్బును దుర్వినియోగం చేసినట్లు అభియోగం ఉంది. దానిపైన నాకు గుర్తు ఉన్నంతవరకు ఒక హౌసు కమిటీని వేయడం, విచారించడం జరిగింది. సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ కూడా జరిగింది. ఇంకో ప్రత్యేకమైన ఉప ప్రశ్న వేస్తే దానికి సమాధానం చెప్పుతాను. ఇంకోమాట ట్రాన్స్‌పోర్టు గురించి కూడా అడిగారు. దానికి సంబంధించిన సమాచారం నా దగ్గర లేదు; గౌరవ సభ్యులు ప్రత్యేక ప్రశ్న వేస్తే దాని మీద కూడా సమగ్రమైన సమాధానం ఇస్తాను.

## మూసీ నదిపై వంతెనల నిర్మాణం

82–

*959– సర్వశ్రీ ఎం. రఘుమారెడ్డి, ఎం.బి. చౌహాన్, ఎ. చంద్రశేఖర్ (వికారాబాద్):– రోడ్లు, భవనాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాద్, సికిందరాబాద్ జంటనగరాలలోని రోడ్లు వంతెనలపై ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికై మూసీ నదిపై మరిన్ని వంతెనలు నిర్మించే ప్రతిపాదన వున్నదా;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలెవ్వి?

మునిసిపల్ పరిపాలనా శాఖ మంత్రి (శ్రీ ఆర్. చెంగారెడ్డి):–

(అ) అవునండి.

(ఆ) మూసీనదిపై గల ముస్లింజంగ్ వంతెన సమీపమున ఒక క్రొత్త వంతెన మరియు చాదర్‌ఘాట్ వంతెన సమీపమున మరొక క్రొత్త వంతెన నిర్మించే ప్రతిపాదనలు ఉన్నవి. ముస్లింజంగ్ వంతెన సమీపమున ప్రతిపాదించిన క్రొత్త వంతెన డిజైను మరియు ప్లాను విషయంలో జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం వారికి కన్సల్టెన్సీకి అప్పగించటం జరిగింది. చాదర్‌ఘాట్ వంతెన సమీపమున ప్రతిపాదించిన క్రొత్త వంతెన నిర్మాణమునకై ప్రాథమిక నివేదికను జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయము వారు తయారు చేసి కులీ కుతుబ్‌షా నగరాభివృద్ధి సంస్థకు మరియు హైదరాబాదు నగర పాలక సంస్థకు పంపినారు. సదరు నివేదిక సంబంధిత సంస్థల పరిశీలనలో వున్నది.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– అధ్యక్షా, తమకు తెలుసు. బహుశ: చెంగారెడ్డిగారు మూసీ అవలి వైపు మలక్‌పేట ప్రాంతంలో ఉంటే తెలుస్తుంది. ఉదయం 9 గంటల తరువాత ఇక్కడికి రావడానికి ఎంతో ఇబ్బంది అవుతుంది. నేను అక్కడ 25 సంవత్సరాల నుంచి ఉంటున్నాను. 9 గంటలు దాటితే హైదరాబాదు రావాలంటే ఎంతో ఇబ్బంది అవుతుంది. తమకు బాగా తెలుసు. మంత్రిగారికి తెలుసో తెలియదో. నేను మునిసిపల్ కార్పొరేషన్‌లో, ఎం.పి.గా ఉన్నప్పుడు, ఎక్స్–అఫీషియో మెంబరుగా ఉన్నప్పుడు, చాదర్‌ఘాట్ దగ్గర బ్రిడ్జి కట్టాలని ప్రతిపాదనలు పెట్టిన విషయం గౌరవసభ్యులకు తెలుసు. హైదరాబాదులో పెరుగుతున్న జనాభాను అరికట్టలేము. ఈ పరిస్థితులలో ముస్లింజంగ్ వంతెన దగ్గర ఏది అయితే చేస్తున్నారో అది అప్పుడే కన్సల్టెన్సీకి ఇచ్చామన్నారు. చాదర్‌ఘాట్ ప్రక్కన ఎక్కడ చేస్తున్నారు. అక్కడ మునిసిపల్ లారీ అడ్డ ఉన్నది. కన్‌స్ట్రక్షన్ చేయాలనే ప్రతిపాదన ఉన్నది. ఇప్పుడు అదే ప్రతిపాదన ఉన్నదా? వేరే ప్రతిపాదన ఏమైనా ఉందా? ఉంటే, యీ ప్రతిపాదన ఎంత కాలములో పూర్తి చేస్తారు? దీన్ని చేయడానికి ఏమైనా బడ్జెట్ ఎలొకేషన్ ఉంచారా? ఈ విషయాలన్నీ వివరంగా తెలియచేయాలి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– గౌరవసభ్యులు చెప్పినట్లు, మూసీనదిపైన బ్రిడ్జి ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ఎందుకంటే, మలక్‌పేట వాస్తవ్యులకు చాలా ఇబ్బందిగ ఉన్నది. ట్రాఫిక్‌కు కూడా చాలా ఇబ్బందిగా ఉన్నదన్న మాట వాస్తవము. అందుకని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ వారికి అప్పచెప్పడం జరిగింది. ప్రిలిమినరీ రిపోర్టు ఇవ్వడం జరిగింది. సుమారు రూ. 4 కోట్లు అంచనాతో, 60 అడుగుల వెడల్పు గల యీ బ్రిడ్జి యీ సంవత్సరం మొదలు పెడతామని మనవి చేస్తున్నాను. ఇది మూడు సంవత్సరాలలో పూర్తి అవుతుంది. అదేవిధంగా, యీ ముస్లింజంగ్ పూల్ కూడా చెప్పారు. అక్కడ పారలల్ బ్రిడ్జి కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. దానికి కూడా రూ. 3 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుంది. అది కూడా 3 సంవత్సరాలలో పూర్తి అవుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– స్థలం ఎక్కడ అని చెప్ప లేదు....

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– స్థల నిర్ణయం కాలేదు. అది త్వరగా నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ప్రిలిమినరీ రిపోర్టు ఇప్పుడే వచ్చింది. ఫైనల్ రిపోర్టు రావాలి. వచ్చిన తరువాత స్థల నిర్ణయం కూడా జరుగుతుంది.

శ్రీ ఎం.బి. చౌహాన్:- పురానాపూల్, నయాపూల్ గురించి చెప్పలేదు.

(సమాధానం లేదు)

## చక్కెర కర్మాగారాల అధ్యక్షుల, డైరెక్టర్ల ఎన్నికలలో ఓటు చేసే హక్కు

83-

.. *112- శ్రీ పైడి శ్రీరామమూర్తి:- రవాణా శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) చక్కెర కర్మాగారాల అధ్యక్షుల, డైరెక్టర్ల ఎన్నికలలో ఓటు చేసే హక్కును చెరకు సరఫరా ప్రాతిపదికపై యిచ్చిన విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు విధానం వల్ల సభ్యులందరికీ ఓటు హక్కు లభించని విషయం వాస్తవమేనా;

(ఇ) ఆముదాలవలస సహకార చక్కెర కర్మాగారానికి, రాష్ట్రంలోని మరికొన్ని చక్కెర కర్మాగారాలకు అత్యున్నత న్యాయస్థానం స్టే మంజూరు చేసినదా;

(ఈ) సభ్యులందరికీ ఓటు హక్కు కల్పించుటకై ఒక విధానాన్ని రూపొందించడానికి ప్రభుత్వం యోచిస్తుందా?

Minister for Transport & Sugar (Sri G.V. Sudhakar Rao):-

(a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) Yes, Sir. (Supreme Court granted stay for 12 Co-operative Sugar Factories in the State).

(d) The matter is under examination.

మిస్టర్ స్పీకర్:- మీరు దయచేసి తెలుగులో మాట్లాడితే మంచిది...

శ్రీ జి.వి. సుధాకరరావు:- అధ్యక్షా, నా భాష అర్థం అవడం లేదా? లేక నా అభిప్రాయాలు అవడం లేదా అది కూడా నాకు స్పష్టంగా తెలియడం లేదు. భాష అర్థం అయితే అభిప్రాయాలు మార్చి చెప్తుతాను. అభిప్రాయాలు అర్థం కాకుంటే భాష ఏమి ప్రయోజనం?

మిస్టర్ స్పీకర్:- ఇంగ్లీషులోనైనా తెలుగులోనైనా చెప్పండి..

శ్రీ కె· ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, ఈ సహకార చక్కెర కర్మాగారం విషయంలో రైతులందరికి కూడా ఓటు హక్కు లేదని చెప్పి 12 షుగర్ ఫ్యాక్టరీలకు సంబంధించిన రైతులు స్టే తెచ్చారు అని గౌరవ మంత్రిగారు చెప్పారు· వారికి ఓటు హక్కు కల్పించ డానికి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదన్నారు· ఎప్పటిలోగా పరిశీలిస్తారు? ఎదుకంటే, మేనేజ్ మెంట్ ఎలక్షన్స్ జరుగుతాయి· సక్రమంగా షుగర్ ఫ్యాక్టరీలు రన్ అవుతాయని మా అభి ప్రాయం· కాబట్టి, జాప్యంలేకుండా ప్రభుత్వం యీ విషయంలో ఏమి చర్యలు తీసుకుందో నిర్దుష్టంగా యీ శాసనసభ్యులకు తెలియచేయాలని గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను· అది చేయ్యకుండా ఎలక్షన్స్‌కు వెళ్లరు కాబట్టి ఒక పాలసీ డెసిషన్ తీసుకుంటే తప్ప ఎల క్షన్స్ జరిగే అవకాశం లేదు· ఎప్పటిలోగా నిర్ణయం తీసుకుంటారు?

శ్రీ జి·వి· సుధాకరరావు:– ఇది చట్టంలో మార్పు రావడం వల్ల జరిగింది· కనీసం రెండు సంవత్సరాల ఎగ్రిమెంటు చేసి ఉండాలి· ఎగ్రిమెంటు రెండు సంవత్సరాలు లేదా మూడు సంవత్సరాలు అయినా దానిలో 50 శాతం షుగర్ ఫ్యాక్టరీకి ఇచ్చిన వారికి మెంబ రుగా ఉండడానికి అధికారం ఉంటుంది· పాలసీ నిర్ణయం ఏక్టు ప్రకారం అయింది· 1987లో ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ సొసైటీస్ ఏక్టును ఎమెండు చేయడం జరిగింది· అందులో 25వ సెక్షన్ ప్రకారం మరియు 3–ఎ, సొసైటీ రూల్సు ప్రకారం ఎవరు అయితే షుగర్ కేన్‌ను కనీసం రెండు సంవత్సరాలు క్రషింగ్ పీరియడ్‌లో అంగీకరించిన దానిలో ఉత్పత్తి చేసిన మొత్తంలో కనీసం 50 శాతం షుగర్ కేన్‌ను సప్లయి చేసిన రైతులు మాత్రమే ఓటు చేయడానికి లేదా కంటెస్టు చేయడానికి అర్హులు· అయితే, ఇది ఏక్టు ప్రకారం రూల్సును మార్చడం జరిగింది· అయితే, దీనికి వ్యతిరేకంగా హైకోర్టుకు కొంత మంది వెళ్లారు· హైకోర్టు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సబబుగా ఉందని తీర్పు చెప్పడం జరిగింది· దీనిపైన సుప్రీంకోర్టుకు పోయారు· సుప్రీం కోర్టు ద్వారా స్టే తెచ్చారు· అయితే, యీ మధ్యకాలంలో అనగా, 8–12–1989న ముఖ్యమంత్రిగారు కొంత మందితో యీ విషయాన్ని గురించి చర్చించారు· దాన్ని అనుసరించి ఒక నిర్ణయం తీసుకో వాలని, అది క్యాబినేట్ ముందు ఉంచాలని నిర్ణయించారు· ఒక సంప్రదాయం ప్రభుత్వంలో ఉంది· ఎవరు అయితే కోర్టుకు వెళ్లి స్టే తెస్తారో వారు విరమించుకోవలసి ఉంటుంది· అప్పుడే ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవడానికి స్వేచ్ఛ వస్తుందని మనవి చేస్తున్నాను· స్టే ఉన్నప్పుడు ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోనట్లయితే అదే ముందు ఉన్న నిర్ణయం అంగీకరించడం తప్ప వేరు కాదు· కాబట్టి, స్టే వెకేట్ చేసుకోవాలి· స్టే వెకేట్ అయిన తరువాత విచారించి ఒక నిర్ణయం తీసుకుని, అది కూడా మళ్లీ క్యాబినెట్‌లో పెట్టాలి· నా సలహా ఏమిటంటే, ఎవరు అయితే స్టే తెచ్చారో దయచేసి వెంటనే విరమించుకుంటే బాగుం టుందని మనవి చేస్తున్నాను·

## ధోన్‌లోని డక్కన్ ల్కైమ్ కంపెనీకి అనుమతి

84–

*225– శ్రీ వి· రాంభూపాల్ చౌదరి:– వక్ఫు, ఉర్దూ అకాడమీ శాఖ మంత్రి దయ చేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కర్నూలు జిల్లాలో ధోన్ వద్ద గల డక్కన్ ల్కైమ్ కంపెనీకి, జిల్లా వైద్య అధికారి, ధోన్ పంచాయతీ అందుకు వ్యతిరేకంగా సిఫారసు చేసినప్పటికీ, లైసెన్సు మంజూరు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) ధోన్‌లోను, దాని చుట్టుపట్ల వాయు కాలుష్యం కల్గిస్తూ 100కు మించి సున్నపు బట్టీలు వచ్చిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) ధోన్‌లోను దాని చుట్టుపట్ల నివసించే ప్రజలలో అనేకమందికి ఉబ్బసం, క్షయ వంటి జబ్బులు, ఇతర శ్వాసకోశ సంబంధమైన వ్యాధులు వచ్చిన విషయం కూడా వాస్తవమేనా;

(ఈ) ఈ సమస్యను పరిష్కరించుటకై తీసుకొనదలచిన చర్యలెవ్వి;

(ఉ) కాలుష్య నివారణ మండలి అభిప్రాయం తీసుకున్నారా?

చిన్న తరహా పరిశ్రమలు, వక్ఫు, ఉర్దూ అకాడమీ శాఖల మంత్రి (శ్రీ మహమ్మద్ జానీ) :–

(అ) లేదండి, కర్నూలు లోని జిల్లా పారిశ్రామిక కేంద్రం "సున్నపురాయిని త్రవ్వి తీసి, ప్రాసెసింగ్" చేయడానికి గాను మెసర్సు దక్కన్ లైమ్ స్టోన్ మైనింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్‌కు చిన్న తరహా పారిశ్రామిక రిజిస్ట్రేషనును జారీ చేసింది.

పరిశ్రమల శాఖ రికార్డుల ప్రకారం కర్నూలులోని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి నుండి గాని, గ్రామ పంచాయతీ నుండి గాని ఎటువంటి ఆక్షేపణలు అందలేదు.

(ఆ) అవునండి. ధోన్ పట్టణం చుట్టు ప్రక్కల ఒక వందకుపైగా సున్నపు బట్టీలు వెలిసినమాట వాస్తవమే. అయితే, వాటిలో 34 యూనిట్లు మాత్రమే ప్రభుత్వం వద్ద రిజిస్టరు అయివున్నాయి. వాయు కాలుష్యం విషయంలో, కాలుష్యం తీవ్రతను తెలుసుకోడానికి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి అధ్యయనం చేయవలసి ఉంది.

(ఇ) అస్వస్థతకు గురి అవుతున్నట్లు పరిశ్రమల శాఖకు ఎటువంటి ఫిర్యాదులు అందలేదు. అటువంటి ఫిర్యాదులు అందినట్లయితే దానిని అరికట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

(ఈ) ఈ విషయాన్ని అధ్యయనం చేయవలసినదిగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలిని కోరడం జరుగుతున్నది. కాలుష్యం అనుమతించదగు పరిమితులకుమించి ఉన్నట్లయితే అవసరమైన చర్యలను తీసుకోవలసినదిగా ఆ మండలిని కోరడం జరుగుతుంది.

(ఉ) లేదండి.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– అధ్యక్షా, ధోన్ పట్టణంలోని ప్రజలు పొల్యూషన్‌కు గురి అవుతున్న విషయం ప్రభుత్వం గుర్తించిందా? ముఖ్యంగా ఇన్ ది లార్జర్ ఇంటరెస్ట్ ఆఫ్ ది టౌన్ పీపుల్, హెల్త్ హజార్డ్స్ గురించి, పొల్యూషన్ గురించి, క్వశ్చన్ చేయడం జరిగింది. పట్టణానికి ఒక కిలోమీటర్ లోపల, అన్ని నియమనిబంధనలను ఉల్లంఘించి, ఒక సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం చేయడం జరుగుతోంది. ధోన్ పట్టణ ప్రజల ఆరోగ్య

పరిస్థితులను దృష్టిలో వుంచుకొని, నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ఏర్పాటు చేస్తున్న సిమెంటు ఫ్యాక్టరీని నిలిపివేసే ఆలోచన ఈ ప్రభుత్వం చేస్తుందా?

శ్రీ మహమ్మద్ జానీ:– ఒక కిలోమీటర్ లోపలనే ఫ్యాక్టరీ వుండి, నిజంగానే ధోన్ పట్టణ ప్రాంతంలో కాలుష్యం వున్నట్లుగా ఋజువు అయితే, ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారి ద్వారా విచారణ జరిపించి, తగు చర్యలను తీసుకొనడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది·

## మండల స్థాయిలో ఐ·టి·ఐ·లు

85–

*439– సర్వశ్రీ సిహెచ్·రామచంద్రరావు, జి·ఎస్·ఎస్·శివాజీ, కె·ఎర్రన్నాయుడు, జి· ముద్దుకృష్ణమ నాయుడు, ఎ· మాధవరెడ్డి, కె· రమాకాంత్ (బోధన్):– సాంకేతిక విద్యాశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మండల కేంద్రాలలో పారిశ్రామిక శిక్షణా సంస్థలను (ఐ·టి·ఐ·) స్థాపించు ప్రతిపాదన యేదైనా కలదా;

(ఆ) అయినచో, వాటిని ఎప్పుడు స్థాపించుతారు?

కార్మిక, ఉపాధి కల్పన శాఖామంత్రి (శ్రీ జె· చిత్తరంజన్ దాస్):–

(అ) లేదండీ·

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు·

శ్రీ సిహెచ్· రామచంద్రరావు:– అధ్యక్షా, మండల హెడ్ క్వార్టర్స్‌లో ఐ·టి·ఐ సంస్థలను స్థాపించడానికి ప్రతిపాదనలు ఏవీ లేవని మంత్రిగారు శలవిచ్చారు· అయితే, మండల హెడ్ క్వార్టర్స్‌లో కాకపోయినా, వేరే ఎక్కడయినా ఈ రాష్ట్రంలో ఐ·టి·ఐ· సంస్థలను స్థాపించే ఆలోచన, స్థాపించే విధానం ప్రభుత్వ పరిశీలనలో వుందా? సెట్విన్ సంస్థకు రూ· 25 కోట్లు ప్రభుత్వం వారు మంజూరు చేసి వున్నారు తద్వారా లక్ష మందికి ఉపాధి కల్పించడం జరుగుతుందని ప్రభుత్వం వారు చెబుతున్నారు· రాబోయే కాలంలో రూ· 100 కోట్లకు సహాయం పెంచి, ఈ రాష్ట్రంలో ఎవరు అయితే నిరుద్యోగులుగా వున్నారో వారికి ఉపాధిని కల్పిస్తామని చెప్పడం జరిగింది· ప్రతి మండలానికి వంద మందికి అయినా తద్వారా ఉపాధిని కల్పించే అవకాశం వున్నది· పారిశ్రామికంగా శిక్షణ పొందిన ఐ·టి·ఐ· స్టూడెంట్స్ మనకు అవసరం కాబట్టి, సెట్విన్ సంస్థ అందుకు ఉపయోగపడేవిధంగా, ఐ·టి·ఐ·లను స్థాపించవలసిన అవసరం వున్నది· మండల హెడ్ కార్వర్టర్స్‌లో శిక్షణా సంస్థలను స్థాపించనట్లయితే మీరు యిచ్చిన రూ· 25 కోట్లు దుర్వినియోగం అయ్యే అవకాశం వుందని మనవి చేస్తున్నాను· ఇప్పటికైనా పునరాలోచన చేసి, మండల హెడ్ క్వార్టర్స్‌లో పారిశ్రామిక శిక్షణా సంస్థలను నెలకొల్పుతారా?

శ్రీ కె· చిత్తరంజన్ దాస్:- అధ్యక్షా, మండలానికి ఒక ఐ·టి·ఐ· సంస్థను వుంచాలనే ఆలోచన గత ప్రభుత్వం చేసింది· అప్పుడే, మండలానికి ఒక ఐ·టి·ఐ· సంస్థను పెట్టాలనే వుద్దేశం గురించి కేంద్ర ప్రభుత్వానికి ప్రపోజల్ పంపడం జరిగింది· ఈ విషయం గురించి ప్లానింగ్ కమీషన్‌తో చర్చించిన తరువాత, వారు రిజెక్టు చేశారు· ఇప్పుడున్న ఐ·టి·ఐ· సంస్థల్లోనే ఎక్విప్‌మెంట్ సరిగా లేదు· ఉన్న కాలేజీల్లో 30 శాతం వాటికి రికగ్నిషన్ లేదు· క్రొత్త కాలేజీస్‌కు పర్మిషన్ యివ్వకూడదని ప్లానింగ్ కమీషన్ నుండి వచ్చింది· అయినప్పటికీ ఆయా ప్రాంతాల పరిస్థితులను బట్టి, ఎంప్లాయ్‌మెంట్ అవసరాలను బట్టి, ప్రైవేటు ఐ·టి·ఐ· సంస్థలకు, అవసరమైన చోట్ల పర్మిషన్ యివ్వడానికి మేము ప్రయత్నం చేస్తాము·

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - సమాధానములు

### VACANCIES OF SUB-INSPECTOR POSTS

1-

7-Q.- Sarvasri K. Yerrannaidu, G.S.S. Sivaji and C. Narsi Reddy: Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that a number of Police Sub-Inspector Posts are lying vacant; and

(b) if so, the time by which they are likely to be filled up?

A.- (a) Yes, Sir. There are about 576 vacancies of Sub-Inspectors of Police.

(b) The said vacant posts of Sub-Inspectors of Police will be filled up shortly.

### ROAD FACILITIES TO FISHERMEN VILLAGES

2-

32-Q.- Sarvasri K. Yerrannaidu and G.S.S. Sivaji:- Will the Chief Minister be pleased to state:

(a) whether there is any scheme to provide road facilities to fishermen villages; and

(b) if not, whether the Government consider the same?

A.- (a) Yes, Sir.

(b) Does not arise.

## BALANCING RESERVOIR ON K.C. CANAL AT ALAGNUR

3-

271-Q.- Smt. G. Aruna:- Will the Chief Minister be pleased to state:

(a) whether there is any proposal before the Government to construct a Balancing Reservoir on K.C. Canal at Alagnur; and

(b) if so, when it will be implemented?

A.- (a) Yes, Sir.

(b) An estimate was prepared for Rs. 25.50 crores for taking up Alagnur Balancing Reservoir to store 3 TMC of water and part administrative approval was accorded for Rs. 3.06 crores to take up works pending clearance of the scheme. Drilling operations for foundation explorations for forming the earth bund are in progress.

## INCREASE OF ALLOWANCES TO LEGISLATORS

4-

403-Q.- Sarvasri G.S.S. Sivaji, K. Yerrannaidu, Ch. Ramachandra Rao and C. Narsi Reddy:- Will the Chief Minister be pleased to state:

(a) whether there is any proposal to increase the allowances to Legislators;

(b) if so, the particulars thereof; and

(c) whether there is also any proposal to provide personal staff, a steno-typist and attender to the Members?

A.- (a) No, Sir.

(b) Does not arise.

(c) No, Sir.

## A.P.P.S.C. ADVERTISEMENT FOR THE POSTS OF V.D.Os.

5-

61-Q.- Sri D. Siva Rama Raju:- Will the Minister for Panchayati Raj and Rural Development be pleased to state:

(a) whether it is a fact that an advertisement No. 85/89 was published in the papers by the Andhra Pradesh Public Service Commission calling for applications for the posts of Village Development Officers; and

(b) if so, whether it is also a fact that applications of some qualified candidates have been rejected even at the stage of receiving them?

A.- (a) and (b) The Andhra Pradesh Public Service Commission has issued a notification for limited recruitment inviting applications for the posts of Village Development Officers in Adv. No. 8/89. The last date for submission of applications to the Commission was 30-11-1989. Subsequently the Commission has issued an addendum on 20-11-1989 to the said advertisement with the breakup of vacancies zone-wise and sex-wise etc., and specifically mentioned that the vacancies are for Scheduled Tribes only. The applications of the candidates belonging to other Communities except the applications of Scheduled Tribe Community candidates have not been considered. Accordingly the applications of other candidates have been rejected.

## TANK ON MUTYALAVAGU IN NIZAMABAD DISTRICT

6-

129-Q.- Sri S. Santosh Reddy: Will the Minister for Panchayati Raj and Rural Development be pleased to state:

(a) whether it is a fact that survey has been conducted for the construction of a tank on Mutyalavagu at Vonnujipet Village, Sirkonda (M), Nizamabad District;

(b) if so, the reasons for delay; and

(c) whether there is any proposal with Government to take up the construction of the said tank atleast now?

A.- (a) Yes, Sir.

(b) and (c) The proposal for formation of a reservoir involves submergence of forest land for which the clearance of Government of India is required. After receipt of forest clearance from Government of India the scheme is proposed to be taken up. And alternative scheme avoiding the forest area is also under investigation.

## DRINKING WATER SCHEMES IN VILLAGES

7-

866-Q.- Smt. G. Aruna:- Will the Minister for Panchayati Raj and Rural Development be pleased to state:

(a) whehter there is any proposal to increase the amount for implementation of the drinking water schemes in villages; and

(b) if so, the additional amount that will be sanctioned to Chittoor District?

A.- (a) There is a proposal to increase the existing provision of Rs. 26.00 Crores to Rs. 29.50 Crores during

1990-91 for implementation of the drinking water schemes in villages.

(b) for the year 1990-91, the amount that is likely to be allocated may be in the order of Rs. 88.00 lakhs under M.N.P. and equal amount under A.R.P. and the exact amount would be known after the finalisation of plan provisions and allocations under each of the sector.

**SALARIES TO PAID SECRETARIES IN SINGLE WINDOW CORPORATIONS**

8-

315-Q.- Smt. G. Aruna:- Will the Minister for Co-operation be pleased to state:

(a) whether the salaries of the Paid Secretaries working in the Single Window Corporations at present are paid from the amount of recoveries made by the Single Windows; and

(b) whether the Government will take steps to change this method?

A.- (a) The salaries of the Paid Secretaries working in the Primary Agricultural Co-operative Societies are paid from the funds of the Societies and not from the recoveries.

(b) Does not arise.

**TURMERIC RESEARCH CENTRE AT ARMUR**

9-

131-Q.- Sarvasri S. Santhosh Reddy and K.R.Suresh Reddy:- Will the Minister for Agriculture be pleased to state:

(a) whether there is any proposal to establish a Turmeric Research Centre at Armur, Nizamabad District; and

(b) if so, the time by which it is likely to be established?

A.-(a) No, Sir. During VII Plan period, the I.C.A.R. has sanctioned a new centre on Turmeric at Regional Agricultural Research Station, Jagtial in Karimnagar District which is functioning at Jagtial, Karimnagar District from 1986-1987 onwards.

(b) Does not arise.

IMPORT OF PESTICIDES

10-

258-Q.- Sri V. Rambhupal Chowdary:- Will the Minister for Agriculture be pleased to state:

(a) whether it is a fact that the State Government is proposing to import the pesticides and insecticides for supply to the Agriculturists; and

(b) if so, for what crops the imported Pesticides and Insecticides are interded?

A.- (a) Yes, Sir.

(b) The import of Lannate . 24 is meant for application on Cotton Crop in Andhra Pradesh.

220 K.V. SECOND CIRCUIT LINE BETWEEN SRISAILAM AND GOOTY

11-

227-Q.- Sri V. Rambhupal Chowdary:- Will the Minister for Finance and Power be pleased to state:

(a) whether there is any proposal to install 220 K.V. Second Circuit line between Srisailam and Gooty; and

(b) if so, the progress achieved so far?

A.- (a) Yes, Sir. There is a proposal to string the Second Circuit on the 220 K.V. line between Srisailam and Gooty.

| | | |
|---|---|---|
| (b) Total line length to be strung | : | 110 KM |
| Work completed as on 31-1-90 | : | 23 KM |
| Balance work to be done (under progress) | : | 87 KM |

## MEDICAL COLLEGE IN NIZAMABAD DISTRICT

12-

105-Q.- Sarvasri S. Santhosh Reddy and Md. Ali Shabbir:- Will the Minister for Roads and Buildings be pleased to state:

(a) whether the Government issued notification to start the Medical College in Nizamabad District in 1988-1989 academic year; and

(b) if so, when it will be started?

A.- (a) No, Sir.

(b) Does not arise.

## BYEPASS ROAD CONNECTING TIRUPATI-CHITTOOR ROAD WITH CHITTOOR-BANGALORE ROAD

13-

305-Q.- Smt. G. Aruna: Will the Minister for Roads and Buildings be pleased to state:-

(a) whether the Government has decided to construct a byepass road connecting the Tirupati-Chittoor road with the Chittoor-Bangalore road; and

(b) if so, the length of said Road in K.Ms.?

A.- (a) The work of byepass road connecting Chittoor-Cuddapah, Kurnool road (i.e., Chittoor-Tirupati road) and Chittoor-Aragonda road is in progress. The byepass road connecting Chittoor-Aragonda road and Chittoor-Bangalore road is proposed under C.R.F. programme and approval of Government of India is awaited.

(b) The length of Byepass connecting Chittoor-Cuddapah-Kurnool road (i.e., Chittoor-Tirupati road) and Chittoor-Aragonda road is 4.56 Kms. The length of the proposed byepass under C.R.F. programme connecting Chittoor-Aragonda road and Chittoor-Bangalore road is about 5.00 Kms. Thus the total length of this road is 9.56 Kms.

## SHIFTING OF MEDICAL UNIVERSITY FROM VIJAYAWADA

14-

323-(D)-Q.- Sri Devineni Rajasekhar: Will the Minister for Roads and Buildings pleased to state:-

whether there is any proposal with the Government to shift the Andhra Pradesh Health and Medical University from Vijayawada?

A.- No, Sir.

## VAYUDOOT SERVICE TO KURNOOL

15-

217-Q.- Sri V. Rambhupal Chowdary:- Will the Minister for Transport be pleased to state:

(a) whether the State Government has sent any proposal to the Central Government to introduce Vayudoot Service to Kurnool; and

(b) if so, what is the present position of this scheme?

A.- (a) Yes, Sir.

(b) M/s. Vayudoot, New Delhi has informed that due to shortage of aircraft capacity in Vayudoot and constraint of resources, it is not possible to run Vayudoot service to Kurnool Town in the immediate future.

## NEW RAILWAY LINE CONNECTING RAMAGUNDAM AND KAMAREDDY

16-

290-Q.- Sri Ch. Vidyasagar Rao:- Will the Minister for Transport be pleased to state:

(a) whether a new Railway line proposed to lay in Karimnagar District connecting Ramagundam R.S. and Kamareddy R.S.; and

(b) if so, the steps taken by the Government to expedite the work?

A.- (a) A preliminary Engineering Survey for laying new M.G. Line from Kamareddy-Karimnagar was conducted in the year 1982. The estimated cost then was Rs. 28,26,881. However, this project was postponed to a later date. Subsequently, updating of Engineering-cum-Traffic Survey was conducted for a new B.G. Railway line from Ramagundam to Nizamabad by the South-Central Railway during 1985. The Survey Report shows 3 alternative alignments (1) Ramagundam-Nizamabad, (2) Peddapalli - Karimnagar - Jagtial - Nizamabad, (3) Uppal - Karimnagar-Jagtial-Nizamabad. The 3 alignments fall entirely in Karimnagar and Nizamabad Districts. The Survey Report was sent to Railway Board during March, 1985. However the Railway Board have shelved the Project in view of severe constraint of resources, and un-remunerativeness of the project.

(b) In view of the reasons mentioned in (a) above, no action could be taken by State Government.

## SALIHUNDAM, BARUA IN SRIKAKULAM DISTRICT AS TOURIST CENTRES

17-

28-Q.-Sarvasri K.Yerrannaiud, G.S.S.Sivaji and A.Madhava Reddy: Will the Minister for Labour, Employment and Tourism be pleased to state:

whether there is any proposal to develop 'Salihundam, Barua' in Srikakulam District as Tourist Centres?

A.- The Task Force Committee on Buddhist Centres constituted by the Government of India has recommended inclusion of 'Salihundam' in Phase II for development of Tourism infrastructure as mentioned below:

(1) Upgradation and widening of Srikakulam - Salihundam road.

(2) Setting up of a kiosk to serve snacks and beverages to tourists.

(3) Public conveniences near the monuments.

In this connection, State Tourism Department already sent the following proposals for sanction to the Tourism Department, Government of India and their reply is awaited.

| | Rs. in lakhs |
|---|---|
| (a) Widening of road from Srikakulam - Salihundam | 160.00 |
| (b) Construction of 8 room Guest Houses and purchase of mini buses and car for tourists | 160.50 |
| (c) Other facilities to be provided by Archaeological Survey of India | 3.00 |

With regard to development of Barua as Tourist Centre, State Government have sanctioned Rs. 5.00 lakhs for construction of Tourist Rest House comprising of four suites, two dormitaries and Restaurant at Barua and action is being taken to commence the work.

**INCLUSION OF DAMALA AND PONDARA CASTES IN B.Cs.**

18-

33-Q.- Sarvasri K. Yerrannaidu and G.S.S. Sivaji:- Will the Minister for Social Welfare be pleased to state:

(a) whether representations have been received by the Government for inclusion of the 'Damala' and 'Pondara' castes in the list of Backward Classes; and

(b) if so, the steps taken in this regard?

A.- (a) Yes, Sir.

(b) It has been decided that the representations for inclusion of these two communities in the list of Backward Classes are to be referred to the new Backward Class Commission for its consideration as and when it is constituted.

**LOSSES IN GIRIJAN CORPORATION**

19-

428-Q.- Sarvasri K. Yerrannaidu, G.S.S. Sivaji and Ch. Ramachandra Rao:- Will the Minister for Social Welfare be pleased to state:-

(a) whether it is a fact that the Girijan Corporation is running on losses; and

(b) if so, the action taken to minimise the losses?

A.- (a) No, Sir.

(b) Does not arise.

INCENTIVE FOR INTER-CASTE MARRIAGE IN SIRICILLA

20-

582-Q.- Sarvasri Baddam Bal Reddy, V. Jayapal and R. Ravindranath Reddy:- Will the Minister for Social Welfare be pleased to state:

(a) whether it is a fact that Samala Ravinder caste Padmashali and Dasari Sridevi caste Harijan have solmanised inter-caste marriage in the month of October, 1987 in Siricilla Police Station in presence of the S.I. and others; and

(b) if so, whether any assistance was provided to them so far?

A.- (a) Yes, Sir.

(b) An incentive award of Rs. 1000 was sanctioned on 22-3-1989.

Mr. Speaker:- The questions and answers are over.

సభా కార్యక్రమము

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, మేము ఎడ్జర్న్మెంట్ మోషన్ యిచ్చాము. ఇది చాలా ముఖ్యమైన యిష్యూ.

Mr. Speaker:- Let us do business to-day. I want to emphasise to all of you that we are not completing the agenda daily.

శ్రీ జి. నాగిరెడ్డి (ధర్మవరం):- అధ్యక్షా, గత నెల రోజులుగా తాడిపత్రి పట్టణం లోను, పరిసర ప్రాంతాలలోను ప్రజలు భయం నీడలో బ్రతుకుతున్నారు. మంత్రి వర్యులు జె.సి. దివాకరరెడ్డిగారి తమ్ముడు ప్రభాకరరెడ్డిగారు.....

మిస్టర్ స్పీకర్:- పేర్లు మెన్షన్ చేయకుండా సబ్జెక్టు ఏమిటో చెప్పండి.

శ్రీ జి. నాగిరెడ్డి:- అధ్యక్షా, పేర్లు చెప్పకపోతే వాస్తవాలు బయటకురావు. అధ్యక్షా, తాడిపత్రి మునిసిపల్ ఛైర్మన్‌గారు 500 మంది సాయుధులను తీసుకొని, తాడిపత్రి తాలూకాలో తిరుగుతూ.....

Mr. Speaker:- You put some question or some such thing. I am sorry, it is not a matter to be raised during zero hour. You give some other motion, I will consider.

శ్రీ జి. నాగిరెడ్డి:- అధ్యక్షా, దయచేసి మీరు నేను చెప్పేది వినండి. విన్న తరువాత రిజెక్టు చేయండి.

మిస్టర్ స్పీకర్:- మీరు ఏద్కైనా అదర్ మోషన్ యివ్వండి. నేను కన్సిడర్ చేస్తాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, మా అభిప్రాయాలను చెప్పుకోనివ్వకపోతే ఎట్లా? ఒక్క నిముషం టైమ్ యివ్వండి. అక్కడ తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేసిన నాగిరెడ్డిని కిడ్నాప్ చేశారు.

Mr. Speaker:- This is not a subject to be raised during zero hour.

శ్రీ జి. నాగిరెడ్డి:- మూడు రోజుల నుండి శ్రీ నాగిరెడ్డి కనిపించడం లేదు. ఎక్కడ వున్నాడో తెలియదు. అతనియొక్క స్టోన్ పాలిషింగ్ యూనిట్స్‌ను ధ్వంసం చేశారు. పరిస్థితి తీవ్రంగా, ఉద్రిక్తంగా వుంది. రైతులు హార్వెస్టు చేసుకోలేని పరిస్థితి అక్కడ నెలకొని వుంది. ఇటువంటి పరిస్థితుల్లో మీరు ఎలా చేయకపోతే ఎలా? అంతకు ముందు నాగిరెడ్డి కొడుకును కూడా పోలీసులు కిడ్నాప్ చేశారు. మెజిస్ట్రేట్ హోదాలో జిల్లా కలెక్టరుగారు జోక్యం చేసుకున్న తరువాత అతని కొడుకును తెచ్చి యివ్వడం జరిగింది. ఎంతోమంది పేద కార్మికులు ఉపాధి లేక వెళ్ళిపోతున్నారు. మీరు సభను వాయిదా వేసి, ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఎలా చేయవలసిందిగా కోరుతున్నాను.

Mr. Speaker:- If a motion is given already, I will consider. I have to pass orders.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఎడ్జర్న్‌మెంట్ మోషన్ అందరం కలిసి యిచ్చాము. They have already tabled adjournment motion. It is a serious issue. A person is kidnapped and his whereabouts are not known.

Mr. Speaker:- I have to pass orders.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మేము రిక్వెస్టు చేస్తున్నాము సర్. మీరు తరువాత ఆర్డర్ పాస్ చేయండి.

Sri D.K. Samarasimha Reddy:- I am on a point of order. I invite your attention to rule 67. Hon. Members have every right to move a subject by putting a motion under rule 304 or 74 or he has got an authority also.....

Mr. Speaker:- May I request you stop for a while. Mr. Nagi Reddy has raised an issue and I told him that this is not a matter for zero hour. At the same time, they drew my attention to the notice they have given. I went to the next Member. So, I request you to leave it at that.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఇది శాంతి భద్రతలకు సంబంధించిన సమస్య. దయచేసి మేము చెప్పేది వినాలి. శాంతి భద్రతలు పదేపదే ఉల్లంఘించబడుతున్నాయి. గత సారి ఎలక్షన్స్‌లో కంటెస్ట్ చేసిన అభ్యర్థి ప్రాణాలకు ముప్పు ఏర్పడినందున దయతో తీర్మానాన్ని ఆమోదించాలి. ఆ సీరియస్‌నెస్‌ని దృష్టిలో పెట్టుకొని, అతడు ఎక్కడున్నాడు, బ్రతికే ఉన్నాడా? హత్య కావించబడినాడా? - అతడి ప్రాపర్టీస్ లూటీ చేశారని తెలిసింది. ఈ విషయాలన్నీ తెలుసుకోడానికి వాయిదా తీర్మానాన్ని చేపట్టాలని కోరుతున్నాను.

Mr. Speaker:- Meet me in the Chamber. I must read it to pass my order.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, నేను కూడా అదే సబ్జెక్ట్ మీద సంతకం చేశాను. పరిస్థితి చాలా తీవ్రంగా ఉంది. ఆయన ఆస్తులు ధ్వంసం చేయడమే కాకుండా, అతడిని కిడ్‌నాప్ చేశారు. చంపేసారేమోనని అతడి బంధువులు ఆందోళన చెందుతున్నారు. సీరియస్‌నెస్‌ని దృష్టిలో పెట్టుకుని, సభను వాయిదా వేసి, చర్చకు అవకాశం కల్పించండి.

మిస్టర్ స్పీకర్:- ఛేంబర్‌లో కలవండి. I will look into that, and pass appropriate orders.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఛేంబర్‌లో కలిసిన తరువాత, కన్సల్ట్ చేసిన తరువాత అన్నారు. కానీ ఈ ప్రొసీడింగ్స్ ఆపి, వెంటనే దీనిని తీసుకోవాలి. ఒక వ్యక్తి అసలు బ్రతికున్నాడో లేదో అనే విషయాన్ని తెలుసుకోవడంలో ప్రభుత్వానికి తప్పని సరిగా బాధ్యత వహించవలసిన విషయం.

మిస్టర్ స్పీకర్:- దీనిపై సాధ్యమైనంత త్వరగా అవకాశం కల్పిస్తాను. ఈ సమస్యను వదిలేయండి. Please co-operate. All the matters under Rule 304 and 74 are accumulated.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, మేము మీతో కోఆపరేట్ చెయ్యకపోవడం అనేది లేదు. ఎప్పుడూ చేస్తాము. కానీ మీరు కూడా అప్పుడప్పుడు మాతో కూడా కోఆపరేట్ చేయాల్సిన అవసరం ఉంటుందని రిక్వెస్ట్ చేస్తున్నాను. గత ఎన్నికలలో పోటీ చేసిన ఒక వ్యక్తిని కిడ్‌నాప్ చేసారు. అతడు అసలు బ్రతికి ఉన్నాడో లేడో తెలియని పరిస్థితి. ఇంత ఆందోళనగా ఉంది. శాంతి భద్రతలకు ఇబ్బందిగా ఉంది. దీనిపై అవకాశం ఇవ్వకపోతే ఎట్లా? ప్రజలు మమ్మలిని ఎన్నుకున్నది ఇక్కడ మాట్లాడడానికి. ఛేంబర్‌లో మాట్లాడడానికి కాదు. ఏది క్కడ మాట్లాడాలో మాకు తెలుసు. శాంతి భద్రతలకు చాలా క్లిష్టపరిస్థితి

ఏర్పడింది. ఆ వ్యక్తి చనిపోయాడా, బ్రతికున్నాడా అనేది కూడా తెలియడం లేదు. ఛేంబర్‌లో మాట్లాడదాము అంటే ఎట్లా? ప్రాణాపాయస్థితిలో గల ఒక వ్యక్తిని కాపాడవలసిన అవసరం లేదా? దయచేసి ఒక మనిషి ప్రాణాన్ని కాపాడండి. చస్తున్నాడు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, శాసనసభకు పోటీ చేసిన అభ్యర్థి కిడ్నాప్ చెయ్యబడి, చచ్చాడో లేదో కూడా తెలియని పరిస్థితి. ప్రభుత్వం జోక్యం చేసుకుని ముందు ఆ మనిషిని బ్రతికించండి.

Mr. Speaker:- After going to my Chambers, I will pass appropriate orders.

Sri D.K. Samarasimha Reddy:- Sir, I may be pardoned for interrupting. With your permission, I would like to say something. I am not goint into the merits or anything else. The Hon. Members have expressed their intention or their apprehension to find out about the existence of a particular person. Actually, according to the information that I have he has been released on anticipatory bail on 20th of this month. He is very much there. He met the Superintendent of Police also there. His existence is very much there.

(Interruptions)

There is nothing to.....

(Interruptions)

మిస్టర్ స్పీకర్:- దయచేసి కూర్చోండి. రూల్ 304, రూల్ 74 క్రింద ముఖ్యమైన విషయాలు అన్నీ ఎక్యుములేట్ అయినాయి.

شری ابراہیم بن عبداللہ مسقطی:- جناب اسپیکر صاحب۔ اولڈ سٹی کے اندر ۲ روز سے لائیٹ نہیں ہے۔ منسٹر صاحب کہتے ہیں کہ صبح ایک گھنٹہ اور شام میں ایک گھنٹہ لائیٹ بند کیا جائیگا۔ طلباء کے امتحانات چل رہے ہیں یاقوت پورہ اور باغ جہاں آرا میں لائیٹ رات تمام بند تھی فون کرنے کے بعد بھی کوئی فون اٹھانے والا نہیں ہے۔ سارا اولڈ سٹی میں اندھیرا ہی اندھیرا ہے۔ میں منسٹر صاحب کی توجہ اس طرف مبذول کرواتا ہوں۔

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, గౌరవ సభ్యులు మొన్న కూడా ఒక సందర్భంలో మాట్లాడుతూ పవిత్రమైన రోజులలో విద్యుచ్ఛక్తి లేకపోతే ఇబ్బంది అన్నారు అనాడే రిటెన్‌గా కూడా ఎలక్ట్రిసిటీ బోర్డుకు రంజాన్ సందర్భంగా కరెంటు.....

శ్రీ ఇబ్రిహీం-బిన్-అబ్దుల్లా మస్కతి (యాకుత్‌పురా):- రంజాన్ కాదు. ముందు పిల్లలు చదువుకోడానికి ఇబ్బంది పడుతున్నారు. రాత్రి లైట్స్ లేవు. ఓల్డ్ సిటీ అంతా డార్క్‌లో ఉంది. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా లైట్స్ ఉండేలా చేయాలి. దీని గురించి చెప్పమనండి.

శ్రీ కె. రోశయ్య:- రాష్ట్రం మొత్తం మీద పరీక్షలు ఆరంభమయినాయి. విద్యార్థులకు చదువుకోడానికి ఆస్కారం కల్పించడానికి, వారికి అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలని బోర్డుకు ఆదేశాలు రిటెన్‌గా కూడా ఇచ్చాము ఈ రోజే మళ్లీ పిలిచి వారితో మాట్లాడతాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, మా వాయిదా తీర్మానం గురించి చెప్పండి అక్కడ లా అండ్ ఆర్డర్ బ్రేక్ అయింది. చాలా సీరియస్ ఇష్యూ.

శ్రీ డి. శివరామరాజు:- ఇది ఎలవ్ చెయ్యరా?

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:- మనిషి ప్రాణాలు లెక్కలేవా?

మిస్టర్ స్పీకర్:- మీరు కోఆపరేట్ చెయ్యడం లేదు. అగ్రిమెంట్‌కు స్టికాన్' అయి ఉండాలి. ప్లీజ్ కూర్చోండి.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, తాడిపత్రి పోలీస్ స్టేషన్ ఎదురుగా రామిరెడ్డి అనే వ్యక్తిని 5వ తేదీన హత్య చేశారు. దానిలో ధర్మవరం ఎం.ఎల్.ఏ. బంధు వయిన నాగిరెడ్డి ఈ కేసులో ముద్దాయిగా ఉన్నారు. ఆయన తెలుగుదేశం పార్టీ తరఫున తాడిపత్రి నియోజకవర్గం అభ్యర్థిగా నిలబడి ఉన్నారు. ఆయన మర్డర్ చేయించారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:- తప్పుడు కేసులు పెట్టించారు.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- వారు మాట్లాడేటప్పుడు సభలో ఉన్న వ్యక్తికి సంబంధించి చెప్పారు. నేను అక్కడ ముద్దాయి విషయం చెప్పాను. ఆయన ధర్మవరం ఎం.ఎల్.ఏ. బంధువు. దాని గురించి రూల్ 304 క్రింద నోటీసు ఇచ్చాము.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, రూల్ 304 గురించి అడిగారు. వచ్చిన తరువాత తప్పకుండా చెబుతాము.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- పోస్ట్‌పోన్‌మెంట్‌కి బాధ్యత ప్రతిపక్షం వారె కానీ మేము కాదు. ప్రతిరోజూ రూల్ 304 క్రింద విషయాలు వాయిదా వేయబడుతున్నాయంటే కారణం వారే.

మిస్టర్ స్పీకర్:- 'ఎనీ 304 ఈజ్ దేర్, ఐ విల్ కన్సిడర్'.

30 శ్రీ పి. సుధీర్ కుమార్ (మలక్‌పేట):- అధ్యక్షా, నేను ఒక శాసన సభ్యుడినిగానే గాక, రాష్ట్ర యువజన కాంగ్రెసు అధ్యక్షునిగా కూడా ఉన్నాను. అయితే గత సంవత్సరం ఇదే నెలలో శాసన సభ యువజన కాంగ్రెసు కార్యకర్తలకు 30 రోజులపాటు జైలు శిక్ష విధించడం జరిగింది. దానికి విరుద్ధంగా సుప్రీంకోర్టు ధర్మాసనం నుంచి న్యాయ విచారణ జరిగింది. దానిలో అప్పటి స్పీకర్ నారాయణరావుగారికి అప్పుడు నోటీసు పంపడం జరిగింది. పర్సనల్‌గా ఒక నోటీసు పంపించడం జరిగింది. నేను నిన్న జరిగిన 'జీరో' అవర్‌లో లేను. నిన్న ఉదయమే ఊరి నుండి రావడం జరిగింది. రాత్రి పేపర్ చదివాను. పేపర్లో ఒక స్టేట్‌మెంట్ - నారాయణరావుగారికి ఈ ప్రభుత్వం పూర్తి సహకారం ఇస్తామని ఉంది. అయితే నేను మీ ద్వారా, సభ ద్వారా ముఖ్యమంత్రిగారికి అపీల్ చేసుకొంటున్నాను. ఈ కేసులో వ్యక్తిగతంగా ఒక మాజీ స్పీకర్‌కు నోటీసు వచ్చింది కనుక దీనిలో ప్రభుత్వం ఇన్వాల్వ్ కావద్దనీ, నారాయణరావుగారికి ఎలాంటి మద్దతు ఇవ్వవద్దనీ మనవి చేసుకొంటున్నాను.

(టి.డి.పి. గౌ. సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- వారికి జీరో అవర్‌లో అడిగే అధికారం ఉంది. మధ్యలో ఇంటరప్షన్ ఎలా? ముందు ఆయనను చెప్పనివ్వండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఇప్పుడు గౌరవ సభ్యులు చెప్పిన దానిని విన్న తరువాత ఒకటి మనవి చేస్తున్నాను. దీనికి సమాధానం నిన్ననే శాసనసభలో వివరంగా చెప్పడం జరిగింది. It is not the individual that matters for the Government, it is the question of institution, that matters. Definitely, we will protect the dignity of the House. It is our bounden duty to protect the institution.

శ్రీ కె. లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, టోటల్ మెజారిటీ ఉందని ఒక పార్టీ కక్షతో ఇష్టమయిన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. గతంలో శ్రీమతి ఇందిరా గాంధీ.....

మిస్టర్ స్పీకర్:- నో నేను మిమ్ములను ఎలౌ చేయడం లేదు. జీరో అవర్‌లో ఏదయినా ముఖ్యమయిన సమస్య ఉన్నప్పుడు మాత్రమే చెప్పాలి.

శ్రీ కె. లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, దయచేసి రెండు నిముషాలు అవకాశం ఇవ్వండి. శ్రీమతి ఇందిరాగాంధీగారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు జరిగిన వాటికి జనతా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏరకమయిన చర్యలూ తీసుకోలేదు. మీరు కూడా అర్థం చేసుకోండి. ఆరోజున అన్యాయంగా అనేకమంది బలైపోయారని చెప్పినప్పుడు

ఇప్పటి ముఖ్యమంత్రిగారు కానీ గతంలో ముఖ్యమంత్రిగారు కానీ ఎవరయినా ఆ స్థానంలో ఉంటే తప్పులు చేసినా.....

Mr. Speaker:- It is subjudice. This matter is before the Court.

శ్రీ డి. శ్రీనివాస్ (నిజామాబాద్):- అధ్యక్షా, ఈ రాష్ట్రంలో గత ప్రభుత్వం యొక్క దయవల్ల ఈ మొత్తం దేశంలోని ఆంధ్ర రాష్ట్రంలో అన్ని రాష్ట్రాలలో కంటె ఎక్కువగా పెట్రోలు ధర ఉన్న ఘనత ఉంది. ఈ మధ్యనే కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెటు బట్టి ఇంకా పెట్రోలు, డీజిల్ ధర పెరిగింది కాబట్టి కామన్ మ్యాన్‌కు ఇబ్బందిగా ఉంది. వ్యవసాయదారులకు ఇబ్బందిగా ఉంది. కనుక అధ్యక్షా, మీ ద్వారా ఈ సభ ఒక రిజల్యూషన్ మూవ్ చేసి పెట్రోలు, డీజిల్ ధరలను తగ్గించడానికి ప్రయత్నం చేయమని కోరుతున్నాను.

Mr. Speaker:- We take steps under the Rules. Now Zero Hour is over.

(Interruptions)

I will consider, if any motion is given by you.

I am calling 304.

(Interruptions)

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, ఒక మనిషి తెలుగుదేశం పార్టీ టికెట్ మీద పోటీ చేసిన పాపానికి ఈరోజు కిడ్నాప్ చేయబడి చంపబడ్డాడో, బ్రతికి ఉన్నాడో ఎక్కడ ఉన్నాడో,

Mr. Speaker:- The Minister has already replied, that he is alive.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- దయచేసి మమ్ములను చెప్పనివ్వండి.

Mr. Speaker:- I will give you a chance on another occasion. Your right has gone. It is my concession to allow you to speak. Now I am not allowing. Within one hour, nothing is going to happen. I will pass orders within one hour.

(Interruptions)

I do not allow further discussion.

(Interruptions)

Nothing will go on record.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- ఒక మనిషి చంపబడ్డాడనికానీ, ఏ సమాచారం తెలియక....

మిస్టర్ స్పీకర్:- ఈ సబ్జక్టు తమరు చెప్పారు. మినిస్టరుగారు కూడా బ్రతికి ఉన్నాడని చెప్పారు. అప్రాప్రియేట్ టైంలో అడ్జర్న్‌మెంటు మోషన్ వస్తుంది.

(టి.డి.పి. గౌ. సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- నథింగ్ విల్ గో ఆన్ రికార్డ్.

శ్రీ డి. సమరసింహారెడ్డి:- గౌరవ సభ్యులు దయచేసి వారి స్థానాల్లో వారు కూర్చుంటే బాగుంటుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు హౌసులో ఉన్నారు. ఒక్క 10, 15 నిముషాలలో వారు కావాలంటే టెలెక్స్ మెసేజ్ ద్వారాగానీ, వైర్‌లెస్ మెసేజ్ ద్వారా కానీ సమాచారం తెప్పించుకోవచ్చు. మేము ఆందోళన చెందుతున్నాము తప్ప వేరే విధంగా భావించడం లేదు. ఈ హౌస్ అయ్యేలోపు విషయం చెప్పండి. కిడ్‌నాప్ చేయబడ్డాడు. బ్రతికి ఉన్నాడా? చచ్చాడా? అతని ప్రాపర్టీ కూడా లూటీ చేసారు. సి.ఎం. గారిని చెప్ప మనండి. యాంటిసిపేటరీ బెయిల్ యిచ్చారని మంత్రిగారు చెప్పారు. హౌసు నడవడానికి అభ్యంతరం లేదు కానీ వారు ఒక గంట తరువాత అయినా చెప్పవచ్చు. తెలుసుకోవడం 10 నిముషాలలో అయిపోతుంది. Let us have some understanding. మంత్రి గారు మొన్న యాంటిసిపేటరీ బెయిల్ ఇచ్చామన్నారు. నిన్న ఇది జరిగింది. తెలిసింది. దయ చేసి ఎంక్వయిరీ చేసి చెప్పండి. మేము సాటిస్‌ఫై అవుతాము. లేకపోతే అడ్జర్న్‌మెంటు మోషన్‌కు అవకాశం ఇవ్వాలి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు 20వ తేదీన జరిగిన సంగతి చెప్పారు కానీ, 21వ తేదీ కిడ్‌నాప్ జరిగింది. సమస్య అర్థం చేసుకోండి. బ్రతికి ఉన్నాడా, చచ్చిపోయాడా, అతి ప్రమాదం ఉన్న పరిస్థితిని గమనించండి. సమాచారం తెప్పించుకోవడానికి ప్రభుత్వానికి అవకాశం ఉంది. కనీసం ఆ రకమయిన ఆన్సర్ ఇవ్వమని కోరుతున్నాను. ఏ పరిస్థితులో ఉన్నాడు అన్నది తెలియాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు చెప్పారు. అధ్యక్షా, వనవర్ తరువాత అడ్జర్న్‌మెంటు మోషన్ మీద రూలింగు ఇస్తామూ అన్నారు. అంతలోపు గౌరవ ముఖ్య మంత్రిగారు నాగిరెడ్డి బ్రతికి ఉన్నాడా, చచ్చిపోయాడా అన్న విషయం తెలుసుకోవచ్చు. కిడ్‌నాప్‌కు గురయ్యాడు. ఆయన ఇల్లు కూడా ధ్వంసం చేసారు. లక్షల ఆస్తి పోయింది. అక్కడ లా అండ్ ఆర్డర్ సిట్యుయేషన్ చాలా డిటీరియంట్ అయిపోయింది. గౌరవ మంత్రి గారు యాంటిసిపేటరీ బెయిల్ దొరికింది అన్నారు. ఆ అవకాశం తీసుకొని కిడ్‌నాప్ చేసారు. అతను సేఫ్‌గా ఉన్నాడు, అతని రక్షణకు కావలసిన చర్యలు తీసుకొంటున్నాము అన్న విషయం సమరసింహారెడ్డిగారు చెప్పలేదు. కాబట్టి చచ్చిపోయాడనే అనుమానం బలపడు తోంది. కనుక ఇన్ఫర్మేషన్ తీసుకొని చెప్పాలి.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, గౌరవ మంత్రి సమరసింహారెడ్డిగారు సెలవిచ్చారు- యాంటిసిపేటరీ బేల్ మీద 20వ తేదీనాడు వదిలిపెట్టారని - దానితోపాటు ఏమీ జరుగలేదని ఆయన క్షేమంగా వున్నారని చెబితే డిస్కషను అవసరం లేదు. అది వారికి తెలిసినట్లుగా లేదు. బేల్ మీద వదిలిపెట్టిన సమాచారము మాత్రము వారి వద్ద వుంది. దానిని వారు చెప్పారు. ఇది నిన్ననే జరిగిన విషయం. వాస్తవంగా ముఖ్యమైనటువంటి మనిషి ప్రాణాలు అపాయంలో వున్నప్పుడు, యిబ్బందిలో వున్నప్పుడు తెలుసుకొని కనీసం యీ సభకు తెలియజేస్తే బాగుంటుంది. అది సరైన సాంప్రదాయంగా వుంటుంది.

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, మేము యింత ఆందోళన చెందడానికి కారణం - గతసారి శాసనసభలో, యిప్పుడు శాసనసభ వ్యవహారాల మంత్రిగా వున్న శ్రీ సమరసింహా రెడ్డిగారు యిటువంటి సమస్యనే తీసుకువచ్చినప్పుడు, సభ పట్టించుకోకపోతే, తెల్లవారే సరికి ఆ మనిషి చంపబడ్డాడు. అలాంటి తీవ్ర ప్రమాదం వుంది. అందుకని పెద్దలు నాగేశ్వరరావుగారు చెప్పినట్లుగా, ముఖ్యమంత్రిగారు గంట తరువాత సమాచారము తెప్పించుకొని బ్రతికి వున్నాడా లేదా అనేది ఒకటి, - రెండవది, ఆస్తులు నాశనం అయి పోయినవి, మూడవది, 500 మంది సాయుధులు వుండి భీభత్సం చేస్తున్నారు. ఆ ఒక్క గ్రామంలోనే కాకుండా చుట్టుప్రక్కల గ్రామాల్లో భీభత్సం చేస్తున్నారు, ప్రశాంత పరి స్థితులను నెలకొల్పడానికి చర్య తీసుకోవడం, యీ మూడు అంశాల మీద చెప్పాలని కోరు తున్నాను.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:- అధ్యక్షా, నిన్న పంపించిన వైర్‌లెస్ మెస్సేజ్ యీ రోజు ఉదయం ముట్టింది. దానిలో ".... The immediate provocation is that Mr. D. Nagi Reddy who is an accused in the attempt of murder case against Vaikunta Prasad Naidu, a Congress man, was granted anticipatory bail on 20-3-1990. The situation is peaceful.." దాని తరువాత గౌరవ సభ్యులు చెప్పినటువంటి మాటను బట్టి - ఐ.జి.-లా అండ్ ఆర్డరు, ప్రక్కన వుంటే చెప్పాను, యిన్‌స్ట్రక్షన్సు యిచ్చాను. He has contacted, S.P. Anantapur, on telephone. మిస్టరు నాగిరెడ్డి, నిన్ననే ఆయనతో కలిసినట్లు, క్షేమంగా వున్నట్లు తెలిసింది. కానీ ఇప్పటికి కూడ క్షేమంగా వున్నాడా దానిని తెలుసుకొని, అతని క్షేమం, భద్రతలు కాపాడడానికి ప్రత్యేకమైనటువంటి ఏర్పాట్లు చేయాలని చెప్పాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, మా వద్ద కొంత యిన్ఫర్మేషన్ వుంది. చెబుతాము.

Mr. Speaker:- The Hon'ble Chief Minister has assured that he will get the information.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- మా ఆవేదనను చెప్పనీయండి.

మిస్టర్ స్పీకర్:- ఆవేదన అందరికి వుంది. దయచేసి కూర్చోండి.

శ్రీ ఎం· రఘుమారెడ్డి:- ఒక్క అవకాశం యివ్వండి·

మిస్టర్ స్పీకర్:- మీరు యీ విధంగా చేయడం న్యాయం కాదు· ఆవేదనను ముఖ్య మంత్రిగారు కూడ వెలిబుచ్చారు· దాని యిన్ఫర్మేషను రానీయండి· ఆయన బ్రతికి వుండా లని అందరి కోరిక·

(ఇంటరప్షన్స్)

ఇట్లా యింటరప్ట్ అయి ప్రొసీడింగ్సును స్టాల్ చేస్తే, నష్టపోయేది మీరే· పంచాయతీరాజ్ మినిస్టరుగారు స్టేట్‌మెంట్ యివ్వడానికి పర్మిషను యిచ్చాను·

(ఉప సభాపతి అధ్యక్షా స్థానములో వున్నారు)

## పంచాయతీరాజ్ శాఖ మంత్రి చేసిన ప్రకటన

## జిల్లా ప్రణాళిక మరియు అభివృద్ధి సమీక్షా మండలుల అధ్యక్షులుగా మంత్రుల నిర్దేశము గురించి

Sri R. Chenga Reddy:- Section 69 of the Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Pranalika and Abhivrudhi Sameeksha Mandals Act, 1986 (Act No. 31 of 1986) empowers the Government to constitute for each District a Zilla Pranalika Abhivrudhi Sameeksha Mandal to review the departmental activities of all Departments in the District, etc., and to nominate a Minister of the Council of Ministers as Chairman of the Mandal for each District.

2. In pursuance of Section 69 (3) of the said Act, the Hon'ble Chief Minister has nominated the following Ministers as Chairmen of Zilla Pranalika and Abhivrudhi Sameeksha Mandals of the Districts indicated against each:-

| | | |
|---|---|---|
| 1. | Sri M. Venkateswara Rao | ... Srikakulam. |
| 2. | Sri D.K. Samarasimha Reddy | ... Vizianagaram and Chittoor. |
| 3. | Sri R. Chenga Reddy | ... Visakhapatnam and Mahabubnagar. |

| | | |
|---|---|---|
| 4. | Sri K. Rosaiah | ... East Godavari and Krishna. |
| 5. | Sri M. Padmanabham | ... West Godavari. |
| 6. | Dr. (Mrs.) J. Geetha Reddy | ... Karimnagar. |
| 7. | Sri N. Srinivasulu Reddy | ... Guntur. |
| 8. | Sri J.C. Diwakar Reddy | ... Prakasam and Warangal. |
| 9. | Sri G.V. Sudhakara Rao | ... Nellore. |
| 10. | Sri N. Janardhana Reddy | ... Cuddapah and Khammam. |
| 11. | Sri V. Hanumantha Rao | ... Nalgonda. |
| 12. | Sri Mohd. Jani | ... Anantapur. |
| 13. | Sri J. Chittaranjan Das | ... Medak. |
| 14. | Sri K. Eshwar Kumar | ... Nizamabad. |
| 15. | Sri S. Venkata Reddy | ... Adilabad. |
| 16. | Sri M. Ravindranath Chowdary | ... Ranga Reddy. |
| 17. | Smt. P. Samanthakamani | ... Kurnool. |

## రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము

### గుంటూరు జిల్లా, దుర్గి మండలం, ఆత్మకూరు గ్రామస్థులపై దాడి గురించి

డాక్టర్ కె· శివప్రసాదరావు (నర్సారావుపేట):– అధ్యక్షా, ఆత్మకూరు గ్రామము మానవత్వం మంట కలిసిన చోటు, సభ్య సమాజము సిగ్గుతో తలవంచుకోవలసిన చోటు· ఈ గ్రామంలో పెత్తందార్లు, షెట్టుబడిదార్లు, దౌర్జన్యకారులు, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వారందరు కూడ ఫిబ్రవరి 25వ తేదీనాడు అక్కడ అమాయకుల మీద – [illegible] కారోజు కష్టపడి పని చేసి పొట్ట నింపుకునే హరిజనుల మీద దాడి జరిపి వారి ఆస్తులన్నిటిని కూడ దహనం చేసి తగలబెట్టడానికి వీలు లేనటువంటి యిండ్లను కూలగొట్టి, ఆస్తులు అన్నీ దోచుకొని, దోచుకోగా మిగిలిన వాటిని నాశనం చేసిన విషాద సంఘటన· వంద

యిండ్లవారు, సుమారు 150 కుటుంబాలవారు వీధులపాలై ప్రభుత్వం నుండి యింత వరకు ఏ మాత్రము సహాయం అందక ఆర్తనాదాలు చేస్తున్నారు. అయితే యీ దౌర్జన్య కాండ అనాలోచితంగా ఆవేశపూరితంగా జరిగింది కాదు. ఒక పథకము ప్రకారము చుట్టు ప్రక్కల గ్రామాలవారు, రాయవరము, కండ్లకండ మొదలైన వారందరు వచ్చి కలిసి చేసి నటువంటి దౌర్జన్యము అని మనవి చేస్తున్నాను. ఇది కేవలం 25 ఫిబ్రవరినాడు జరిగింది కాదు. 1987వ సంవత్సరములోనే మండల ఎలక్షన్సు సందర్భములో వారందరు కూడ, యీ ఆత్మకూరు గ్రామములో హరిజనులు, బలహీన వర్గాలవారు తెలుగుదేశము పార్టీకి మద్దతు యిచ్చారనే కక్షతో ఆ రోజు కూడ కాంగ్రెస్‌వారు ఆ బలహీనవర్గాలు, హరిజనుల మీద బాంబులతో దాడి చేయడం జరిగింది. ఆ సందర్భములో తన చేతిలో బాంబు పేలడం వల్ల నాగిరెడ్డి అనే వ్యక్తి మరణించడం జరిగింది. ఆ కేసులో ఎంతోమంది అమాయకులను సర్పంచులతోసహా యిరికించి కోర్టు చుట్టూ త్రిప్పడం జరిగింది. అయితే మే, 1987వ సంవత్సరములో కోర్టుకు వెళ్లి వస్తున్నటువంటి సర్పంచు బుంగ పకీరయ్య, అత్తి వెంకయ్య అనే వ్యక్తుల మీద గురజాలలో దాడి జరిపి చంపడానికి ప్రయత్నం చేసినప్పుడు సర్పంచు తప్పించుకోవడం జరిగింది. అయితే అత్తి వెంకయ్య అనే వ్యక్తిని వెంటాడి నడి వీధిలో ఆ రోజు చంపడం జరిగింది. ఇది 4–5–1987 నాడు జరిగిన సంఘటన.

తరువాత ఒక నెల రోజులకే సర్పంచ్‌ని మాచర్ల పట్టణంలో అందరూ చూస్తూ ఉండ గానే దారుణంగా వెంటాడి చంపడం జరిగిందని మనవిచేస్తున్నాను. తరువాత ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇచ్చారనే కోపంతో కాంగ్రెస్‌వారు కొత్తా జ్యోతిరెడ్డి, సుందర కోటిరెడ్డి, కొప్పుల కేశవరెడ్డి అనే వ్యక్తుల నాయకత్వంలో ఈ గ్రామంలోని బలహీనవర్గాలమీద, హరిజనులమీద మళ్లీ దాడి చేయడం జరిగింది. అక్కడ శీలం పుల్లయ్య అనే వ్యక్తి గాయపడి మరణించడం జరిగిందని మనవిచేస్తున్నాను. ఆ తరువాత ఆ గ్రామంలో ఘర్షణలు జరుగుతున్నాయనే ఉద్దేశంతో పోలీసువారు పికెట్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ ఘర్షణ సందర్భంలో కొంతమంది పోలీసులకు గాయాలు తగిలాయన్న కోపంతో 23–1–1990వ తేదీన పోలీసువాళ్లే ఈ గ్రామంలో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన హరిజనుల, వెనుకబడిన తరగతులమీద దాడిచేసి 30 ఇళ్లను నాశనం చేసి ఆ గ్రామస్థులందరినీ చితకబాది స్త్రీలు అనే విచక్షణ లేకుండా అవమానపరచిన సంఘ టన జరిగిందని మనవిచేస్తున్నాను. ఇది జనవరి 23న జరిగిన దుస్సంఘటన. ఆ తరువాత పోలీసు వారందరు తమకు మద్దతుగా ఉన్నారనే ఉత్సాహంతో ఆ గ్రామంలో కాంగ్రెస్ వారు 25–2–1990వ దహనకాండ జరిపారు. 100 ఇళ్లను తగలబెట్టడమే కాకుండా అందులో ఉన్నటువంటి ధాన్యాన్ని, వ్యవసాయ పని ముట్లను దహనం చేయడం జరిగింది. నోరు లేని పశువులను, మేకలను, కోళ్లను ఇళ్లలోకి తోలి గడ్డిపెట్టి వాటన్నింటిని సజీ వంగా దహనం చేయడం జరిగింది. అంతేగాకుండా కొంతమంది అమాయకులు ప్రాణాలు దక్కించుకుందామని పారిపోతూ ఉంటే వారిని బాంబులతో, మారణాయుధాలతో వెంటాడి వేధించడం, గాయపరచడం జరిగింది. ఈ సమాచారం తెలిసిన వెంటనే మాచర్ల పోలీసులు

అదనపు బలగాలను, ఫైర్ ఇంజన్లును పంపించి జరుగుతున్నటువంటి దహనకాండ ఆపాలని ప్రయత్నం చేసినప్పుడు ఈ దౌర్జన్యకారులు గ్రామం మొదట్లో నిలబడి గ్రామంలోకి ప్రవేశించనీయలేదు. కొన్ని గంటలపాటు ఈ దహనకాండ జరిగింది. సుమారు 30 లక్షల ఆస్తి నష్టం జరిగింది. 7, 8 రోజుల వరకు అక్కడికి ప్రభుత్వ ఉన్నతాధికారులు కాని బాధ్యతగల వ్యక్తులుకాని రావడం జరుగలేదు. నష్టాన్ని అంచనా వేయడం కూడా జరగలేదు. మిగిలిన బాధితులు ఎవర్తైతే ఉన్నారో వారు ప్రాణం దక్కించుకొని ఉందాము, పొట్ట పోషించుకొని ఉందాము అని ఎక్కడికి పోవడానికి దిక్కులేని పరిస్థితిలో ఉన్నవారిని ఒక్కొక్కరిని పిలిచి తిట్టడం, భయపెట్టడం, బెదిరించడం చేసి వారు గ్రామం వదలి వెళ్ళిపోయే పరిస్థితిని కలుగజేసారు. ఈనాటికీ అక్కడి బాధితులను మళ్ళీ ఆ గ్రామంలోకి తీసుకొని వచ్చే ఏర్పాటు కాని, నష్టాన్ని అంచనావేయడం కాని చేయలేదు. బాధితులందరు కట్టు గుడ్డలతో వీధులలో నిలబడితే వారికి కనీసం తినడానికి తిండి కాని కట్టుకొనడానికి గుడ్డ కాని, వంటపాత్రలు కాని ఇవ్వడానికి ఈ ప్రభుత్వం ఇంతవరకు ఏమీ చర్యలు తీసుకోలేదు. బాధితులందరూ ఈవిధంగా బాధలు పడుతూ ఉంటే దౌర్జన్యం చేసినవారందరూ గ్రామం ప్రక్కనే వంద గజాలలో కనిపిస్తున్నారు వారిని అరెస్టు చేయడానికి ప్రయత్నం చేయడం జరగలేదు. 90 మంది నిందితులను గుర్తించడం జరిగింది. కాని ఇంతవరకు 10 మందిని కూడా అరెస్టు చేయలేదు. డి.ఐ.జి. అక్కడికి వెళ్ళి గ్రామం చూసిన తరువాత నిందితులను పోలీసు స్టేషనుకు పిలిపించి 90 మంది అన్నప్పుడు కొంత మందిని అయినా అరెస్టు చేయకపోతే మాకు మాట వస్తుందని చెప్పి కొంతమందిని అరెస్టు కమ్మని వారిని బ్రతిమిలాడి 8 మందిని అరెస్టు చేసి వచ్చారు. వారిలో ఒకరు పారిపోవడం జరిగింది ఈనాడు బాధితులు ఆ గ్రామంలోకి వచ్చే ఏర్పాటు చేయడం, వారికి కావలసిన పునరావాసం ఏర్పాటు చేయడం ముఖ్యమని మనవిచేస్తున్నాను. ఇంతవరకు జిల్లాకు సంబంధించిన మంత్రి కాని ప్రభుత్వం నుంచి ప్రతినిధులు కాని అక్కడికి వెళ్ళలేదు, వారికి అభయం ఇవ్వలేదు; వారికి రక్షణ కల్పించలేదు. చివరకు మార్చి 13వ తేదీన మిగిలిన నాలుగు ఇళ్ళను కూల్చడం జరిగిందని మనవిచేస్తున్నాను. వారికి సరైన సహాయం చేయవలసిన అవసరం ఉంది రక్షణ కల్పించవలసిన అవసరం ఉంది. ఇటువంటి భయానకపరిస్థితులలో గ్రామంవుంటే వారికిరక్షణ కల్పించవలసిన అవసరం ఉంది. ఇంకా ఎన్నో గ్రామాలలో సంఘటనలు జరుగుతున్నాయి బోదాడ గ్రామంలో వెనుకబడిన తరగతులవారిమీద అటువంటి దాడి జరిగింది. అక్కడ 30 ఇళ్ళు నాశనం చేయడం జరిగింది. అనంతవరం గ్రామంలో, చినగారపాడు గ్రామంలో ఇటువంటి దహనకాండలు, హత్యా రాజకీయాలు జరుగుతున్నాయి. ప్రజలందరు భయభ్రాంతులై ఉన్నారు. గతించినది గతించగా ఈనాటికీ బాధితులు గ్రామానికి వచ్చే పరిస్థితి లేదు, ఇంతవరకు వారికి సహాయ సహకారాలు ప్రభుత్వమునుంచి అందలేదు. అక్కడికి చూడడానికి వెళ్ళిన నాయకులను, పత్రికా విలేఖరులను భయపెడుతున్నారు. మీరు ఈ గ్రామం వచ్చినా, వాస్తవాలు తెలియజేసినా ప్రాణాలకు నష్టం కలుగజేస్తామని భయపెడుతున్నారు. ఇటువంటి వాటన్నిటిని అరికట్టాలని మనవి చేస్తున్నాను. ఒక విషయం గమనించాలి. సత్తెనపల్లి పోలీసు సబ్ డివిజనులో ఎక్కువ గ్రామాలలో ఈ రోజుకు టెన్షన్

పరిస్థితులు ఉన్నాయి. అమాయకులైనవారు ప్రాణభయంతో ఉన్నారు. వాస్తవాలు తెలుసు కొని బాధితులకు సరైన సహాయం చేయాలి, సరైన రక్షణ కల్పించాలి, నష్టపోయిన వస్తువులు వారికి సమకూర్చకపోతే దైనందిన జీవితం దుర్భరంగా తయారౌతుందని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— అధ్యక్షా, ఈ ఆత్మకూరు గ్రామంలో అంతకుముందే ఒక సారి పోలీసువారు ఇళ్ళు కూలగొట్టారు. మొన్న గవర్నమెంటు మాకు ఒక నోటు సప్లయి చేసింది. దానిలో చెప్పారు. పెరికె కులస్థులకు, రెడ్డి కులస్థులకు కొన్ని రోజుల నుంచి గొడవలు జరుగుతున్నాయని ప్రభుత్వంవారు చెప్పారు. బెయిలుమీద విడుదల కాగానే రెడ్డి కులస్థులు వచ్చి వారి ఇళ్ళు తగల బెట్టడం మొదలు పెట్టారని అంటున్నారు. ఇది గవర్న మెంటు ఇచ్చిన సమాధానం. రెడ్డి కులస్థులకు, పెరికె కులస్థులకు కొన్ని రోజుల నుంచి గొడవలు జరుగుతున్నాయని చెప్పారు. అయితే హరిజనుల ఇళ్ళు ఎందుకు తగలబెట్టారు అనే విషయం చెప్పాలని కోరుతున్నాను. అక్కడ 80 ఇళ్ళు హరిజనులవి తగల బెట్టారు. మొత్తం 130 ఇళ్ళు కాని, కొట్టాలు కాని తగలబెట్టారు. ఇది లక్షల ఆస్తులు ధ్వంసం చేసే పని. ఇది ఏ నాగరిక లోకమో చెప్పాలని కోరుతున్నాను. ఇటువంటి పరిస్థితులలో అక్కడికి ఒక మంత్రి అయినా వెళ్ళి చూసి వచ్చారా అని అడుగుతున్నాను. ఐ.జి.పి. గారి లాంటివారు అక్కడికి వెళ్ళలేదు, మంత్రులూ వెళ్ళలేదు. ఒక డి.ఐ.జి. మాత్రం వెళ్ళారు. అది కూడా నేరస్థులను దయ తలచమనటానికి వెళ్ళారు. మీరు 90 మంది కేసులలో ఉన్నారు, మీరు 10 మంది అయినా వచ్చి అరెస్టు కావాలని లేకపోతే మాకు మాట వస్తుం దని చెప్పే దుస్థితి పోలీసులకు కలిగిన తరువాత ఇది రాజ్యమా లేకపోతే ఆటవిక కాలమా అని అనుకోవలసి వస్తుంది. దయచేసి తీవ్రంగా గమనించవలసిన విషయం. రెండు కులాల
00 మధ్య ఉన్న ఘర్షణగా చెపుతున్నారు. అయితే హరిజనుల ఇళ్ళు ఎందుకు తగలబెట్టారు? పోలీసులు అక్కడ ఉన్నారు. అంతకు ముందే ఘర్షణలు జరుగుతున్నాయి. మంత్రిగారి స్టేట్‌మెంట్‌లో ఇలా ఉంది – "మాచర్ల సబ్‌ఇన్‌స్పెక్టరుకు ఉదయం 10.15 గంటలకు సమాచారం అందింది. ఆయన ఉదయం 10.45 గంటలకు 166, 236 నెంబర్లు గల పోలీసు కానిస్టేబుళ్ళతో పాటు ఆత్మకూరు గ్రామానికి హుటాహుటిన వెళ్ళి ..... ఇండ్లకు నిప్పుపెడుతున్న వారిని వెంటాడారు... పోలీసులపై బాంబులు విసిరారు..." ప్రభుత్వం ఈవిధమైన సమాధానం చెపితే ఎలా?

(ఇంటరప్షన్స్)

మీరు మాకు చెప్పవలసిన అవసరం లేదు – ఎట్లా చెప్పాలో మాకు తెలుసు – అనవసరంగా జోక్యం చేసుకోకండి. మంత్రిగారు చెప్పిన సమాధానం నుంచి చదివి వినిపిస్తున్నాను. మేము అడుగుతున్నది ఒక్కటే – హరిజనుల ఇళ్ళు 80 తగలబెట్టారు. హరిజనుల హక్కు నాశనం అయింది. వారికి జీవించడానికి గింజ తిండి లేకుండా పోయింది. ఒక్క మంత్రి కూడా ఎందుకు సందర్శించలేదు? పేద వారి సంగతి ఏమిటి గమనించాలి. ఇంత దుర్మార్గం

జరిగిన చోట ఇంతవరకు నేరస్థులను అరెస్టు చేయకపోవడానికి కారణం ఏమిటి? సమగ్ర మైన విచారణ జరిపించండి. గతంలో ఇటువంటి సంఘటన జరిగిన చోట ప్రధానమంత్రినే తీసుకువచ్చిన వారు ఇప్పుడు మీ మంత్రి వెళ్ళవలసిన అవసరం లేదా? వారికి పక్కా ఇళ్ళు కట్టించాలి. వారి ఆస్తులు నష్టపోయారు కనుక నష్టపరిహారం క్రింద తలా యాభయి వేల రూపాయలు ఇవ్వాలి. ఆ ప్రాంతంలో పోలీసుల సమక్షంలోనే దుర్మార్గం జరుగుతుంటే లా అండ్ ఆర్డర్ ఎక్కడ ఉందని అడుగుతున్నాను.

శ్రీ సిహెచ్. జయరాంబాబు:– అధ్యక్షా, దుర్గి మండలం ఆత్మకూరు గ్రామం గురించి 304 ఇవ్వడం జరిగింది. దీంట్లో తెలుగుదేశం వారు, మిత్రపక్షాలవారు, ఇతర పక్షాల వారు కూడా ఉన్నారు. 1983లో తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తరువాత పదిరి కుప్పంలో హరిజనులను మంటల్లోకి తోసివేశారు. నీరుకొండలో చంపారు. ఏడు సంవత్స రాలలో హరిజనుల మీద ఎన్నో దాడులు జరిగాయి.

(ఇంటరప్షన్స్)

నక్రికల్, వెంకటకృష్ణాపురంలో కూడా దాడులు జరిగాయి. మంత్రి కూడా ముద్దాయిగా ఉన్న సందర్భాలు జరిగాయి. ఫిబ్రవరిలో ఆత్మకూరులో జరిగిన సంఘటన రెండు వర్గాల మధ్య జరిగింది. అక్కడ ఉన్న కాంగ్రెసువారు ఊరు వదిలి ఏడు సంవత్సరాలు పారి పోయారు. మళ్ళీ ఇప్పుడు గ్రామంలోకి వస్తే వారి మీద దాడి చేయడం జరిగింది. ఈ జరిగిన సంఘటనలో ఉభయులు ఉన్నారు. రెండు వర్గాలుగా చీలారు. శివప్రసాదుగారు హోమ్ మంత్రి అయిన తరువాత పల్నాడు అంతా మండింది...

(ఇంటరప్షన్స్)

శివప్రసాదుగారు హోమ్ మంత్రిగా ఉన్నప్పుడు...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆత్మకూరు మీద చెప్పండి.

శ్రీ సిహెచ్. జయరాంబాబు:– సత్తెనపల్లి డివిజను గురించి మాట్లాడారు – ఘర్ష ణలు జరిగాయి...

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దయచేసి అడ్డు తగలకండి – వారిని మాట్లాడనివ్వండి.

శ్రీ సిహెచ్. జయరాంబాబు:– పెదకూరపాడు, అనంతవరంలలో కూడా ఘర్షణలు జరిగాయి. ఈ ఘర్షణల మీద న్యాయ విచారణ జరిపించమని కోరుతున్నాను. ఇదివరకు కూడా కేసు పెట్టడం జరిగింది. ఆత్మకూరులో పూర్వం జరిగిన సంఘటనల గురించి కూడా మంత్రిని చెప్పమని కోరుతున్నాను.

ఈరెండు వర్గాలమధ్య కక్షలున్న కారణంగా శాంతిభద్రతలను కాపాడటానికై గ్రామంలో పోలీసు పికెటులను ఏర్పాటు చేయడమయింది. 21–1–1990 తేదీన బృంగ లింగయ్య, మరో 36 మంది బాంబులతో సహా మారణాయుధాలతో చట్టవిరుద్ధంగా సమావేశమై ప్రత్యర్థి వర్గంపై దాడి జరిపారు. అప్పుడు బందోబస్తు డ్యూటీలో ఉండిన పోలీసులు జోక్యంచేసుకొని వారిని శాంతపరచడానికి ప్రయత్నించారు. అయితే, వారు పోలీసులపైన, ప్రత్యర్థివర్గంపైన బాంబులు విసిరారు. పోలీసులు కాల్పులు జరిపి పరిస్థితిని అదుపు చేశారు. ఐ.పి.సి. 147, 148, 324, 307, 149 సెక్షన్లు, పేలుడు వస్తువుల చట్టంలోని 3, 5 సెక్షన్ల క్రింద క్రైమ్ నెం. 7/90 నేరంగా ఒక కేసును రిజిష్టరు చేయడమైంది.

22–1–1990 తేదీన రాత్రి సుమారు 11 గంటలప్పుడు మరో వర్గానికి నాయకత్వం వహిస్తున్న బొడ్డా సుందరకోటిరెడ్డి, ఉప్పల కేశవరెడ్డి, మరికొంత మంది మారణాయుధాలతో చట్టవిరుద్ధంగా సమావేశమై ప్రత్యర్థి వర్గపు ఇండ్లపై దాడి జరిపి, వారి ఇండ్లలోని వస్తువులకు నష్టం కల్గించారు. ఈ సంఘటనను దుర్గి పోలీసు స్టేషనులో ఐ.పి.సి. 149తో సహా, ఐ.పి.సి. 147, 148, 448, 427, 286 సెక్షన్ల క్రింద నెం. 8/90 నేరంగా ఒక కేసును నమోదు చేయడం జరిగింది. పై కేసులతో సంబంధమున్న ఇరువర్గాలవారిని 28–1–1990 తేదీన అరెస్టుచేసి, రిమాండుకు పంపడం జరిగింది. మాచర్ల మున్సిఫ్ మెజిస్ట్రేట్ ఒకవర్గం కారంపూడిలోను, మరోవర్గం మాచర్లలోను ఉండాలనే షరతుపై బెయిలును మంజూరు చేశారు.

ఈ షరతులతోకూడిన బెయిలు రద్దుఅయిన పిదప చవ్వా మారెడ్డి మరో 30 మంది మారణాయుధాలు, నాటుబాంబులతో ఎదుటివర్గంవారిని చంపాలనే ఉద్దేశంతో 25–2–1990 తేదీ 9 గంటలకు ఆత్మకూరు గ్రామంలో ప్రవేశించి, ఎదుటివర్గంవారి ఇండ్లపై దాడి జరిపి, వారి ఇండ్లకు నిప్పంటించారు. ఫలితంగా 48 ఇండ్లకు, 3 మట్టిగోడలకు, 3 పశువుల కొట్టాలకు, 7 వాపారంలకు నష్టాలు, దుశ్చర్యలవల్ల నష్టం జరిగింది. ఈ దాడిలో రూ. 1.50 లక్షల విలువగల ఆహారధాన్యాలు, గృహోపకరణ వస్తువులు కాలిబూడిదైనాయి. ఆత్మకూరు గ్రామంలో బందోబస్తు డ్యూటీలోవున్న దుర్గి పోలీసు స్టేషనుకు చెందిన 581, 939 నెం. గల ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్లు దుర్గి పోలీసు స్టేషనుకు వెంటనే చేరుకొని మాచర్ల టౌన్ పోలీసు సబ్ఇన్స్పెక్టరుకు వి.హెచ్.ఎఫ్. సెట్టు ద్వారా సమాచారం అందించారు. జూలకల్లులో గ్రామ పంచాయతీ అధ్యక్షుని ఉప ఎన్నిక సందర్భంగా బందోబస్తు డ్యూటీలోవున్న గురజాల సర్కిల్ ఇన్స్పెక్టరుకు కబురు పంపారు.

(ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మాచర్ల సబ్ఇన్స్పెక్టరుకు ఉదయం 10–15 గంటలకు సమాచారం అందగానే ఆయన ఉదయం 10.45 గంటలకు 1661, 236 నెంబర్లుగల ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్లతోపాటు ఆత్మకూరు గ్రామానికి హుటాహుటిన వెళ్లి, నిందితుడు శ్రీ చవ్వా మారెడ్డి,

ఇతరులు రెండవ వర్గానికి చెందినవారి ఇండ్లకు నిప్పుపెడుతున్నట్లు గమనించి వారిని వెంటాడారు. అపుడు నిందితులు మరింత హింసకు పూనుకొని పోలీసులపై బాంబులు విసిరారు. పోలీసులు తమ ప్రాణాలను కాపాడుకోవడానికి వెలుగా మాచర్ల సబ్ఇన్స్పెక్టరు, తమ 410 మస్కెట్లతో గాలిలోకి అయిదు రౌండ్లు కాల్చవలసిందిగా ఉత్తరువు చేశారు. అపుడు, నిందితులు పారిపోయారు. పిడుగురాళ్ల, మాచర్లల నుండి అగ్నిమాపక వాహనాలు వచ్చి మంటలను ఆర్పాయి.

గురజాల సర్కిల్ ఇన్స్పెక్టరుకు మధ్యాహ్నం రెండు గంటలకు సమాచారం అందింది. గురజాల సబ్ఇన్స్పెక్టరుతోను లభ్యంగావున్న సిబ్బందితోను సర్కిల్ ఇన్స్పెక్టర్ మధ్యాహ్నం 3.15 గంటలకు ఆత్మకూరు గ్రామానికి తరలివెళ్లి, గ్రామంలో పోలీసు పికెట్ను ఏర్పాటుచేసి, సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలను నెలకొల్పారు. దుర్గి పోలీసు స్టేషనులో ఐ.పి.సి. 149తోపాటు 147, 148, 427, 327, 448, 323, 307, 379 సెక్షన్లతోపాటు పౌరహక్కుల రక్షణ ఇ.ఎస్. చట్టంలోని 3, 5 సెక్షన్ల క్రింద 7వ సెక్షను క్రింద నేరంను, మరియు మిగతా సెక్షన్స్ నేరం 12/90 కూడా కేసులను రిజిష్టర్డు చేశారు. (పోలీసు ఫైరింగు) యిందులో 38 మంది నిందితులను అరెస్టు చేశారు. మిగిలిన నిందితులను నిర్బంధించడం కోసం తీవ్రంగా గాలింపు చర్యలు జరుగుతున్నాయి. ఈ కేసు దర్యాప్తులో ఉంది.

ఈ సంఘటనలో 75 కుటుంబాలవారు నష్టపోయారు. పూర్తిగా పాడయిన ఇళ్ల కోసం ఒక్కొక్కరికి రూ. 500/–లు, పాక్షికంగా పాడయిన ఇళ్లకోసం రూ. 200/–ల రేటు చొప్పున 40 మంది బాధితులకు తాత్కాలికంగా ఆర్థిక సహాయం ఇవ్వడమయింది. మిగిలినవి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. వాస్తవానికి యీ గ్రామములో యీ కులము, ఆ కులము అనే నిమిత్తం లేకుండా అన్ని కులాలవారు అన్ని పక్షాలలో చేరినారు. మొత్తానికి యిది రాజకీయపార్టీల మధ్య జరిగిన సంకుల సమరం కాదు. ఇది దురదృష్టకరం. అదే పద్ధతిలో ఆ గ్రామములో దాదాపు 13 సంవత్సరముల నుంచి జరుగుతున్నది యేదైతే ఉన్నదో యీ పరిస్థితి రావడం దురదృష్టకరం. I can even say now Sir, this is the circumstantial effect of the highly repressive attitude that was adopted earlier Sir. Unfortunately that was the thing but this Government is not going to spare anybody. We are not interested in taking sides in such matters, irrespective of caste or community. We are prepared to maintain law and order. We are in determination to maintain law and order and it is the first principle of this Government.

Mr. Deputy Speaker:- Mr. Raju, we are here to discuss but not to interrupt. Please don't try to wrestling. First of all you resume your seat. Then only we can discuss the matter. You cannot wrestle like that. We are here to discuss. All of you cannot stand like that. Please resume your seats.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- బెదిరిస్తారా? కొడతారా?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- ఎవరు ఆయనను బెదరించారు, ఎవరు ఆయనను కొడతారు? రఘుమారెడ్డిగారు మాట్లాడుతున్నారు, చెప్పనివ్వండి వింటున్నారు· యింత మంది ఎందుకు లేస్తారు· This is not the method of debating Sir. There is a method in it also.

Mr. Deputy Speaker:- Mr. Raghuma Reddy is capable of protecting and defending himself. All the 60 or 70 members should not stand up at a time like that. Mr. Ashok Gajapathi Raju, your behaviour is not befitting to the honour and dignity of the Chair please. You cannot wrestle like that. This is not the way please.

శ్రీ ఎం· రఘుమారెడ్డి:- తమరి మీద గౌరవం ఉంది· సభ అంటే మర్యాద ఉంది· మంత్రిగారు అర్థము చేసుకోకుండా *** అన్నప్పుడు తమరు చప్పుడు చేయలేదు· మంత్రి గారు అట్లాగు మాట్లాడితే మీరు ఊరుకోవడం మీ విజ్ఞతకు సవాలు· మా గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఉంటే మీరు ఉద్రేకపడడం అనేది ప్రజలు తెలుసుకోగలుగుతారు అని మనవి చేస్తున్నాను

Sri D.K. Samarasimha Reddy:- Sir, the Hon'ble Member is casting aspersions on the Chair. That must be expunged. This should not be allowed. That must be expunged Sir.

Sri N. Chandrababu Naidu:- Let it be on records. We are having right. He cannot dictate the terms. We are having right. మీ యిష్టప్రకారం మాట్లాడుతున్నారు·

శ్రీ ఎం· రఘుమారెడ్డి:- మంత్రిగారు మీ సమక్షంలోనే *** అని మాట్లాడినారు· బెదరిస్తారా? చంపుతారా? అపోజిషను లేకుండా చేస్తారా? వారు అన్‌క్వాలిఫైడ్ ఎక్స్‌క్యూజ్ చెప్పునంతవరకు సభ నడవదు· వారు అన్న మాటలకు అన్‌క్వాలిఫైడ్ ఎక్స్‌క్యూజ్ చెప్పాలి·

*** Expunged as ordered by the Chair.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు అడిగారు. బాగానే ఉంది. ఆయన ఏమి చెబుతారో వింటాము. తరువాత అవసరమైన చర్యలు తీసుకుందాము. 60 మంది కలిసి wrestle చేస్తే ఎట్లాగు?

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– తమరు నిష్పక్షపాతంగా ఉండాలి. మా అభిప్రాయం అది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వారు ఏమి చెబుతారో విన్న తరువాత న్యాయనిర్ణయం చేద్దాము.

Sri D.K. Samarasimha Reddy:- Sir, let him come to the merits of the matter.

Sri M. Raghuma Reddy:- Sir, he has insinuated me. He has intimidated me. I want a ruling from the Chair. I want an order from the Chair. I want the action of the Chair.

(Interruptions) .. (Shouts)

Mr. Deputy Speaker:- First of all you please resume your seat.

Sri M. Raghuma Reddy:- Sir, he has insinuated us. I want the ruling of the Chair. It is left for the wisdom of the Chair. I am leaving it to the Chair. First that should be decided.

Mr. Deputy Speaker:- Please resume your seat. రఘుమారెడ్డి గారు *** మీద రిఫరు చేసినందువలన మీ *** మీరు ఉండండి అని అన్నారు. So, there is a gap of understanding between the two *** లేదని వారు అభిప్రాయ పడి వారు మాట్లాడినారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– *** అన్‌పార్లమెంటరీయా? మీరు చెప్పండి.

Sri Mohd. Jani:- Sir, I want an apology from the Hon'ble Member – నాకు కూడా ఎపాలజీ చెప్పాలి. నా కారెక్టరు మీద.....

---

*** Expunged as ordered by the Chair.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వారు *** అని అనడం ఏమిటి?

Mr. Deputy Speaker:- Please sit down.*** అన్‌పార్లమెంటరీ కాదు కానీ, it is an attribution on the part of him. So, *** లేకుండా బిహేవ్ చేస్తున్నారు అని అనుకున్నారు. *** అనే ఈ రెండు మాటలు అన్‌పార్లమెంటరీ కాకపోయినా డిగ్నిఫైడ్‌గా లేవు. You must also co-operate with the Chair but not wrestling with the Chair. కాబట్టి రెండు మాటలు తొలగిస్తున్నాను. You must also co-operate with the Chair but not wrestling with the Chair. *** ఈ రెండు మాటలు డిగ్నిఫయిడ్ కాదు కాబట్టి రికార్డ్సు నుండి తీసివేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- *** అనే మాట అన్‌పార్లమెంటరీ అని ఎట్లా అన్నారు? అధ్యక్షా.

Mr. Deputy Speaker:- It is undignified.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- చాలా సంతోషం. *** అనే మాటలను వాడకూడదని అన్నారు. చాలా సంతోషము. అయితే....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- Please don't misinterpret. ఆ మాటలు అనకూడదని అనలేదు. ఆయనకు *** లేదు అనే మాటతో ఫాల్స్‌గా అట్రిబ్యూట్ చేస్తూ వాడకూడదని అన్నాను. అందువల్ల అది తప్పని తీసివేస్తున్నానని ఆదేశించాను

శ్రీ కె. రోశయ్య:- తమరు ఒక రూలింగ్ ఇవ్వడం పరిస్థితిని సర్దుబాటు చేసే నిమిత్తం - అవి అన్‌పార్లమెంటరీ కాకపోయినా, ఆ రెండు పదాలను ఉపసంహరించాలని అన్నారు. అయిపోయింది. అయిపోయిన తరువాత మరల లేచి...

(ఇంటరప్షన్)

అధ్యక్షా కొందరికి (టి.డి.పి. సభ్యులవైపు చూస్తూ) ఏమిటో అర్థం కాలేదు? తమరే ఆ మాట అన్న తరువాత అయిపోయింది. గౌరవ సభ్యుడు రఘుమారెడ్డిగారు మరల ఆ మాట ఛైర్‌కు అట్రిబ్యూట్ అయ్యేలాగా అంటే.....

(ఇంటరప్షన్)

అది అన్‌పార్లమెంటరీ కాకపోయినా, సబబు కాదని అంటున్నాను. ఇపుడే మాట్లాడుతూ ఏమన్నారు? అన్‌పార్లమెంటరీ కాకపోయినా అది పనికిరాకుండా మీరు రూలింగ్ ఇచ్చారని

*** Expunged as ordered by the Chair.

అంటే అది వ్యంగ్యం కాదా అండీ? సభను దయచేసి ప్రశాంతంగా జరిగేలా చూడడానికి ప్రయత్నం చేయండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఏదయినా తీసివేయండి గాని, *** అనే మాటను రికార్డుల నుండి తీసివేయవద్దండి. ఇది మరీ అన్యాయమండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మెయిన్ ఎపోజిషన్ అంటే మీరు మమ్ములను మాట్లాడుతూ అంటున్నారా? ఇదేమిటండీ? మీరు ధర్మాసనం మీద కూర్చొని వున్నారు. అధర్మంగా మాట్లాడుతున్నారేమిటి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మిమ్ములను కాదండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మీరు ఏది తొలగించినా, *** అనే మాటను రికార్డుల నుండి తొలగించవద్దు. ఎందుకంటే, *** పోకూడదా అని అంటే అది తప్పు ఎట్లా అవుతుంది? నాకు అర్థం కావడం లేదు. ఎన్నో ఇండ్లు తగలబడి, ఎంతో నష్టము జరిగినప్పుడు *** నైనా మంత్రిగారయినా వెళ్ళారా అని అంటే దానికి జానీగారికి కోపం ఎందుకు వచ్చిందో అర్థం కావడం లేదు. దానికి ఇంత కోపము చెందవలసిన అవసరం లేదు. వెళ్ళారా అంటే వెళ్ళలేదని చెప్పవచ్చు. *** లేదని....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కూర్చోండి. *** లేదని ఒకరిని ఫాల్స్‌గా ఎట్రిబ్యూట్ చేసినప్పుడు, అది పార్లమెంటరీ టరమ్ అయినప్పటికీ.It is not proper. It should be expunged. అది ఎక్స్‌పంజ్ చేయమని చెబుతున్నాను. అదేవిధంగా *** అనేది కూడా మంచిది కాదు.

Sri P. Ashoka Gajapathi Raju:- Mr. Speaker Sir, you have to protect us.

Mr. Deputy Speaker:- You have to protect me also.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- ఏది ఏమైనా దురదృష్టకరమైన సంఘటన జరిగినప్పుడు, బాధ్యతగల మంత్రులు వెళ్ళితే వాస్తవాలు తెలిసి వుండేవి. హరిజన, గిరిజనులకు, వెనుకబడిన వర్గాల వారికి చాలా నష్టము జరిగింది. అందువల్ల మంత్రులు వెళ్ళి వుంటే బాగుండేదనే సదుద్దేశముతో చెబుతున్నానే తప్ప, వేరే మరొకటి లేదు. *** వున్నదా లేదాయని కొలత పట్టే వ్యక్తినైతే కాను. *** వేరి దగ్గరుంటుంది వారి దగ్గరుంటుంది. నేను కోరేది ఏమిటంటే వెళ్ళి వుంటే వారికి న్యాయం జరిగేదని చెబుతున్నాను. అక్కడి పరిస్థితిని అవగాహన చేసుకోడానికి అవకాశముండేది. రెవెన్యూ మినిష్టరుగారు వారు హోం మినిష్టరుగా

*** Expunged as ordered by the Chair.

ఇంచార్జిగా వున్నారేమో నాకు తెలియదుగాని, దయచేసి ఇప్పటికైనా ఆ గ్రామాన్ని సందర్శించి, వాస్తవాలను తెలుసుకొని, అక్కడున్న వారికి న్యాయం చేయడానికి మీరు ప్రయత్నం చేస్తారా? ఇంత వరకు వాస్తవాలను తెలుసుకోలేదు. ఇంత వరకు 38 మందిని అరెస్టు అని అంటున్నారు. అక్కడ బ్రహ్మాండమైన నష్టము జరిగింది. హరిజన, గిరిజనులకు ఊరిలోనికి రాలేని పరిస్థితి వచ్చింది. జుడీషియల్ ఎంక్వయిరీ చేయించండి. వారికేదో పాత చరిత్ర వుందని అన్నారు. మానవత్వం వున్న మనుషులుగా, సమాజములో మనుషులుగా వున్న హరిజన, గిరిజన, బలహీనవర్గాల మీద జరిగిన అత్యాచారాలు ఎవరు చేసినా, ఎవరు కల్‌ప్రిట్స్ అయినా, వారిని బయటకు లాగడానికి ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే న్యాయ విచారణ చేయాలని కోరుతున్నాను. అక్కడ కోట్లాది రూపాయలు నష్టము జరిగింది. దాన్ని పెద్ద మొత్తంలో లెక్క కట్టాలని మనవి చేస్తున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- వారిచ్చిన సలహా ఏదయితే వుందో, దానిని సహృదయంతో స్వీకరిస్తాము. కానీ, ఒక విషయం మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వానికి వాళ్ళు, వీళ్ళు అనేది ఎలాటి నిమిత్తం లేకుండా, చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఎప్పుడో జిల్లా యంత్రాంగానికి ఇచ్చాము. అది రెండు వర్గాల మధ్య జరిగిన వైషమ్యం తప్ప వేరే ఏదీ కాదు. వాస్తవానికి నిజం చెప్పాలంటే, ఇక్కడ గౌరవ ప్రతిపక్ష సభ్యులలో అందరూ కాదు, ఒక సెక్షన్ వాళ్ళు బాధ పడకుండా వుంటే ఒకటి మనవి చేస్తాను. కోట్ల రూపాయలు పట్టపగలు లూటీ చేసిన దేశవరం గ్రామానికి ఎస్.పి. కూడా పోలేదు. ఇక్కడ డి.ఐ.జి.ని పంపించామే. దీనికైనా వారు హర్షామోదాలు ప్రకటించవలసిందిగా నేను కోరుతున్నాను. కానీ మేము మీరు నడిచిన పద్ధతులలో ఎట్టి పరిస్థితిలోనూ నడువము. న్యాయాన్ని జరపడంలో మాత్రం, ఎప్పుడు కూడా, విచక్షణ గాని, వివక్షత గాని చూపడం జరగదని గౌరవ సభ్యులతో సవినయంగా మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

·40 శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఇది గ్రామాలలో రెండు వర్గాల మధ్యన జరిగిన ఘర్షణ అని చెబుతున్నారు మంత్రిగారు. అక్కడ రెండు వర్గాలు అంటే బలహీన వర్గాలు, సంపన్నులు అని రెండు ఉన్నాయి...

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- దీంట్లో బలహీన వర్గాలు పెద్దవారు అనేది లేకుండా జరిగింది. రెండు వైపుల బలహీన వర్గాలు ఉన్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అక్కడ ఇదివరకే ఒక సర్‌పంచ్‌ని చంపారు. ఇప్పుడు 500 రూపాయలు ఇచ్చాము అని చెప్పారు. ఈ 500 రూపాయలతో ఏమి వస్తుంది? కనీసం వారికి పక్కా ఇళ్ళు కట్టి ఇవ్వాలి. ప్రభుత్వం పూనుకుంటుందా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఇప్పుడు 500 రూపాయలతో ఏదీ దొరకదని నేను అంగీకరిస్తున్నాను. దీనికి మెంబర్లు ఉంటారు. దీనికి ఎంత ఇవ్వాలి అని నిర్ణయం

చేయడం ఉంటుంది. ఎక్కడైనా సహాయం సరిగా అందకపోతే ప్రభుత్వం కూడ పరిశీలించి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ డి. బాలకోటిరెడ్డి (సత్తెనపల్లి):- గౌరవనీయ సభ్యులు మనవత్వం మంట కలిసింది అన్నారు. ఆ ఊరిలో 6 సంవత్సరాల క్రితమే మానవత్వం మంట కలిసింది. ఈ ఘటన జరగబోయే ముందు కొంతమంది మాచర్ల నుంచి, కొంత మంది నర్సారావుపేట నుంచి అక్కడకు పోయారు.....

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇష్యూ డైవర్టు చేస్తున్నారు.

శ్రీ బి. బాలకోటిరెడ్డి:- గృహాలు తగలబెట్టడానికి కారణం కూడ అదే.....

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు:- అది ఈ జవాబులో లేదు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- సంఘటనకి సంబంధించి మాట్లాడండి.

శ్రీ డి. బాలకోటిరెడ్డి:- ఇదివరకు, 3-00 గంటలకు మర్డరు జరిగితే నర్సారావు పేటలో హోం మినిష్టరు ఇంటికి...

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈ సంఘటనకు సంబంధించి ఏమైనా ఉంటే మాట్లాడండి.

శ్రీ బి. బాలకోటిరెడ్డి:- అది రాజీ అయిపోయేది. వీరంతా పోయి రాజీ కుదర కుండా చేసిన మాట వాస్తవం. నేను ఆ ఊరు పోయి వచ్చాను.

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు:- రాజీ విషయం ఇందులో లేదు. మీ మంత్రి ఇచ్చారు. నోటీసులో లేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ బి. బాలకోటిరెడి:- ప్రయివేటు వెహికిలుకి పోలీసు అని బోర్డు వ్రాసి పెట్టు కుని ఇప్పుడు ఈ సభలో మాట్లాడుతూ ఉన్న గౌరవనీయ సభ్యులు......

(ఇంటరప్షన్స్)

గత మూడు సంవత్సరాలనుంచి భార్య పిల్లలను వదిలిపెట్టి.....

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ఇది పద్ధతా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- గౌరవ సభ్యులు అడిగినదానికి నేను జవాబు ఇచ్చాను. కానీ దురదృష్టకరమైన కొన్ని విషయాలు ఉన్నాయి. కొంతమంది బయట శక్తులు కూడ ఆ గ్రామంలోనికి ప్రవేశించి ఆ గ్రామం యొక్క ట్రాంక్విలిటీని చెడ గొట్టారు. ఇంకా దానిమీద పోకుండా దీనిని ఇంతటితోనే ఆపేస్తాను. ఏడు సంవత్సరాల నుంచి ఆ గ్రామం వదలిపెట్టి తిరిగే పరిస్థితి ఉంది. This is the consequential effect of the repressive measures that were adopted earlier. We don't want to adopt any such measures.

(Interruptions)

I am not trying to support. I don't want to hold brief on behalf of anybody. Our interest is to maintain law and order.

శ్రీ ఎం. ఓంకార్:- మీరు సమర్థించుకుంటున్నారా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- మేము సమర్థించుకోవడం లేదండి ఓంకార్‌గారు. మేము 38 మందిని అక్కడ అరెస్టు చేయడం జరిగింది. మేము ఎవరిని విడిచిపెట్టలేదు. అక్కడ పీస్ మెయిన్‌టెయిన్ చేయడానికి ప్రివెంటివ్ మెజర్సు తీసుకోవడం కోసం అందరి కోఆపరేషన్ అవసరం అని మనవిచేస్తూ, అధ్యక్షా, మీరు దయచుంచి వేరే సబ్జెక్టుకు పోతే మంచిదని కూడ మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు అడిగిన దానికి జవాబు వచ్చింది.

Sri D.K. Samarasimha Reddy:- They have been remanded to judicial custody. We are firmly tackling the issue.

## సభా కార్యక్రమము

డా. ఎం. చెన్నారెడ్డి:- అధ్యక్షా, నాగిరెడ్డిగారిని గురించి గౌరవనీయ సభ్యులు ఆందోళన ప్రకటించారు. నేను ఆ సమాచారము తెప్పించాను. అది చదువుతాను. The Superintendent of Police, Ananthapur has just now reported that Sri Nagi Reddy met him between 10.00 A.M. and 10.30 A.M. yesterday, i.e. 21.3.1990 at Ananthapur. According to information, Sri Nagi Reddy was seen at Ananthapur late last evening. There is no information with the police that Sri Nagi Reddy is missing. Sir Nagi Reddy is already having

police gunmen for his protection. A stengun is also provided. The Superintendent of Police. Ananthapur has been instructed to find out his whereabouts and give him adequate protection.

(Interruptions from T.D.P. Benches)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నిన్న సాయంత్రం లూటీ జరిగింది. ఇది కరెక్టు కాదు. ముఖ్యమంత్రిగారికి వచ్చిన ఇన్ఫర్మేషన్ కరెక్టు కాదు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మాచెర్ల ఎమ్.ఎల్.ఏ. శివరామకృష్ణగారు.....

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ఇన్ఫర్మేషన్ కరెక్టు కాదు. మనిషి కూడా కనపడడం లేదు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు కోరిన ప్రకారం ముఖ్యమంత్రిగారు ఇన్ఫర్మేషన్ తెప్పించి ఇచ్చారు. Please resume your seat.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నిన్న జరిగిన ఇన్సిడెంట్స్ గురించి ముఖ్యమంత్రి గారు చెప్పలేదు. అది కరెక్టు కాదు. నిన్న భారీ ఎత్తున లూటింగ్ జరిగింది. సుమారుగా 10 గ్రామాల మీద రయిడింగ్ జరిగింది.

(ఇంటరప్షన్స్)

Sri D.K. Samarasimha Reddy:- Sir, let them sit in their own seats.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- లీడర్ ఆఫ్ ది అపోజిషన్ సీటు వదిలిపెట్టి మీ సీటులో మీరు కూర్చోండి.

Dr. M.Channa Reddy:- On a specific and restricted information all the Hon'ble Members were anxious to know. I immediately made arrangements and within one hour I was able to give this information. I thought the Hon'ble Members in the Opposition particularly would thank me for this prompt action. Instead they are raising another incident which is not concerned with this particular single incident.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్.- మాచెర్ల ఎమ్.ఎల్.ఏ. శివరామకృష్ణగారు ఏమైనా అడుగుతారా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఆయన *** గాని ఇక్కడ ఫ్రంట్ సీట్లో కూర్చోవడం ఏమిటి? Let him go and sit in his seat, Sir. I am raising this to make it an issue. Let him go and sit in his respective seat. I will leave it to you. You have to make him to sit in his seat. He cannot sit there:

(Protests from Hon. Members of Telugu Desam Party)

Sri D.K. Samarasimha Reddy:- You must make him to go and sit in his seat. Under the rules, each Member has to sit in his own seat. In the past sessions also we were made to sit in our respective seats.

శ్రీమతి ఎన్. రాజకుమారి (వినుకొండ):- దయచేసి వారిని వారి సీట్లలో కూర్చో పెట్టండి.

Mr. Deputy Speaker:- I request all the Members to resume their respective seats.

Sri K. Rosaiah:- Sir,.....

Sri M. Raghuma Reddy:- I am on a Point of Order, Sir.

Mr. Deputy Speaker:- Let the Hon'ble Finance Minister complete because he is on his legs. Thereafter, you can put your Point of Order.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నన్ను అవమానించే విధంగా మాట్లాడినందుకు వారు అపాలజీ చెప్పాలి.

శ్రీ ఎమ్ రఘుమారెడ్డి.- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్.

Mr. Deputy Speaker:- Let him complete because the-Finance Minister is on his legs.

(Interruptions)

*** Expunged as ordered by the Chair.

శ్రీ కె. రోశయ్య:- నేను తమరి ద్వారా సభకు ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. మనము కొన్ని పద్ధతులకు అలవాటు పడినవారం. ఇంకా సభా నిబంధనలకు అలవాటు పడినవారం.

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, మనము ఒక క్రమమైన పద్ధతిలో, అంగీకరించినటువంటి పద్ధతిలో మనము సభను నడుపుకుంటే తప్ప మనము ఎటు వెడుతున్నామో తెలియనటువంటి పరిస్థితి. . .

(ఇంటరప్షన్స్)

(Interruption from Sri P. Ashok Gajapathi Raju)

Sri K. Rosaiah:- I am taking a very strong objection, Sir. ఇక నీ ఇష్టం వచ్చినట్లుగా రన్నింగ్ కామెంటరీ చేయడం నీ సంస్కారానికి గాని నీ పద్ధతికి కాని గౌరవం కాదని మనవి చేస్తున్నాను. అక్కడ కూర్చొని పిచ్చి కేక్, మేడే కేక్ అని.

(ఇంటరప్షన్స్)

ఆంధ్రప్రదేశ్ ప్రజలు చేసుకున్నటువంటి దురదృష్టం - నీలాంటి వారిని శాసనసభకు పంపించారు. రన్నింగ్ కామెంటరీచేస్తూ ఎలా మాట్లాడినా ఆ, ఊ-పిచ్చిముండాకొడకా. . .

(Protests from several Hon'ble Members of T.D.P.)

## పాయింటు ఆఫ్ ఆర్డరు

## సభలో ప్రసంగించు విధముపై

Sri D.K. Samarasimha Reddy:- Sir, I raised a [illegible] order. Under the rules, each Member has to sit in [illegible] respective seat that has been allotted to him. I am appealing to the Chair. I have no necessity to speak again. I request you to restore order in the House and let Members sit in their respective seats. Then only let this House deliberate the business. Till then the proceedings will not go on Sir.

Mr. Deputy Speaker:- Mr. [illegible] [illegible]y, under Rule 275 the Hon'ble Members have to sit in their respective seats only.

(Interruptions)

Sri D.K. Samarasimha Reddy:- It applies to everybody.

Mr. Deputy Speaker:- (Looking at the Opposition Benches) If you find any Members on this side not sitting in their respective seats you tell me. I will ask them to resume their respective seats. Here, a change of seat is obviously seen.

శ్రీమతి ఎన్. రాజకుమారి:- దయచేసి వారిని వెనక్కి వారి సీట్లలోకి పంపించండి. లేకపోతే సభ సవ్యంగా నడవేదండి. దయచేసి వెనక్కి పంపించండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నా మనవి ఏమిటంటే వారు మాట్లాడేటప్పుడు వారి సీట్లలోనే ఉండాలి. మాట్లాడనప్పుడు మామూలు టైములో కూర్చోవచ్చు కాని మాట్లాడే టప్పుడుమాత్రం వారి స్థానాలలోనే ఉండి వారు మాట్లాడాలి. Let them go to their respective chairs. There are rules.

## రూలింగ్

### రూల్ 279 ప్రకారం సభలో ప్రసంగించు విధముపై

Mr. Deputy Speaker:- Under Rule 279 Members while speaking have to sit in their respective seats. Every Member - whether on this side or that side - has to follow. మరి అది ఎవ రైనా డీవియేట్ అయి ఉంటే చెప్పండి, మనం సర్దుబాటు చేద్దాము. లేకపోతే కొన్ని ఇబ్బందులు వస్తాయి. Mr. Nageswara Rao, I want to know your opinion.

Sri P. Nageswara Rao:- Sir,

Sri D.K. Samarasimha Reddy:- Sir, నేను అడిగిన దానికి తమరు రూలింగ్ ఇచ్చారు - Ruling must be implemented.

శ్రీమతి ఎన్. రాజకుమారి:- దయచేసి మీరు వారిని సాధ్యమైనంత త్వరలో వెనక్కి పిలిపించండి. కొన్ని నిముషాలలోనే వెనక్కి పంపించండి. ఆ సీట్లు ఖాళీ చేయించండి - వారి సీట్లలో కూర్చోమనండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మంత్రిగారు మా ఎడల కూడా గౌరవంగా మాట్లాడడం లేదు. ఓటింగు సందర్భాలలో ఎవరి సీట్లలో వారే ఉండాలి. అట్లాగే మాట్లాడే సందర్భాలలో వారి సీట్లలో ఉండి వారు మాట్లాడాలి. డిస్ప్యూట్ కావలసిన అవసరం లేదు. అంతమాత్రం చేత అటునుంచి వేసినటువంటి కెస్పర్స్ - *** ఆ సీటోల్ల కూర్చుంటాడు. ఇంకొకరు

*** Expunged as ordered by the Chair.

ముఖ్యమంత్రిగారి కొడుకు కాబట్టి ఇంకో సీటో కూర్చుంటాడు అనేటటువంటి వాటి వల్ల ఈ సభా గౌరవం పెరగదు. మనము అనుకునేది అంతా ఇక్కడ నడవదు. లోక్ స్పీడ్స్ కూడా అదేవిధంగా ప్రవర్తన చేస్తున్నారు. మేము హెల్ప్‌లెస్‌గా కూర్చుంటున్నాము. మాకు ప్రొటెక్షన్ రావడం లేదు. మేము సలహాలు ఇవ్వడములో ఫలితం లేదనే అభిప్రాయముతో నేను నిరసన తెలియజేస్తున్నాను.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఇప్పుడు ఛెయిర్‌ను గౌరవించవలసిన అవసరం ఉంది. ఇందులో ఏమీ మినహాయింపు లేదు.- నేను ఇక్కడ మనవి చేసేది ఏమిటంటే గౌరవనీయ ముఖ్యమంత్రిగారు ఇన్ఫర్మేషన్ తెప్పించి చదివారు. సభ్యులు క్లారిఫికేషన్ అనడం, నిన్నటి సాయంకాలం పరిస్థితి గురించి అడగబోయారు. అంతమాత్రంతో శాసన సభ వ్యవహారాల మంత్రిగారు లేచి ఆయన *** కాబట్టి ఈ సీటో కూర్చున్నారు అనే 12.00
పద్ధతిలో మట్లాడడం.... మ.

(అధికార పక్ష సభ్యులనుంచి అంతరాయము)

సారీ అండీ. పాత అలవాటు ప్రకారం వచ్చిన మాట అది. అంతమాత్రాన మీ అధికారం పోతుందని ఉలికిపడవలసిన అసరం లేదు. మీ అధికారం పోదు. *** అనే పద్ధతిలో మాట్లాడడం రెచ్చగొట్టే పద్ధతి కాదా? ఇక్కడ అనేక మంత్రి కొడుకులు, అల్లుళ్ళు ఉన్నారు. ముఖ్యమంత్రులుగా చేసిన వారి కొడుకులు వున్నారు, మంత్రులుగా చేసినవారి కొడుకులు ఉన్నారు. ఈ పద్ధతి మంచిది కాదు. ఒకరిని ఒకరు గౌరవించుకోవాలి. అయ్యా, మీరు కాస్త జాగ్రత్తగా వ్యవహరించి ఈ సభను ప్రశాంతంగా నడిపించమని మేము పదే పదే సమరసింహారెడ్డిగారికి విజ్ఞప్తి చేస్తున్నాము. అది గమనించకుండా ఆయన రెచ్చగొట్టే పద్ధతిలో మాట్లాడడం మంచిది కాదు. దయచేసి ఆ పదాన్ని రికార్డులోంచి తొలగించాలని నా విజ్ఞప్తి.

Sri Ch. Vidyasagara Rao:- Sir, I am on a Point of Order.

(అంతరాయము)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, నా పాయింట్ ఆఫ్ ఆర్డర్ మీద తమరు రూలింగ్ ఇచ్చారు. That Ruling has not been implemented. That Ruling is being violated. That must be implemented first. One person cannot dictate you in this House. He must abide by the Ruling. Let him first go to his seat and speak. He is directly violating the directions of the Speaker.

(ఈ సందర్భంలో శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావుగారు మాట్లాడేందుకు ప్రయత్నించారు)

*** Expunged as ordered by the Chair.

Mr. Deputy Speaker:- What do you say about Rule 279 . Are we following it or not?

శ్రీ పి. నాగేశ్వరరావు:- తమరు రూలింగ్ ఇస్తే దానిని అమలుపరచాలి. తప్పకుండా అమలుజరుపుతారు, ఎవరూ అంత ప్రిస్టేజ్‌కు పోనవసరం లేదు. పాలడుగు వెంకట్రావుగారు వేరే సీట్లో కూర్చున్నారు. ఓటింగ్ టైంలోగాని లేదా మాట్లాడేటప్పుడుగాని ఎవరి సీట్లో వారు ఉంటారు, తమరు ఆదేశిస్తే అలాగే చేస్తాము. వారు (చంద్రబాబునాయుడుగారు) కూర్చొని వున్నారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నేను మొదటే మనవిచేశాను, ఊరికే కూర్చుంటే నాకు అభ్యంతరంలేదు. కానీ వారు ప్రసంగిస్తున్నారు. ముఖ్యమంత్రిగారు లేచి నిలబడి మాట్లాడుతోంటే ప్రతి దానికీ ఆయన అడ్డు తగులుతోంటే హౌ కెన్ వి టాలరేట్ ఆల్ దీజ్ థింగ్స్? ఇంతకుముందు మేము అటువైపు వున్నప్పుడు అడ్డు తగిలితే మా స్థానాలకు మమ్ములను పంపించారు. How can we tolerate all these things?

Sri P. Nageswara Rao:- Do you want to take revenge?

(అంతరాయము)

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- అధ్యక్షా, సమరసింహారెడ్డిగారు చెప్పారు రూలింగ్ ఇవ్వాలి.

(అంతరాయము)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- రూలింగ్ ఇచ్చారు కదా?

Sri Ch. Vidyasagar Rao:- How can you dictate terms to me? Are you supposed to dictate terms to me?

Sri D.K. Samarasimha Reddy:- I am not dictating terms. I am not in the habit of dictating. I am only asking the Chair to maintain its own respect and dignity, Sir. The Deputy Speaker has given the ruling and that must be implemented first.

(ప్రతిపక్ష సభ్యులనుంచి తీవ్ర అభ్యంతరం)

శ్రీ యం. ఓంకార్:- ఇదేమిటండీ? హూ ఈజ్ హి? ఆయన సూపర్ స్పీకరా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఎవరి సీట్లో వారు కూర్చోవాలి అని సమరసింహారెడ్డి గారు అన్నారు. అలా ఎందుకు అన్నారంటే అంతకు ముందు కొన్ని సంఘటనలు జరిగాయి. తారా స్థాయిలో చర్చలు జరిగాయి కాబట్టి వారు అలా అన్నారు. సీట్ల గురించి మనం పంతాలు పట్టింపులకు పోవద్దు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ క్రింద ఈ సందర్భంలో ఒక విషయం తమ దృష్టికి తెస్తాను. రూల్ 277 చూడండి. While the House is in sitting, a Member shall not read any book, newspaper, letter etc., except in connection with the business of the House. ముఖ్యమంత్రిగారికి నేను ఏమీ ఆపాదించడంలేదు కానీ ఈ సభలో ముఖ్యమంత్రిగారి ముందుకు ఫైళ్ళు వెళ్ళడం, వారు సంతకాలు పెట్టడం జరుగుతోంది. వారి ముందు ఎన్ని కట్టలు వున్నాయో సమరసింహారెడ్డిగారు చూడలేదా?

(షేమ్, షేమ్ అని తెలుగుదేశం పార్టీ సభ్యులనుంచి అరుపులు)

వారిని సంతకాలు పెట్టనివ్వండి. రూల్స్ పర్మిట్ చేయవు. అయినా ఫరవాలేదు. కానీ మేము రెండు వైపులా తలలు బద్దలు కొట్టుకొని, గొంతు చించుకొని మాట్లాడుతుంటే చాలా నిశ్శబ్దంగా, ప్రశాంతంగా ముఖ్యమంత్రిగారు వుండడం అంత బాగాలేదు. వారు ఇంటర్ ఫియర్ కావాలి. సభకు సలహా ఇవ్వాలి. ఇలా వున్నప్పుడు సీట్ల విషయంలో రూలింగ్ అని insist చేయడం మంచిది కాదు. It is unbecomming for the ..... Sri D.K. Samarasimha Reddy. సమరసింహారెడ్డి గారు ఈ వైపు (ప్రతిపక్షంలో) కూర్చొని వుండగా ఎంత అల్లరి చేసేవారో అవన్నీ వారు మరచిపోయారా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– తమరి సీటు అక్కడ, రాఘవరెడ్డి గారి సీటు నా ముందర.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– వారు పుస్తకాలు విసురుతోంటే రాఘవరెడ్డి నెత్తిన పడతాయేమోనని భయపడేవారం. ఇక ఇప్పుడు చంద్రబాబునాయుడు గురించిన అంశం రికార్డులోంచి తొలగించండి. అలా అనడం మంచిది కాదు. వారు (సమరసింహారెడ్డిగారు) కూడా ఒక మామకు అల్లుడే. దానిని రికార్డులోంచి తొలగించితే ఇంతటితో చర్చ ముగుస్తుంది. ఇంకా చాలా బిజినెస్ ఉంది. దయచేసి సభను కంట్రోల్ చేయండి. సమరసింహారెడ్డిగారు గడికి ఒకసారి స్పీకర్‌గారిని డిక్టేట్ చేసే పద్ధతి మంచిది కాదు. మనందరం కలిసి స్పీకర్‌గారు సక్రమంగా సభను నడిపించేందుకు సహకరించేలేగానీ అధికార పక్షంవారు ప్రతిసారి స్పీకర్‌ను డిక్టేట్ చేయడం మంచిది కాదని మీ ద్వారా సమరసింహారెడ్డి గారికి, ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను.

(ఈ సందర్భంలో శ్రీ స. నర్సిరెడ్డిగారు మాట్లాడే ప్రయత్నం చేశారు)

మిస్టర్ డిప్యూటి స్పీకర్:- మీరు ఇట్లా గడిపితే ఎట్లా? Some of the Opposition leaders have expressed their opinion.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీశాను. నన్ను అడగనివ్వడంలేదు. నేను అల్లరి చేయడంలేదని నాకు అవకాశం ఇవ్వడంలేదా? నాకు ప్రత్యేకమైన అభిప్రాయం ఉంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- అల్లరి చేసినవారికల్లా అవకాశం ఇవ్వమంటారా? అభిప్రాయం మీకు వుండడం ఏమిటి? అందరికీ వుంది కదా? 290 మందికి ఉంది.

శ్రీ సి. నర్సిరెడ్డి:- కావచ్చు, కాని నేను భారత దేశాన్ని పాలించే పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్నాను. మీరు నా అభిప్రాయాన్ని త్రోసిపుచ్చలేరు. తప్పక నాకు అవకాశం ఇవ్వాలని మనవిచేస్తున్నాను. ఈ శాసన సభలో సత్సాంప్రదాయాలను కాపాడవలసిన బాధ్యత మనందరిమీద వుందన్న విషయాన్ని మనం మరచిపోతున్నామని తమద్వారా సభ దృష్టికి తెస్తున్నాను.

(శ్రీ అగిశం వీరప్పగారినుంచి అంతరాయము)

శ్రీ సి. నర్సిరెడ్డి:- నేను మాట్లాడింది తప్పా? ఇదేనా సత్సాంప్రదాయం [illegible] జోక్యం చేసుకోవడం? సత్సాంప్రదాయాన్ని కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉంది. మనం లక్షా యాభై వేలు, రెండు లక్షల మందికి ప్రాతినిధ్యం వహిస్తున్నాం. ఈ పరిస్థితి తెలిస్తే ఈ ప్రభుత్వం గురించి, మనందరి గురించి ప్రజలలో ఏవిధమైన అభిప్రాయం ఏర్పడుతుందని ప్రశ్నిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఈరోజు ఉదయం అనంతపురంలో జరిగిన సంఘటన గురించి సమాచారం కావాలని మేము అడిగితే వారు వెంటనే స్పందించి అతి తొందరగా అందినమేరకు సమాచారాన్ని తెప్పించి సభకు తెలియజేస్తానన్నారు. అందుకు మిగతా వారు వారికి కృతజ్ఞతలు చెప్పినా చెప్పకపోయినా నేను మాత్రం చెపుతున్నాను. అది మా ధర్మం [illegible] ఇంకా ఏమైనా సమాచారం వుందా అని సభ్యులు అడిగితే దానిగురించి తెలు[illegible] చెప్పడం తప్పు కాదు. వేరే సమాచారం అడగకూడదని ఎక్కడుంది? అడిగినంత మాత్రాన సభలో ఇంత ఉద్రిక్తత ఎందుకు వచ్చింది? ఇక రెండవది ఎవరి స్థానంలో వారు కూర్చోవాలని మిత్రులు సమరసింహారెడ్డిగారు అన్నారు. ఆయన ఇక్కడ వున్నప్పుడు మ్యూజికల్ చైర్ చేసేవారు, వేరే సీట్లలో కూర్చునే వారు, ఆ విషయం అంత సులభంగా అంత తొందరగా మరచిపోయారా?

(అంతరాయము)

What is that Sir? What I said is wrong?

Sri D.K. Samarasimha Reddy:- I take objection. Whenever previously I spoke on this Floor of the House I spoke only from my Seat.

Sri C. Narsi Reddi:- Sir, until I finish he has no right to speak.

Sri D.K. Samarasimha Reddy:- Is it a Point of Order? What is Point of Order, Sir?

శ్రీ కె. రోశయ్య:- అయాం ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్.... గౌరవనీయులైనటువంటి పెద్దలు శ్రీ నర్సిరెడ్డిగారు పాయింటు ఆఫ్ ఆర్డర్ రేజ్ చేశారు. విల్ ఇట్ ఫాం పార్టు ఆఫ్ పాయింటు ఆర్డర్ రేజ్డ్ బై హిం. ఐ వాంట్ రూలింగ్. ..

(ఇంటరప్షన్)

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఒక సదుద్దేశ్యంతో మాట్లాడనివ్వకుంటే ఎట్లా?....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఒక మెంబరు స్పీచ్ ఇవ్వదలచుకున్నప్పుడు తప్పనిసరిగా తన సీటులో ఉండాలని రూల్సులో ఉన్నది. ముఖ్యమంత్రిగారు ఫైల్సు చూడడం అది అనాదిగా ఉన్న ఆనవాయితీ. 279 అడ్డం రాదు. ముఖ్యమంత్రిలా అలా కామ్‌గా అందరూ ఉంటే సభ ప్రశాంతంగా నడుస్తుంది.

(ఇంటరప్షన్)

(శ్రీ సి. నర్సిరెడ్డి గారు, చంద్రబాబునాయుడుగారు, రఘుమారెడ్డిగారు తదితరులు మాట్లాడడానికి ప్రయత్నించారు).

(శ్రీ సి. నర్సిరెడ్డి :- మీరు మంత్రుల డైరెక్షన్ ప్రకారం నడిస్తే ........

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్ ..... రూలు 279 ప్రకారం సభ్యులు మాట్లాడేటప్పుడు తప్పనిసరిగా తమ సీటులో ఉండి మాట్లాడాలి. ముందు సీటులో వచ్చి, లీడర్ ఆఫ్‌ది అపోజిషన్ సీటులో వచ్చి మాట్లాడకూడదు. దాని వల్ల డిస్టర్బెన్సు ఎక్కువ అవుతుంది. సభయొక్క హుందాతనాన్ని, గౌరవాన్ని కాపాడడానికి ప్రశాంతంగా సభ నడవడానికి ఎవరి సీటులో వారే కూర్చోవాలని నేను మనవి చేస్తున్నాను. చంద్రబాబునాయుడుగారు అపోజిషన్ లీడర్ సీటులోకి వచ్చి ఉన్నారు. వారు మారాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే *** అనే పదాలను తీసేస్తున్నాను. చంద్రబాబు నాయుడుగారు అపోజిషన్ లీడర్ సీటులో కాకుండా వారి సీటులోకి వెళ్లి కూర్చోవలసిందని that is the ruling of mine. So far I have advised. Now, I am giving a

*** Expunged as ordered by the Chair.

Ruling. Now the House is adjourned for Tea-break for 15 minutes.

(సభ మ. 12·13 ని· లకు వాయిదా పడింది)

సభ తిరిగి గం· 12·55 ని· లకు సమావేశమైనది·

(ఉప-సభాపతి అధ్యక్ష స్థానమున వున్నారు·)

## సభా సమక్షములో వుంచిన పత్రములు

Mr. Deputy Speaker:- The second matter under Rule 304 and the two matters of Calling Attention are postponed. All the papers are deemed to have laid on the Table.

### G.OS.NOS. 279, G.A. (SER.A) DEPT. AND G.O.MS.NO. 319, G.A. (SER.A) DEPARTMENT, DATED 25.5.1989.

"Copies of amendments to the Andhra Pradesh Public Service Commission Regulations 1963 issued in G.O.Ms. No. 279, G.A. (Ser.A) Dept., dated 25.5.1989 and G.O. Ms.No.319, G.A. (Ser.A) Dept., dated 8.6.1989, as required under clause (5) of article 320 of the Constitution of India."

### G.O.MS.NOS. 566 & 619, P.R. & R.D. (MANDALS-I) DEPARTMENT, DATED 20.9.1989 AND 30.10.1989.

"Copies of G.O.Ms.No. 566, P.R. & R.D. (Mandals-I) Dept., dt. 20-9-1989 and G.O.Ms.No. 619, P.R. & R.D. (Mandals-I) Dept., dated 30-10-1989 with which certain Rules have been made, as required under sub-section (5) of section 217 of the Andhra Pradesh Gram Panchayats Act, 1964 and sub-section (2) of section 92 of the Andhra Pradesh Mandals Praja Parishads, Zilla Praja Parishads and Zilla Pranalika and Abhivrudhi Sameeksha Mandals Act, 1986".

G.O.MS.NO. 629, F.A. (F.P. I) DEPARTMENT, DATED 12.8.1988.

"Copy of the Andhra Pradesh Agricultural Indebtedness (Relief) Rules, 1988 issued in G.O.Ms.No.629, F.A., (F.P-I) Dept., dt. 12.8.1988, as required under sub-section (2) of section 5 of the Andhra Pradesh Agricultural Indebtedness (Relief) Act, 1987."

12th ANNUAL REPORT ON THE WORKING OF THE A.P. FOREST DEVELOPMENT CORPORATION LTD., FOR 1986-87.

"A copy of the 12th Annual Report on the working of the Andhra Pradesh Forest Development Corporation Limited for the financial year 1986-87 in pursuance of section 619-A of the Companies Act, 1956."

## వివరణ నిమిత్తం కోరిన అంశం

### ఆర్థిక శాఖ మంత్రి చేసిన వ్యాఖ్యల గురించి

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, గౌరవమంత్రిగారు మాట్లాడుతూ....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- రేపు జీరో అవర్‌లో లేవదీయండి లేదా నోటీసు యివ్వండి. బడ్జెట్ డిస్కషన్ చాలా ముఖ్యమైన అంశం.

(ఇంటరప్షన్స్)

ఇంపార్టెంట్ మ్యాటర్స్ వుంటే నోటీసు యివ్వండి. చూద్దాము

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఇచ్చామండీ.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఏ ప్రొవిజన్ ప్రకారం అందరూ లేచి అడుగుతున్నారు?

శ్రీ పి. అశోక గజపతిరాజు:- 148 ప్రకారం.

Mr. Deputy Speaker:- Rule 148 does not apply here. If you have got any matter, you give notice. If that is urgent we will consider or tomorrow you raise it in Zero hour.

శ్రీ యన్. యతిరాజారావు:- ఒకరం మాట్లాడతాము. ఇది మొత్తం హౌసుకు సంబంధించిన విషయం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఒకరు మాట్లాడండి.

శ్రీ యన్. యతిరాజారావు:- అధ్యక్షా, ఇంతకు ముందు, తమరు సభను వాయిదా వేయకముందు శ్రీ రోశయ్య గారు మాట్లాడుతూ సభ్యులనుద్దేశించి, ముఖ్యంగా ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి, 'పిచ్చి కుక్కలు, పిచ్చిముండాకొడుకులు' అన్నారు. ఇది హౌస్‌కే కాకుండా యావత్ ఆంధ్ర రాష్ట్రానికి ఆందోళన కలిగించే విషయం. ఇది తీవ్ర విషయంగా పరిగణిస్తున్నాను. ఇది చాలామంది ప్రెస్ గ్యాలరీ నుండి కూడా విన్నారు. కావాలంటే టేప్ తెప్పించి వినండి. ఈ ఆరోపణలో తప్పు వుంటే విత్‌డ్రా చేసుకుంటాము. ప్రజా ప్రతినిధులు అందరినీ అగౌరవపరచే విధంగా ఆయన మాటలాడిన మాటలు, ఏవయితే వున్నాయో, అవి రికార్డులోకి పోకుండా ఆదేశించడమే కాకుండా వారు క్షమాపణ చెబితేనే సభ నడుస్తుంది తప్ప, అంతవరకు సభా కార్యక్రమాలు నడవడానికి వీలు లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, నేను ప్రివిలేజ్ మోషన్ యిచ్చాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ముందుగా వారు మాట్లాడిన దానికి సమాధానం రానివ్వండి. మీరు ప్రివిలేజి మోషన్ యిస్తే, దానికి ఒక ప్రొసీజర్ లేదా?

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, వారు మొత్తం హౌస్‌ను, సభ్యులను అగౌరవ పరచారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీ ప్రివిలేజ్ మోషన్ ప్రొసీజర్ ప్రకారం, డ్యూకోర్స్‌లో వస్తుంది. దయచేసి కూర్చోండి. యతిరాజారావు గారికి సమాధానం రావాలి కదా?

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, ఒక్క రెండు నిముషాలు టైమ్ యివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బడ్జెట్ డిస్కషన్‌కు ఇంక అరగంట సమయమే వున్నది. బడ్జెట్ సెషన్‌ను అదర్ పర్పస్‌కు ఉపయోగిస్తున్నాము. ముందుగా యతిరాజారావు గారికి సమాధానం రానివ్వండి.

10 శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఆ మాట ప్రభుత్వానికి ఉండాలి, వారు ఇష్టం వచ్చినట్లు కామెంట్ చేసిన తరువాత....

(ఇంటరప్షన్స్)

సభ వాయిదా వేయబడింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ముందు యతిరాజారావు గారికి సమాధానం చెప్పాలి కదా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- దీనికంటె ముఖ్యమైనది లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.– ఆ మాటలు యదార్థంగా అంటే టేప్ తెప్పించి చూస్తాను. అటువంటి మాటలు డిస్పెరబుల్ మాటలు కాదు. ఎక్స్‌పంజ్ చేద్దాము.

(ఇంటరప్షన్స్)

ఆ మాటలు అన్నట్లయితే విని ఎక్స్‌పంజ్ చేద్దాము.

డా. ఎస్. వేణుగోపాలచారి:– మంత్రిగారు క్షమాపణ చెప్పాలి. మేము డిమాండ్ చేస్తున్నాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అటువంటి మాటలు ఉంటే, రికార్డులోకి పోవు. ఉన్నట్లయితే రికార్డులోకి పోరాదని నేను ఆదేశిస్తున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:– మంత్రిగారిని క్షమాపణ చెప్పమనండి.

గౌరవ సభ్యుడు (కాంగ్రెస్):– అనవసరంగా అబద్ధాలు చెబుతున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మంత్రిగారు అడ్వయిజరీ కమిటీ మీటింగులో ఉన్నారు. అటువంటి మాటలుంటే రికార్డులోకి పోరాదని చెప్పాను. దయచేసి కూర్చోండి. ప్లీజ్ డోంట్ గివ్ మైక్ టు ఎనీబడీ. ఇప్పుడు నర్సిరెడ్డిగారు బడ్జెట్ మీద మాట్లాడతారు.

(ప్రతిపక్ష సభ్యులు చాలా మంది లేచి నిలబడి తీవ్రంగా అభ్యంతరం తెలుపసాగారు. క్షమాపణ చెప్పాలని పట్టుపట్టడం జరిగింది)

(ఇంటరప్షన్)

శ్రీ సి. నర్సిరెడ్డి:– అధ్యక్షా, నేను బడ్జెటుపై చర్చ మొదలుపెట్టబోయే ముందు ఒక విషయం మీ దృష్టికి తెస్తాను. అటువంటి మాటలు ఉంటే రికార్డునుంచి తొలగించరాదు. అవి వ్యక్తి యొక్క సాంప్రదాయాన్ని తెలుపుతాయి. నాకు మాత్రం వాటిని తొలగించాలనే కోరిక లేదు. రోశయ్య గారిని పిలిపించండి. అన్నారో, లేదో కనుక్కోండి. అనలేదు అంటే సమస్య లేదు. ఒకవేళ అని ఉంటే రికార్డు నుంచి తొలగింపవలసిన అవసరం లేదు. ఆయన క్షమాపణ చెప్పను అన్నా ఫరవాలేదు. విషయం తేలాలి కదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆయన ప్రస్తుతం లేరు.

శ్రీ సి. నర్సిరెడ్డి:– ఆయనను పిలిపించండి. ముఖ్యమంత్రిగారిని కూడా పిలిచిన సందర్భాలున్నాయి

శ్రీ వి. హనుమంతరావు:- యతిరాజారావుగారు ప్రెస్ గ్యాలరీలో అన్నవి విని చెబుతున్నారు. ఈ సభలో ఇంతమందిమి ఉన్నాము. మేము వినలేదు. అనని మాట అన్నట్లుగా చిత్రీకరిస్తున్నారు. మేమ మాట్లాడేటప్పుడు కూడా వారు ప్రక్కగా ఎన్నో మాటలు మాట్లాడుతున్నారు. అవన్నీ రికార్డులోకి తీసుకుంటారా? అసలు అననే లేదు కదా? అడగండి ఎవరినైనా?

Sri P. Ashok Gajapathi Raju:- The Minister might not have heard it. But we have heard it.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అన్‌పార్లమెంటరీ వర్డ్స్, అన్‌డిగ్నిఫైడ్ వర్డ్స్ వాడినప్పుడు 'నేను అనలేదు' అంటే దాని గురించి కాంట్రవర్సీలోకి పోవడం లేదు. ప్రిసిడెంట్స్ ఉన్నాయి. ఒకవేళ అని ఉంటే ఎక్స్‌పంజ్ చేద్దాము.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- టేప్ తెప్పించి చూడండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చూద్దాము. దాని కోసం బిజినెస్ స్టాప్ చేయక్కరలేదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- టేప్ వినేంత వరకూ వేరే బిజినెస్ జరగడానికి వీల్లేదు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- డెప్యూటీ లీడర్ గారూ, మీ పార్టీ తరఫున ఒక్కరు మాట్లాడడం నేర్చుకోండి. మిగతా వారంతా కూర్చోవాలి. అపోజిషన్ లీడర్ బాధ్యత తీసుకోవాలి. పొరపాటు మాటలు అన్నా, టేప్ అప్పటికప్పుడు హౌస్‌లోకి తెప్పించి, మిగతా బిజినెస్ స్టాప్ చేసి పరిశీలించిన చరిత్ర ఎప్పుడయినా ఉందా?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఇట్లా 'పిచ్చి కుక్కలు...' అనే మాటలు కూడా ఎవరూ మాట్లాడలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నో ఫర్దర్ డిస్కషన్. రెమిడీస్ కావాలంటే రూల్స్, హక్కులు వేరే ఉన్నాయి. ఈ రకంగా అల్లరి చేసి బిజినెస్ స్టాఫ్ చేయడం మంచిది కాదు. నర్సిరెడ్డిగారూ మీరు మాట్లాడండి.

(Interruptions)

Sri P. Ashok Gajapathi Raju:- Sir, how is it possible? You called Sri M. Raghuma Reddy.

Mr. Deputy Speaker:- In the meanwhile half a dozen of your people have spoken. You ignored your leader. How can I

help? You must know how to respect your leader first.

(Interruptions)

I want Sri Narsi Reddy to commence. Mr. Narsi Reddy, please commence.

(Interruptions)

శ్రీ ఎ. మాధవరెడ్డి:- రోశయ్యగారు వచ్చారు. తెలుసుకోండి. వారు చెప్పేవరకూ రెగ్యులర్ బిజినెస్ జరగదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీ లీడర్ మాట్లాడేటప్పుడయినా కనీసం మీరు కామ్‌గా ఉండడం నేర్చుకోండి. ఒకేసారి పాతిక, ముప్పై మంది లేచి అల్లరి చేస్తే ఎట్లా? మీ పార్టీ లీడర్ పట్ల గౌరవం ఉంచవలముకోలేదా?

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- ప్రివిలేజ్ మోషన్ మీద చెప్పండి.

Mr. Deputy Speaker:- There can't be on the spot decision on a privilege motion. In due course it will be considered according to the rules. You can't ignore the rules.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- మంత్రిగారు వచ్చారు. వర్షల సందర్భంలో ఉద్రేకంగా వారు "పిచ్చి కుక్కలు, పిచ్చి ముండాకొడుకులు" అన్నది నిజమా, కాదా అడగండి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, వారు ఏదో అపోహపడుతున్నారు. బయట ఏదో విని చెబితే నిజమా కాదా అని తెలుసుకోడానికి అడుగుతున్నట్లుగా ఉంది. నేను అటా వారిని ఏమీ నిందించలేదు. నేను అనలేదు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అని అన లేదు అంటే ఎట్లా? వారు అన్నారని, లేద కాకుండా దయచేసి టేప్ సీజ్ చేయండి. వినిపించండి. ఆ తరువాత వారేమన్నారో తెలుసుకుందాము. "పిచ్చి కుక్కలు, పిచ్చి ముండాకొడుకులు" అనే మాటలు వచ్చిన తరువా సభకు ఇంతకంటే అగౌరవం ఉండదు. ఇటువంటి పరిస్థితులలో ఈ సభ జరిగినా ఒరిగేదే లేదు. టేప్ సీజ్ చేసి వాస్తవాలు తెలుసుకున్న తరువాత సభ జరగాలి. అంతవరకూ జర డానికి వీలు లేదు.

శ్రీ కె. ఎర్రనాయుడు:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. అధ్యక్షా, మీరు బిజినెస్ డిస్పోజ్ చేశారు. ఆ ప్రకారం కార్యక్రమాలు జరగాలని ఇప్పుడు గౌరవ సభ్యులు ఆశపడుతున్నారు. ఆందోళన జరిగిన తరువాత గౌరవ మంత్రిగారు రిప్లయి ఇచ్చారు.

Sri P. Ashok Gajapathi Raju:- The Minister is ****

*Expunged as ordered by the Chair.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఈ మాటలు గౌరవప్రదమైనవేనా? ఈ సభలో మాట్లాడే మాటలేనా? ఇంతకు ముందు మేము ఏమీ అనలేదు కానీ ఇప్పుడు ఈ మాటలు విన్న తరువాత - ఎన్ని మాటలు మాట్లాడినా చాలవు. అనిపిస్తోంది. నిన్నటివరకూ ఆయన కూడా మినిస్టరుగా ఉన్నారు. అబద్ధాలు చెప్పడం కానీ మరొకటి కానీ పుట్టుకతోనే కొందరికి వస్తాయి. నేను ఆ బాపతు కాదు.

Mr. Deputy Speaker:- That word is unparliamentary. It will not go into the records, Mr. Raju. Please withdraw your remarks.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- రికార్డ్సు తెప్పించి చూడండి. టేప్సు వినండి.

(అంతరాయం)

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, బిజినెస్ నడపవలసిన బాధ్యత మీ మీద ఉంది. సహకరించవలసిన బాధ్యత మా పైన ఉంది. చాలా మంది క్రొత్త సభ్యులు ఎలక్టయి వచ్చారు. బడ్జెటులో మాట్లాడాలని ప్రతి ఒక్కరికీ యాంక్జయిటీ ఉంది. గౌరవ మంత్రిగారు అనలేదూ అని స్పష్టంగా చెప్పారు. మేము మాత్రం వినలేదు. అటువంటివి ఉంటే మీరు తరువాత తీసి వేస్తారు కదా; దానివల్ల మాట్లాడే సభ్యులు కూడా తమ హక్కును కోల్పోతున్నారు. నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఈ విషయం గురించే లేవదీసాను. ఒకసారి బిజినెస్ డిస్టర్బ్ చేసిన తరువాత అది వయొలేట్ కాబడుతోంది కాబట్టి మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. హౌస్ నడపడానికి నిర్ణయం తీసుకొంటారా లేదా?

Mr. Deputy Speaker:- There ended matters.

(Shouts of no, no)

This sort of things cannot go on.

(Interruptions)

శ్రీ ఎన్. యతిరాజారావు:- సర్, టేప్సు తెప్పించి చూడండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఆన్ ది స్పాట్ టేప్సు తెప్పించి చూసే పద్ధతి ఉందా? మెంబర్ అన్న తరువాత అన్నారా, లేదా అని తరువాత పరిశీలిస్తారు. ఇదివరకు ఇలాంటివి జరగలేదు. రూలుకు వ్యతిరేకంగా మీరు కొత్త ప్రెసిడెంటు తీసుకు రమ్మంటే మేము దానికి ఒప్పుకోము. మీ ఇష్టం వచ్చినట్లుగా ఈ హౌస నడుస్తుందా? రూల్సు ప్రకారం నడుస్తుందా? క్రొత్త ప్రెసిడెంటు నడవదు.

(అంతరాయం)

రికార్డులో ఉంటే దానిని తప్పనిసరిగా మేము ఎక్స్‌పంజ్ చేస్తాము. రికార్డులోకి పోదు.

(అంతరాయం)

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- క్షమార్పణ చెప్పాలి.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆయన అనలేదు అన్నారు.

Dr. S. Venugopala Chary:- We want apology.

Mr. Deputy Speaker:- Mr. Chary, I have requested you several times. you are the main opposition party and ten at a time are speaking. How is it possible.

(Many members stood up)

Mr. Deputy Speaker:- I do not permit you. Mr. Raju, please resume your seats. Please listen to me. If there is anything, we shall consider.

(Interruptions)

రోశయ్యగారు మాట్లాడారని చెప్పి మీరు అందరూ [illegible] ఉన్నాయి. ఆ మాటలు అనలేదని రోశయ్య గారు అన్నారు. ఈ హౌసులో నాకు గత 5 సంవత్సరాలలో [illegible] అనుభవంతో కానీ లోగడ పరిశీలించిన దానిని బట్టి గానీ, మెంబర్ అన్న తరువాత టేప్స్ అప్పటికప్పుడు తెప్పించి చూసి చేసే పరిస్థితి లేదు. క్రొత్త ప్రిసిడెంటు తేవద్దు. ఒకవేళ ఆయన అన్నారని నమ్మకం మీకు ఉంటే దానికి కూడా మీకు రెమిడీస్ ఉన్నాయి. రాష్ట్ర ప్రజలు బడ్జెటు డిస్కషన్‌ను వినాలని ఆశతో ఉన్నారు. ఈ రకంగా చేస్తే ప్రజలు క్షమించరు. బడ్జెటు మీద డిస్కషన్ జరగాలి.

డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి:-స్పీకర్ దయచేసి టేప్స్ వినండి.

Mr. Deputy Speaker:- You cannot dictate. Several remedies are there for you, if you are really aggrieved. This is not the way, this is not the remedy. [illegible] stall the proceedings of the House. Please do not disturb [illegible] The matter is settled now. Please allow Sri Narsi Reddy to go on..

(Interruptions)

Please resume the seats. I have given my ruling already. You cannot go on like this.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సర్, దయచేసి 5 నిముషాలు హౌస్ అడ్జర్న్ చేయండి. టేప్స్ వినండి. మంత్రిగారు డిన్నై చేసినా వారి పిల్మ్ లాంగ్వేజీలోనే మాట్లాడినట్లు అర్థం అయింది. టేప్స్ చూడండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆకాశం ఊడి పడడం లేదు. వెరిఫై చేసి చూసే సమయం ఉంది. బడ్జెటు మీద డిస్కషన్ అక్కర లేదా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు వినండి సర్. మీరు హౌసును అడ్జర్న్ చేసి వినండి.

(Mr. Speaker in the Chair)

Mr. Speaker:- May I make an appeal? I request all of you to resume your seats. .Please one by one .....

(Interruptions)

When the House is not in order, you must co-operate. Mr. Raghuma Reddy.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు టీ బ్రేక్ కంటే ముందు 'పిచ్చి ముండా కొడుకులు', మ్యాడ్ కాప్స్', అని దబాయించి మాట్లాడిన పరిస్థితి తెలిసింది అధ్యక్షా. నా ఉద్దేశ్యం టేప్ సీజ్ చేసి వారు ఏమి అన్నారో వినండి. 5 నిముషాలు అడ్జర్న్ చేయండి.

Mr. Speaker:- I will go through the records, whichever is objectionable, I will delete it.

(Interruptions)

One of you, not like this. I will go through the records and ...ever .. irrelevant and objectionable, I shall remove. ... and above, what do you want?

Sri P. Ashok Gajapathi Raju:- Our request to the Chair is not to expunge anything because it shows the culture of a person. Let it be on imfact records and let the concerned Minister apologise for using such terminology. In the past no Minister has used such a terminology and no Minister has threatened like this as he threatened today.

Mr. Speaker:- I will suggest ... ..tion. Let us go to the agenda. Your proposal for apologisin ..lso I shall consider.

(Interruptions)

I will go through before the rising of the session. Let us sit till 2 O'clock and please leave it there. My appeal to you is leave it there. నా పైన వదిలేయండి. నేను చూచి ఏమి చేయాలో చెబుతాను. solution.

శ్రీ ఎన్. యతిరాజారావు:- అధ్యక్షా, ఈ సభ వాయిదా పడకముందు డెప్యూటీ స్పీకర్‌గారు అధ్యక్ష స్థానాన్ని అలంకరించి ఉండి వాయిదా వేసి వెళ్ళబోయే సందర్భంలో రోశయ్యగారు మధ్యలో జోక్యం చేసుకొని మాట్లాడుతూ వారు చెప్పిన మాటలు ఏవయితే 'పిచ్చిముండా కొడుకులు' పిచ్చి కుక్కలు -

Mr. Speaker:- Please co-operate with me, no interruptions please.

శ్రీ ఎన్. యతిరాజారావు:- మ్యాడ్ కాప్స్ అని చెప్పడం మేము అందరమూ విన్నాము. ప్రెస్ గ్యాలరీలో ఉండే మిత్రులూ. బయట పార్టీ ఆఫీసుల్లో ఉన్న మిత్రులూ కూడా వచ్చి చెప్పడం జరిగింది. ఈ ప్రకారం యీ హౌస్‌లో జరిగింది, యిక్కడ వుండే ప్రజా ప్రతినిధులలో రోశయ్యగారు సీనియర్ అనుకోవచ్చు. నేను వారికంటే సీనియర్‌ను. నేను ఆరు సార్లు ఎన్నిక అయి వచ్చాను. కాబట్టి ప్రొసీజరు గురించి చెప్పాలంటే - ఏ ప్రొసీజరు చూచినా కూడా యిన్ని సంవత్సరాలు యీ అసెంబ్లీలో వున్నాను, ఆ భవనములో కాకపోతే యీ భవనములో కావచ్చు. కాని యిటువంటి మాటలు, వ్యాఖ్యలు ఏ మంత్రిగారు ఎప్పుడు చెప్పలేదు; ఆ స్థానమునుండి, ఈ స్థానములో వుండి ఎవరైనా అంటే వారు సమాధానము చెప్పే బదులు ఆ మాటలు వారే మాట్లాడితే ఎట్లా? నేను కోరేది ఏమంటే - టేప్ తెప్పించుకొని వినాలి. విన్న తరువాత యీ కార్యక్రమము తీసుకోవాలి. మమ్మల్ను వారు పిచ్చి ముండాకొడుకులు అన్నప్పుడు అది ఆంధ్ర ప్రజలందరికి అవమానకరము. అందుకని దయచేసి దీనిని చిన్న విషయంగా తీసుకొని, తమరు చూస్తాం అంటే కాదు నేను ఎక్స్‌పంజ్ చేయుమని అడిగిన మాట వాస్తవం ప్రెస్‌లోకి పోకుండా - అయితే మా మిత్రులు ఏమంటున్నారంటే ఎక్స్‌పంజ్ చేయకండి, అది వారి సంస్కృతిని తెలుపుతుందని - మీరు వినండి. దానిని ప్రివిలేజిమోషన్‌గా తీసుకుంటారా లేకపోతే వారితో క్షమాపణ తీసుకొని సభను నిర్వహిస్తారా. ఈ కార్యక్రమము పూర్తి అయ్యేవరకు సభను నడపడం న్యాయము కాదు, ధర్మం కాదని తమకు మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, గౌరవనీయ రోశయ్యగారు అన్న మాటలను నేను రిపీట్ చేయదలచుకోలేదు. ఇంతకంటే పెద్ద విషయం లేదు. వారు ఆ మాటలు అన్నట్లయితే దాని పర్యవసానం ఏ విధంగా వుంటుందో చెప్పవలసిన అవసరం లేదు. ఇప్పుడు టైము ఒకటిన్నర అయింది. దయచేసి హౌస్‌ను ఎడ్జర్న్ చేసి టేప్ రికార్డరులో వున్న మాటలు అందరి సమక్షములో వినండి. లీడర్లను మంత్రిగారిని కూడా పిలవండి. వెంటనే రూలింగు యివ్వండి.

మిస్టర్ స్పీకర్:- ఒక్క నిమిషం టాలరేట్ చేయండి. రోశయ్య గారు ఏమి చెబుతారో వినండి. తరువాత ఏమి చేయాలో మీ సలహాలు అడుగుతాను.

శ్రీ కె· రోశయ్య:- అధ్యక్షా, నేను యిందాక జోక్యం చేసుకొని మాట్లాడడానికి ప్రయత్నం చేసినప్పుడు గౌరవనీయు అశోకగజపతి రాజుగారు రన్నింగ్ కామెంటరీ చేస్తున్నారు·

మిస్టర్ స్పీకర్:- సొల్యూషన్ చెప్పండి·

శ్రీ కె· రోశయ్య:- అయితే, ఆ మాటలు వారిని వుద్దేశించి అనలేదు· ఎవరిని వుద్దేశించి అనలేదు· నేను అనలేదు· అనలేదు· అంతే·

(ఇంటరప్షన్స్)

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ఆర్థిక శాఖామంత్రిగారు అనలేదని అన్నారు· అందుకని తమరు హౌస్‌నుండి రిటైర్ అయిన తరువాత టేప్ తెప్పించుకొని చూడండి· Till you make an announcement on this nothing should go on record అని చెప్పండి· తమరు చూడండి· చూచిన తరువాత తాము ఏమి నిర్ణయము చేస్తే, దానికి బద్ధులమై ఉంటాము·

డాక్టర్ యం·వి· మైసూరారెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు యతిరాజారావు గారు యింతకు ముందు మాట్లాడుతూ, మా పార్టీ ఆఫీసునుండి వచ్చి యిలాంటి మాటలు అన్నారని చెప్పి చెప్పారు·

(గౌరవసభ్యులు (ప్రతిపక్షం నుండి) మేము విన్నాము)·

డాక్టర్ యం·వి·మైసూరారెడ్డి:- వారు స్వతహాగా విన్నానని చెప్పలేదు· మంత్రిగారు ఆ మాటలు అనలేదు అన్నారు· అది తమరు విని దానిమీద రూలింగు ఇవ్వండి అని కోరుతున్నాను·

شری محمد امان اللہ خان :- جناب اسپیکر صاحب ۔ روشیا صاحب کہہ رہے ہیں کہ میں نے ایسا نہیں کہا ہوں ۔ لیکن ادھر سے یہ سنا گیا ہے کہ روشیا صاحب غلط الفاظ استعمال کئے ہیں ۔ اسکا حل صرف یہ ہے کہ ہاؤز کو تھوڑی دیر کیلئے ملتوی کیا جائے اور فلور لیڈرس کو ٹیپ سنایا جائے ۔

Mr. Speaker:- Mr. K. Bapi Raju has got a knack to bring the House to Order. I take his services. Bapi Raju Garu, show the solution.

శ్రీ కె· బాపిరాజు (కైకలూరు):- అధ్యక్షా······

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- పాయింటు ఆఫ్ ఆర్డరు సర్· ఇందాక డిప్యూటీ స్పీకరుగారు ఛైర్‌లో వున్నప్పుడు, ఎవరి సీటు నుండి వారు మాట్లాడాలని చెప్పారు· ఇప్పుడు వారు వేరే సీటునుండి మాట్లాడుతున్నారు·

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, ధన్యవాదాలు తమరు నామీద విశ్వాసం ఉంచినందుకు ఒక న్యాక్‌తో మాట్లాడుతారు, సమస్య పరిష్కారానికి అది వుపయోగపడుతుందని తమరు అన్నందుకు ధన్యవాదాలు. ఆ విశ్వాసము పోగొట్టుకోను. సోదరుడు చంద్రబాబు నాయుడుగారు, యిది నా సీటు కాదని ఆవేదన పొందారు. కాని నా సీటు యిదేనండి. సుమారు 12 సంవత్సరాల నుండి శాసనసభ్యుడిగా వున్నాను. నేను ఏ వ్యక్తియొక్క మనస్సును కూడ బాధ పెట్టలేదు. పొరపాటున నర్సిరెడ్డిగారి మనస్సును కొంత బాగా [illegible] బాపిరాజులో దోషం లేదని తెలుసుకున్నారు, స్నేహితులుగా వున్నాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. మాధవరెడ్డి:- స్వంత విషయాలు ఎందుకు, అసలు విషయం చెప్పండి.

శ్రీ కె. బాపిరాజు:- అనుకోకుండా నేను హోం మినిస్టరు అయ్యావు, మేము యీర్ష్య పడలేదు. భగవంతుడి దయవల్ల, నేను పెద్దగా చదువుకోకపోయినా, శాసన సభ్యుడిగా, తోటి సభ్యులకు తీసిపోకుండా, లేకపోతే వారిని అతిక్రమించాలనే భావం లేకుండా, సాంప్రదాయాన్ని, నమ్మకముతో, విశ్వాసముతో నమ్మి యిప్పటివరకు నడుచుకుంటూ వచ్చాను. గత ఏడు సంవత్సరాలు అపోజిషనులో వున్నాను. అప్పుడు కూడ హౌసును సక్రమంగా పెట్టడానికి ప్రయత్నం చేశాను. ఇప్పుడు కూడా కొంతమంది అడిగారు, నీవు చక్కగా మాట్లాడుతావు, బొత్తిగా మాట్లాడడం లేదు ఎందుకు. హోం పిక్ అయినావా మంత్రిపదవి రాలేదని - కాని భగవంతుడి దయవల్ల అంత ఓవర్‌యాంబిషన్ నాకు లేదు. ఎక్కువగా మాట్లాడడానికి ప్రయత్నం చేస్తే వారు నన్ను అపార్థం చేసు కుంటారేమో - రాబోయే మంత్రి పదవి కొరకు ఎక్కువగా మాట్లాడడానికి ప్రయత్నం చేస్తున్నారని - అందుకని ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడుతున్నాను తప్ప [illegible] కాదు. భాష ఏమిటి, ఏమన్నారని ప్రస్తావన చేయడం కూడ సమంజసం కాదు. అందరము సంస్కారవంతులము. ఒకరికొకరం తీసిపోము. సమాజములో అవతలి వాడు గొప్పవాడు అనుకోవాలి. గౌరవించి గౌరవం సంపాదించుకోవాలి, కించపరిచి గౌరవం సంపాదించు కోవడం చాలా బలహీనత. ఒక సంభాషన వచ్చింది. అది, అన్నారని వారు చెబుతున్నారు. గౌరవనీయ మంత్రిగారు చెప్పారు - అలా జరుగలేదని చెప్పారు. మంత్రిగారు అలాగ జరగ లేదని అన్నారు. జరిగింది, జరిగింది అని చెప్పి గౌరవసభ్యులు చెప్పడం భావ్యం కాదు. గతంలో గ్రంథాలయాలు చూసినా జరగలేదని అన్నప్పుడు జరిగిందని చెప్పడం మనం చూడలేదు, వినలేదు. ఒక పెద్ద మనిషి నేను అలాగ అనలేదని అన్నప్పుడు మరొక పెద్ద మనిసి సరిపెట్టుకుంటాడు. కానీ, మరొక రకంగా.....

(ఇంటరప్షన్స్)

After all, we are the Members here. We are giving our opinions here. But, it is not the Judgement. Unfortunately our colleagues are feeling it is a judgement. నేను జడ్జిమెంటు ఇవ్వడం లేదు. నేను ఇతర సభ్యులలాగ సలహా ఇస్తున్నాము. మన సంస్కారం అంతా ప్రజలకు బాగా తెలుసు. మనం ఎంత సంస్కారవంతులమో ఒకరినొకరు నిందించుకోవాలంటే ప్రివిలేజ్

అడ్డం వస్తాయి ఇక్కడ. గోడలు దాటితే ఏ ప్రివిలేజ్ అడ్డం రాదు. మన సంస్కారం అంతా డిక్షనరీతో సంబంధం లేకుండా చూసుకునే అర్థం అందరికి తెలుసు కాబట్టి దయచేసి ప్రజల ఇంట్రెస్ట్సును దృష్టిలో ఉంచుకొని ఇప్పుడు శాసనసభను కొనసాగించాలని, ఈ ఇష్యూను ఇంతటితో ముగించాలని ప్రార్థేయపడుతున్నాను. హృదయపూర్వకంగా –

(ఇంటర్ప్షన్సు)

మిస్టర్ స్పీకర్:– మంత్రిగారు ఆ విధంగా అన్నారా లేదా అనే డిస్ప్యూట్ ఉంది. ఇది రికార్డ్సుతో వెరిఫై చేయవలసి ఉంటుంది. Here is a statement that he has said. The Hon'ble Minister has said that he did not say it. I must look into the records..

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, మీరు అడిగారు, మంత్రిగారు అనలేదని అన్నారు. సభ్యులందరూ అన్నారు. టేపు వినమని అంటున్నారు. అందుచేత 5 నిముషములు సభను వాయిదా వేసి టేపు వినండి. ఒకవేళ ఉంటే – సభను ఇంత పెద్ద అవమానపరచిన పద్ధతిలో సభలో అన్నది యింతవరకూ ఎప్పుడూ జరుగలేదు. అది ఈ సభ మొత్తానికే అగౌరవమైన విషయం. ఇది ఎక్స్పంజ్ చేస్తున్నారా లేదా అనేది కాదు. ఒకవేళ వారు అని ఉంటే వారు దానికి క్షమాపణ చెప్పాలి. లేకపోతే ఒకవేళ వారు అననట్లు ఉంటే మేము క్షమాపణ చెబుతాము.

శ్రీ కె. రోశయ్య:– శ్రీ రాఘవరెడ్డిగారు ఒక మాట చెప్పారు. నేను ఒకటికి రెండు సార్లు చెప్పాను – నేను అనలేదు అని. కానీ అన్నారు అనే అపోహ పడనక్కర లేదు. నేను అలాంటి పదం ఎవ్వరినీ ఉద్దేశించి అనలేదు, అన్నట్లుగా మీరు అనుకుంటే క్షమించమని కూడా కోరుతున్నాను. Let this matter end with this.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– సర్, ఇంకా ఏమిటి? Let us go to the business.

Mr. Speaker:– How can I go? You help me. How can I go when the House is not in order? Who will hear whom?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– సర్, ఇప్పుడు మంత్రిగారు చెప్పారు కదా – He did not mean anything. అని చెప్పారు వారు.

శ్రీ ఎన్. యతిరాజారావు:– వారు క్షమాపణ చెప్పారు కాబట్టి దానిని అంత తీవ్రంగా తీసుకోనక్కరలేదు.

మిస్టర్ స్పీకర్:– అయిపోయే. ఇంకేముంది? ఇంక గిసుపను ఎందుకు దానిమీద?

Dr. M.V. Krishna Rao:– Now, that there ~~is~~ a serious allegation that the Minister has used some gutter language. It is not even Parliamentary. Sir, it is filthy and gutter

language, if he has really said those words. Mere expunction is not a solution because, in future, the people will definitely use because there is no punishment.

మిస్టర్ స్పీకర్:- క్షమాపణ అన్నారండీ.

శ్రీ ఎమ్.వి. కృష్ణారావు:- అదేమిటి సార్. It is not sufficient. I am not satisfied with that.

Sri D.K. Samarasimha Reddy:- With the permission of the Hon'ble Speaker I would just like to make a statement.

Mr. Speaker:- My right is over with 1.30 P.M. Unless you agree for extension of time, we cannot sit.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, బడ్జెటుకు సంబంధించినటువంటి షెడ్యూలు దాటి ఒక రోజు కూడా వెళ్ళడానికి లేదు. అందుచేత ఇప్పుడు ప్రతిపక్ష నాయకులు ఒకరిద్దరు తమ ప్రసంగాలను పూర్తిచేస్తే తప్ప షెడ్యూలు పూర్తికాదు. అందుచేత ఆ షెడ్యూలును మెయిన్ టెయిన్ చేయాలని ప్రతిపక్ష నాయకులను కోరుతున్నాను.

Sri D.K. Samarasimha Reddy:- Sir, I would like to make a statement on the issue which has been raised in the morning which I submitted already before this House and even on which the Hon'ble Chief Minister also made a statement. I have received the latest information from the Inspector General of Police. According to the latest information received from Tadipatri, Sri Nagi Reddy is safe in his House. The local Police has contacted him and a Guard has been posted at his residence for his Protection. This is in addition to the Gunman already provided to him. He is safe. Absolutely safe. This is for the information of the Hon'ble Members.

Mr. Speaker:- The House is adjourned to meet again on 23.3.90 at 8.30 A.M.

(The House then adjourned at 1.36 P.M. to meet again at 8.30 A.M. on Friday, the 23rd March, 1990.)